
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-8-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 208, పేజీలు : 10+2 వెల : 8.00


స్టేడియంలో తొక్కిసలాట: 13 మంది మృతి 5లో

చంద్రయాన్ విజయాన్ని ప్రశంసించిన పాక్

## ఇస్రో సైంటిస్టులకు సెల్యూట్



శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్న ప్రధాని

బ్రిక్స్ నుంచి తిరిగి రాగానే బెంగుళూరు వచ్చి 'ఇస్రో'ను సందర్శించిన ప్రధాని మోడీ

ఆగస్టు 23ను 'నేషనల్ స్పేస్ డే'.. చంద్రయాన్-3 దిగిన ప్రాంతాన్ని 'శివశక్తి'గా ప్రకటించిన ప్రధాని

**శాస్త్రసవేత్తలకు అభినందనం, ఆలింగనం**

**ప్రధాని రాకతో ఇస్రోలో మరింత హు'షార్'**

**బెంగలూరు / శ్రీహరికోట (తడ), ఆగస్టు 26 ప్రభాతవార్త:** మిమ్మల్ని అభినందించడానికి నన్ను నేను ఆపుకోలేకపోయా..విదేశీ పర్యటన నుంచి ఎప్పుడెప్పుడా అని మీ ముందుకు వచ్చి సెల్యూట్ చేస్తున్నా..అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలను కొనియాడారు. శనివారం ఉదయం ఆయన బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయంలో చంద్రయాన్-3 ఘన విజయానికి కారకులైన శాస్త్రవేత్తలను నేరుగా అభినందించారు. అంతరిక్షంలో అనంతమైన విజయాన్ని సాధించిన మీకు వందనాలు అంటూ ముకుళిత ≫2



శనివారం బెంగళూరులోని ఇస్రోలో చంద్రయాన్-3 నమూనాను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# మహిళా సంక్షేమమే లక్ష్యం

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళలదే కీలక భాగస్వామ్యం

పిల్లల పౌష్టికాహారం కోసం రూ. 2000 కోట్ల వ్యయం

అంగన్‌వాడీ కేంద్రాల్లో టేక్‌హోమ్ న్యూట్రిషన్ అమలు: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ శిశు సంక్షేమాన్ని రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకుని పలు పథకాలు అమలు చేస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్ర కీలకమైందన్నారు. వ్యవసాయం, పాడితో సహా పలు రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం అధికంగా ఉందన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలన్నదే ప్రభుత్వం స్థిర నిశ్చయం అన్నారు. స్త్రీలలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు స్పష్టం చేసారు. శిశు మరణాల నియంత్రణకు క్రియా శీలకంగా చర్యలు అమలవుతున్నాయన్నారు. గ్రామీణ స్త్రీల ఆరోగ్య సంరక్షణ,వారి పౌష్టికాహారం అందించే విషయంలో నిర్దేశిత ప్రణాళిక అమలు కావాలన్నారు. స్త్రీ,శిశు సంక్షేమంపై సిఎం జగన్ ప్రత్యేక దృష్టిపెట్టారు,ఈ అంశంలో ప్రత్యేక శ్రద్ద వహించాలని అధికారులకు క్రియాశీలకాదేశాలు జారీ చేస్తున్న మహిళా,శిశు సంక్షేమశాఖ అధికార వర్గాల సమాచారం. అంగన్‌వాడీల్లో నాడు,నేడు ద్వారా సమగ్రాభివృద్ధి చేయాలన్నారు. పాఠశాల విద్యాశాఖతో కలిసి స్త్రీ,శిశు సంక్షేమ శాఖలు సమన్వయం కావాలన్నారు.పిల్లలకు అందించే ఆహారం విషయంలో ఎటువంటి లోటుపాట్లు జరిగినా,నిర్దేశిత సమయంలో వారికి అందించకున్నా తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేసారు. ప్రతి రోజు నిర్దేశించుకున్న ప్రమాణాల ప్రకారం ఆహారం అందుతుందా అనే అంశంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులకు తెలిపారు. ఇందుకు కోసం దశాబ్దకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ల నియామకాలను ప్రారంభించినట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు ఈ పోస్టుల భర్తీని కోర్టుల ద్వారా అడుకునే ప్రయత్నం చేసారని ప్రస్తావించారు.వీలైనంత త్వరగా ఈ పోస్టులను భర్తీ పూర్తి చేయాలన్నారు. బాలింతలు,గర్భవతుల్లో రక్తహీనత, చిన్నారుల్లో పౌష్టికాహారం లోపం నివారించడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టిందన్నారు.అంగన్‌వాడీల్లో పౌష్టికాహారాన్ని బాధ్యతలను మార్క్‌ఫెడ్‌కు అప్పగిస్తున్నామన్నారు. గుడ్ల పంపిణీని కూడా ప్రత్యేక యాప్ ద్వారా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.

ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు. సుస్థిర ప్రగతి లక్ష్యాల్లో రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు.గతంలో పిల్లల ఆహారం కోసం రూ.500 కోట్లు వ్యయం చేసేవారన్నారు.ఇప్పుడు తమ ప్రభుత్వం నెలకు సుమారుగా రూ.2000కోట్లు వరకు వ్యయం చేస్తుందన్నారు.విద్యా,వైద్యం,వ్యవసాయంతో పాటుగా స్త్రీ,శిశు సంక్షేమ విషయంలో ప్రభుత్వం పూర్తి శ్రద్ధను పెడుతుందన్నారు.పూర్వ ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు ≫2

సెప్టెంబర్ 1 నుంచి 45 రోజులపాటు

## 'బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ'

ఇసుక దోపిడీపై 'ఇసుక సత్యాగ్రహం' పేరుతో పోరాటం

వెంకన్న పవిత్రతను దెబ్బతీసేలా టిటిడిలో ప్రభుత్వం నియామకాలు

రాష్ట్ర పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబు



శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతం రాష్ట్రంలో అన్నివర్గాలప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని వారికి నమ్మకం కల్పించాలన్సిన బాధ్యత మనపై ఉందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. అందుకోసమే 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రజలకు నమ్మకం కల్గించేలా 'బాదుడే బాదుడు' కార్యక్రమంతో ప్రస్తుత ప్రభుత్వం దుర్మార్గాలు, అవినీతిపై ప్రజల్లో వెళ్లామన్నారు. శనివారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో టిడిపి కార్యవర్గ సమావేశంలో 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంపై నేతలు, ఇన్‌చార్జిలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. మేలో మహానాడు నిర్వహించామని, దాన్ని అడ్డుకోవటానికి అనేక కుట్రలు చేశారన్నారు.. కానీ రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలు తరలివచ్చి, మహానాయుడు జయప్రదం చేశారన్నారు..అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 'ఇదేం ఖర్మ' కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. రెండు కార్యక్రమాల్లో డోర్ టు డోర్ ప్రచారం చేయటం జరిగిందని గుర్తుచేశారు.

కాగా ఇపుడు యువగళం పాదయాత్రలో ఏంజరుగుతుందో చూస్తున్నామన్నారు. వారే దాడి చేస్తారు.. తిరిగి మనపైనే తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని అన్నారు. అలాగే అంగళ్లు, పుంగనూరులో వాళ్ల అవినీతి, దోపిడీ బయటపెడతామన్న భయంతోనే నన్ను అడ్డుకున్నారని అన్నారు.. కాగా 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని సెప్టెంబర్ 1నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. బూత్‌వారీగా రోజుకు 10 ఇళ్ల చొప్పున తిరగాలని, అదే సమయంలో యూనిట్, క్లస్టర్ ఇన్‌చార్జిలు ప్రతి ఇంటికి వెళ్లి జరిగేదాన్ని పరిశీలిస్తారన్నారు.. ప్రజావేదిక అనే కార్యక్రమం ≫2



## బడిఈడు పిల్లలు బయట కనిపిస్తే రాజీనామా చేస్తా

**పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సంచలన ప్రకటన**

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సంచలన ప్రకటన చేసారు.రాష్ట్రంలో బడిఈడు పిల్లలు సెప్టెంబరు 4వ తేది తరువాత పాఠశాలల బయట కన్పిస్తే తన ఐఎఎస్ పదవికి రాజీనామా చేస్తానని వెల్లడించారు. 2005 సెప్టెంబరు 2018 ఆగస్టు మధ్య జన్మించిన పిల్లలందరు విద్యాలయాల్లో ఉండాలన్నారు. వీరిలో ఏ ఒక్క బాలుడు,బాలికైనా విద్యాలయానికి వెళ్లకుండా ఉంటే తన ఐఎఎస్ పదవి వదిలేస్తానని వెల్లడించారు. గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీర్లు, ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్లు,జిల్లా అధికారులు అందరు కలిసి సెప్టెంబరు 4వ తేదిలోపు వందశాతం జీఈఆర్(స్థూల ప్రవేశాల నిష్పత్తి) సాధించాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 63,993 మంది వాలంటీర్లు వంద ≫2

## శివ్‌శక్తి పాయింట్ వద్ద చక్కర్లు కొడుతున్న ప్రజ్ఞాన్



**శ్రీహరికోట(తడ), ఆగస్టు 26, ప్రభాత వార్త:** చంద్రయాన్ 3 ప్రయోగంలో అత్యంత కీలకమైన పరిశోధనలు మొదలయ్యాయి. విక్రమ్ నుండి జాబిల్లి మీద దిగిన ప్రజ్ఞాన్ శివ్ శక్తి పాయింట్ వద్ద క్షేమంగా చక్కర్లు కొడుతుందని ఇస్రో శనివారం ప్రకటించింది. ఈ వీడియోను కూడా విడుదల చేశారు. ఇప్పటికే రోవర్ దిగతున్న వీడియో నేట్టింట్లో బాగా వైరల్ అయ్యింది. విక్రమ్ సాఫ్ట్ లాండ్ అయిన ప్రదేశానికి మోడీ శివ్ శక్తి అని నామకరణం చేశారు. అప్పుడే ఈ పేరు ప్రచారంలోకి వచ్చేసింది.

# బాబు హయాంలోనే ఇసుక దోపిడి

**ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపిన ఘనత వైఎస్సార్సీ ప్రభుత్వానిదే**

**గత ప్రభుత్వ హయంలో మైనింగ్ రెవెన్యూ కుదేలయింది**

**రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబునాయుడు**

**ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి**

**తిరుపతిరూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక...ప్రజల దృష్టిని మళ్లించటానికే చంద్రబాబు నాయుడు ఇసుక దోపిడి అంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర గనుల, ఇంధన, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూడలేకనే చంద్రబాబు గోబెల్స్ ప్రచారానికి తెరలేపాడని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై మాట్లాడే పరిస్థితి లేకపోవడంతో చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని దూషించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వ్యక్తిగత ఆరోపణలు, అబద్దాలను నిజాలుగా భ్రమింపజేసే దిగజారుడు పనులు చేస్తున్నాడని విమర్శించారు. వైఎస్సార్సీ ప్రభుత్వ ఆధునిక విద్యా విధానం తీసుకొచ్చి, నాడు - నేడు పథకం కింద పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. బై జూస్ వంటి సంస్థలతో కంటెంట్‌లను విద్యార్థులకు అందిస్తోందన్నారు. ఆసుపత్రులు ఆధునీకరణతో పాటు ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్‌ని తీసుకొచ్చిందన్నారు.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

వైఎస్సార్సీ ప్రభుత్వం ఇసుక విధానంలో బహిరంగం టెండర్లు పిలవడం జరిగిందని, చంద్రబాబు కూడా పాల్గొనవచ్చుని తెలిపారు. ఇసుక అక్రమాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కఠినమైన నిర్ణయాలు తీసుకురావడం జరిగిందని, ఇసుక అక్రమాలకు పాల్పడితే రూ.2లక్షల జరిమాన, రెండు సంవత్సరాలు జైలు ≫2



సమరబేరీ పోస్టరును ఆవిష్కరిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఇతర నాయకులు

ధరలు, విద్యుత్ ఛార్జీలపై

## సిపిఎం సమర భేరి

30 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** అధిక దరలు,నిరుద్యోగం, విద్యుత్తు భారాలతో దోచుకుతింటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు30వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమరభేరీ పేరుతో ఆందోళన చేపట్టనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి,శ్రీనివాసరావు తెలిపారు.శనివారం విజయవాడ బాలోత్సవ భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.సీతారామ్, వి.వెంకటేశ్వర్లు,కె.సుబ్బారావమ్మతో కలిసి సమరబేరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలపై వేసిన వివిధ భారాలకు వ్యతిరేకంగా 30వ తేది నుంచి సెప్టెంబరు నాలుగో తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. 30,31 తేదిల్లో ప్రచారం, సంతకాల సేకరణ, ఒకటోతేదిన సచివాలయాల్లో అర్జీలు సమర్పిస్తామని, నాలుగోతేదిన అన్ని మండ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామని పేర్కొన్నారు.

అప్పట్లోపు ప్రభుత్వం స్పందించకపోతే 5వ తేదిన పార్టీ కమిటీ సమావేశంలో చర్చించి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. కేంద్రం విధిస్తున్న షరతులకు తలవొగ్గి రాష్ట్రం ఇష్టం వచ్చినట్లు భారాలు మోపుతొందని ≫2



## తమిళనాడులో ఘోర రైలు ప్రమాదం

టూరిస్ట్ రైలులో భారీగా మంటలు, 10 మంది మృతి 5లో



శనివారం బెంగళూరులోని ఇస్రో కార్యాలయంలో చైర్మన్ సోమనాథ్‌ను అభినందిస్తున్న ప్రధాని మోదీ

# బాబు హయాంలోనే ఇసుక దోపిడి

≫ శ్క విధించడం జరుగుతుందన్నారు. చంద్రబాబు హయంలో ఇసుకను ఇతర రాష్ట్రాలకు చెన్నై, బెంగళూరు, తెలంగాణ తరలించి సొమ్ము చేసుకోలేదా అని ప్రశ్నించారు. ఇసుక అందక ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు రావాలని ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించిందని సబ్ కమిటీ మెరుగైన విధానంకు సిఫార్సులు చేసిందన్నారు. నేడు రాష్ట్రంలో ఇసుక కొరత లేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఇసుక పాలసీపై ఓ విధానం అంటూ ఏమిలేకుండా శాస్త్రీయంగా కాకుండా ఇష్టారాజ్యంగా కృష్ణానదిలో ఇసుక తవ్వకాలు చేయడంలో ఒక బోటు బోల్తా కొట్టి పలువురు మృతి చెందారని గుర్తు చేశారు. చివరి మహిళ తహశీల్దార్ వనజాక్షిపై టిడిపి ఎమ్మెల్యే భౌతికదాడి చేసినప్పటి సిఎంగా ఉన్న చంద్రబాబునాయుడు స్వయంగా రాజీ చేసాడన్నారు. ఇసుకపై జీఎస్టీ లేదని ఆరోపించే చంద్రబాబుకి, జీఎస్టీ వసూళ్ల కేంద్ర ప్రభుత్వ విభాగాలు చూసుకుంటాయని తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఇసుక పాలసీ ద్వారా ఏడాదికి రూ.765 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు. గత నాలుగు సంవత్సరాలలో సుమారు 3వేల కోట్ల ఆధాయం చేకూరిందన్నారు. 2018-19లో టిడిపి ప్రభుత్వం దిగిపోయేనాటికి రూ.1950 కోట్లు మైనింగ్, రెవెన్యూ వచ్చిందని, మైనింగ్ మినరల్స్‌లో రూ.1263 కోట్లు ఆధాయం కాగా, మేజర్‌గా మినరల్స్‌లో రూ.687 కోట్లు రాగా, 2022-23లో రూ.4756 కోట్లు మైనింగ్‌లో వచ్చిందన్నారు. మైనర్ మినరల్స్‌లో రూ.3882 కోట్లు కాగా మేజర్ మినరల్స్‌లో రూ.874కోట్ల రుపాయాలు ఆదాయం వచ్చిందన్నారు. మేము పారదర్శకంగా ఇసుక విధానం పాటించడం వల్లే అంత ఆదాయం వచ్చిందన్నారు. ఈ ఏడాదికి 9వేల కోట్లకు మైనింగ్ ఆదాయం పెరుగుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. 2018-19లో రూ.833 కోట్లు ఆదాయం వస్తే, 2022-23లో రూ.1800 కోట్లు, 2023-24లో నాలుగు వేల కోట్ల వరకు రెవెన్యూ వస్తుందని అంచనా అన్నారు. దాదాపు రెండు, మూడు రెట్లు రెవెన్యూ పెరిగితే మైనింగ్‌లో దోపిడి జరిగిందని చంద్రబాబు ఆరో పణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గణాంకాలు చూసి మాట్లాడాలన్నారు. దొంగ ఓట్లపై వైకాపా ఎంపిలు ఎన్నికల కమిషన్ కలవనున్నట్లు తెలిపారు.

**వెన్నుపోటుదారుడు చంద్రబాబునాయుడు:** రాష్ట్రంలో వెన్నుపోటుదారుడు ఎవరైన ఉన్నారా అంటే ఠక్కున గుర్తుకొచ్చేది చంద్రబాబునాయుడని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. టిడిపి నేతలు బుద్దా వెంకన్న, అయ్యన్నపాత్రుడు తదితరులు పరుషంగా వ్యవహరిస్తూ, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాజకీయాలు హుందాగా చేయాలి గానీ వ్యక్తిగత దూషణలకు పాల్పడరాదన్నారు. ఈ సమావేశంలో ఎంపి గోరంట్ల మాధవ్, జడ్పిటిసి శ్రీనివాసులు, టిటిడి మాజీ బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే లక్ష్యం

≫ స్కూల్స్ తీసుకుని వచ్చినట్లు తెలిపారు. శిశువులు, తల్లులు, చిన్నారులకు పోషకాహారాన్ని అందించే దిశలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ,పోషణ ప్లస్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.వీటి ద్వారా అందించే ఆహారం తల్లుల్లోను,పిల్లల్లోను మంచి పోషక విలువలను అందించే దిశలో ఉండాలన్నారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికతల విషయంలో కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.వీటిని నూతనంగా అందుబాటులోకి వచ్చిన సూపర్‌వైజర్లు నిరంతరం పర్యవేక్షించి,ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత,పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతుండి, లేనిది తెలుసుకోవడానికి ప్రత్యేక యాప్‌లను రూపకల్పన చేయాలన్నారు.తద్వారా సుస్థిర ప్రగతి లక్ష్యాలను సాధించవచ్చని అధికారులు గుర్తించాలన్నారు.అంగన్ వాడీల్లో టాయిలెట్లు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. సొంత భవనాల్లోనే కాకుండా అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీల్లో కూడా కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ మేరకు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు.అంగన్‌వాడీల పిల్లల ఆరోగ్య పరిస్థితులపై విలేజ్ క్లినిక్లు ద్వారా,ఆశా వర్కర్ల ద్వారా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అంగన్‌వాడీల్లో నాడు,నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకిత భావంతో వ్యవహారించాలన్నారు. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు.

గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కి, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారులకిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు.

ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనంత, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్డు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండు ఖర్జూరం, కిలో సజ్జపిండిఅందిస్తారు. వ్యవసాయం, పాడి రంగంలో మహిళా ఆలోచన విధానాలను అనుసరించాల ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందన్నారు.

# రాజీనామా చేస్తా

≫ శాతం జీఈఆర్ పూర్తి చేసారన్నారు.464 గ్రామ, వార్డు సచివాలయాలు,మండలాలు జిల్లాల్లోను పూర్తి కావాలన్నారు.వంద శాతం జీఈఆర్ పూర్తయ్యాక డేటాబేస్ తప్పు ఉందనిగాని, ఏ పిల్లలైనా ఈ డేటాబేస్‌లో లేరనిగాని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని తెలిపారు. ప్రపంచంలో వంద శాతం జీఈఆర్ సాధించిన రాష్ట్రంగా ఏపి అవతరించాలని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని వాలంటీర్ల వ్యవస్థ రాష్ట్రంలో ఉందన్నారు.ప్రతి గ్రామానికి ఒక సచివాలయం ఉందన్నారు.ఐదేళ్ల నుంచి 18 ఏళ్ల వరకు ప్రతి ఒక్క విద్యార్థి ఏదైనా పాఠశాలల్లోగాని, ఓపెన్ స్కూళ్లు.స్కిల్ సెంటర్లు, కళాశాలల్లోగాని కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.


శనివారం వారణాసిలో ప్రత్యేక పర్యాటక తపాలా స్టాంపును విడుదల చేస్తున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్‌వాల్ తదితరులు

# ఇస్రో సైంటిస్టులకు సెల్యూట్

≫ హస్తాలతో నమస్కరించారు. చంద్రుడిపై చంద్రయాన్-3 విజయవంతంగా అడుగుపెట్టిన ఆగస్టు 23వ తేదీని నేషనల్ స్పేస్ డే (జాతీయ అంతరిక్ష దినం)గా ప్రధాని శాస్త్రవేత్తల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. దక్షిణాఫ్రికా, గ్రీస్ పర్యటనలు ముగించుకున్న ప్రధాని మోదీ శనివారం ఉదయం నేరుగా బెంగళూరుకు చేరుకున్నారు. చంద్రయాన్-3తో భారత ఖ్యాతిని దశదిశలా వ్యాపింపచేసిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించడమే కాకుండా సుమారు గంటసేపు వారి ముందు ప్రసంగించారు. ఉదయం 7 గంటలకు ముందే బెంగళూరులోని హాల్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని అక్కడ తనకు ఘనంగా స్వాగతం పలికిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. జాతీయ జెండాలతో విమానాశ్రయం వద్ద, అనంతరం ఇస్రో ప్రధాన కార్యాలయం వద్ద మోదీకి పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్ మరియు కమాండ్ నెట్‌వర్క్, మిషన్ కంట్రోల్ కాంప్లెక్స్‌కు ప్రధాని చేరుకున్నారు. ఇస్రో జై విజ్ఞాన్, జై అనుసంధాన్ అనే నినాదాలిస్తూ అప్పటిదాకా ప్రజానీకాన్ని ఉత్సాహపరిచిన మోదీ ఆ తర్వాత శాస్త్రవేత్తల ముందు ఉద్వేగానికి గురయ్యారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ చంద్రయాన్-3 ప్రయోగాన్ని, దాని ప్రయాణం, సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన విధానం ప్రధానికి వివరించారు. ప్రత్యేకించి విక్రమ్ ల్యాండర్ నుంచి ప్రజ్ఞాన్ రోవర్ దిగిన సన్నివేశాలను మోడల్ ల్యాండర్, రోవర్‌లతో చూపించారు. ఈ సందర్భంగా ప్రధాని చంద్రయాన్-3 బృందంతో ఫొటోలు దిగారు. అనంతరం సీనియర్ శాస్త్రవేత్తలు సైతం ప్రధానితో ఫొటోలు తీసుకున్నారు. ముఖ్యంగా మహిళా శాస్త్రవేత్తలతో ఆయన మాటామంతి జరిపారు. అంతరిక్ష విజ్ఞానంలో మహిళా పాత్ర, ఇస్రోలో ఎంతమంది మగువలు పనిచేస్తున్నారన్న దానిపై ఆరా తీశారు.

**శివ్‌శక్తిగా నామకరణం**

చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్ జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగిన ప్రాంతానికి శివ్‌శక్తిగా నామకరణం చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. శివుడు అంటే మానవ కల్యాణం కోసం ఉపయోగపడే వారని, శక్తి అంటే సంకల్పం సిద్ధింపచేసే దేవతగా చెప్పారు. ప్రస్తుతం స్త్రీ శక్తి కూడా ఈ పదంలో కలిసిపోతుందని ఆయన మహిళా లోకాన్ని అభినందించారు. చంద్రయాన్-3 దిగిన చోటే కాకుండా నాలుగేళ్ల క్రితం చంద్రయాన్-2 హార్డ్ ల్యాండింగ్ జరిగిన ప్రదేశానికి కూడా మోదీ పేరుపెట్టడం విశేషం. ఆ ప్రదేశాన్ని తిరంగా పాయింట్‌గా ఇక నుంచి వ్యవహరించాలన్నారు. భారత్ ఈ రోజు చంద్రుడిపై అడుగుపెట్టిందని, మన దేశం ప్రపంచానికి వెలుగులు జిమ్మే స్థాయికి చేరుకుందన్నారు. భారత్ సత్తా ఏమిటో ప్రస్తుతం ఇస్రో ప్రపంచానికి చాటి చెప్పిందని, ఇస్రో శాస్త్రవేత్తల కృషికి, ధైర్యానికి సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని అన్నారు. శాస్త్రవేత్తల ముందు ఆయన సెల్యూట్ చేస్తుంటే ఇస్రో కార్యాలయం ఒక్కసారిగా ఉద్వేగానికి గురైంది. ప్రధాని అనంతరం ప్రపంచానికి మన గొప్పతనాన్ని చాటిన మీకందరికీ వందనాలు అంటూ ప్రసంగం ముగించారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, యుఆర్‌రావు స్పేస్ సెంటర్ డైరెక్టర్ శంకరన్, ఇస్ట్రాక్ డైరెక్టర్ బిఎన్ రామకృష్ణలను ప్రధాని ఆలింగనం చేసుకున్నారు. ఇస్రో మాజీ ఛైర్మన్ ఎఎస్ కిరణ్‌కుమార్, ఇతర సీనియర్ శాస్త్రవేత్తలు, దేశంలోని 18 కేంద్రాల నుంచి ఇస్రో ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రధానికి చంద్రయాన్ నమూనాతో పాటు విక్రమ్ ల్యాండర్, జాబిల్లిని తీసిన తొలి ఫొటో, విక్రమ్ ల్యాండర్ దిగిన, ప్రస్తుతం శివ్‌శక్తిగా పిలువబడుతున్న ప్రాంతం ఫొటోలను అందజేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:26/08/23

| DAY - SINGAM SERIES Dr No:201 | DAY - KUIL SERIES Dr No:201 |
|---|---|
| 1st Prize Rs.100000/- 133764 | 1st Prize Rs.100000/- 746359 |
| 2nd Prize Rs.7000/- 97904 | 2nd Prize Rs.7000/- 52595 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19085 22533 48690 59114 59616 | 11226 13821 13990 21020 49638 |
| 65843 68842 71177 86564 97209 | 55636 68820 87608 89753 93969 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1711 1814 2787 6375 7137 7936 8657 | 0000 0370 4024 4967 4994 5664 6285 |
| 8946 9076 9151 | 7691 8947 9093 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0322 1996 2780 4371 4789 4967 5968 | 0440 0985 1923 4658 4961 6351 6862 |
| 7812 8508 8617 | 7206 8122 9672 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1534 3233 4841 6255 7861 9043 | 0228 1859 3167 4453 5662 7752 9416 |
| 0136 1642 3291 4852 6313 7865 9268 | 0315 1913 3226 4684 5663 7765 9443 |
| 0174 1786 3335 5105 6415 8076 9384 | 0556 2009 3476 4767 5736 8145 9514 |
| 0177 1896 3467 5297 6524 8147 9426 | 0585 2051 3495 4947 5787 8193 9577 |
| 0184 1928 3495 5383 6686 8174 9427 | 0774 2093 3511 4965 5884 8369 9583 |
| 0219 2081 3673 5437 6720 8453 9456 | 0870 2106 3515 5018 5995 8531 9624 |
| 0264 2204 3736 5453 6859 8637 9506 | 1018 2449 3522 5129 6000 8626 9647 |
| 0266 2384 3916 5869 7038 8665 9706 | 1131 2552 3610 5136 6532 8806 9776 |
| 0279 2509 3922 6037 7149 8702 9727 | 1196 2578 3726 5259 6625 8892 9900 |
| 0806 2632 3965 6042 7205 8795 9949 | 1239 2684 3730 5271 6693 8951 9967 |
| 1064 2819 4282 6072 7267 8803 | 1315 2693 3880 5461 7082 9262 |
| 1164 2863 4548 6170 7315 8858 | 1366 2920 4043 5562 7101 9309 |
| 1257 2972 4584 6179 7453 8913 | 1476 2957 4216 5581 7223 9337 |
| 1294 3108 4733 6207 7681 8936 | 1704 2996 4395 5623 7224 9367 |
| 1341 3218 4769 6227 7713 8974 | 1786 3124 4405 5633 7533 9393 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:26/08/23

| DAY - ROSA SERIES Dr No:201 | DAY - DEAR SERIES Dr No:201 |
|---|---|
| 1st Prize Rs.100000/- 867928 | 1st Prize Rs.100000/- 125583 |
| 2nd Prize Rs.7000/- 54577 | 2nd Prize Rs.7000/- 56085 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02390 13757 37914 40188 45373 | 01282 01892 08940 42565 55293 |
| 54455 56247 84917 91358 92894 | 64775 81926 83587 93807 93840 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0256 0803 1160 1518 2749 3158 3875 | 1150 1735 2179 2519 7045 7480 7691 |
| 5995 8129 8799 | 7924 8681 9348 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0849 1091 1202 1379 1596 2107 7506 | 2153 2498 2804 3314 3766 4394 6571 |
| 8379 8626 9351 | 7849 8483 9638 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0104 1332 2715 3705 4967 6549 8503 | 0135 1392 2750 4664 6116 7568 9062 |
| 0318 1339 2893 3824 4968 6725 8577 | 0619 1406 3238 4684 6148 7705 9075 |
| 0504 1345 2910 3949 4985 6805 8731 | 0639 1489 3326 4719 6154 7707 9076 |
| 0562 1411 2943 3962 5011 7151 8833 | 0649 1650 3412 4821 6156 8078 9324 |
| 0616 1502 3002 4234 5085 7224 8884 | 0730 1672 3862 4870 6323 8114 9416 |
| 0708 1588 3092 4330 5094 7440 8947 | 0800 1772 3884 5001 6384 8273 9427 |
| 0725 1736 3194 4516 5332 7579 9024 | 0817 2076 3939 5019 6421 8347 9561 |
| 0782 1809 3245 4531 5386 7641 9088 | 0860 2093 3977 5246 6444 8444 9581 |
| 0810 1843 3283 4565 5446 7726 9581 | 0864 2110 4005 5453 6482 8456 9787 |
| 0886 2164 3379 4578 5512 7964 9936 | 1047 2124 4049 5464 6529 8459 9942 |
| 0926 2182 3455 4598 5615 8013 | 1066 2145 4117 5734 6705 8520 |
| 1085 2187 3476 4607 5632 8015 | 1098 2171 4142 5843 7069 8624 |
| 1245 2347 3483 4646 6126 8183 | 1128 2233 4177 5949 7167 8629 |
| 1270 2361 3486 4824 6243 8188 | 1347 2569 4466 5975 7253 8645 |
| 1279 2682 3656 4880 6483 8296 | 1367 2570 4578 5996 7288 8668 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:26/08/23

| DAY - THANGAM SERIES Dr No:201 | DAY - VAIRAM SERIES Dr No:60 |
|---|---|
| 1st Prize Rs.100000/- 614267 | 1st Prize Rs.50000/- 929592 |
| 2nd Prize Rs.7000/- 98415 | 2nd Prize Rs.7000/- 73772 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 32687 44589 53242 54737 58560 | 02163 05162 33652 33755 38259 |
| 59979 79915 83552 85185 96646 | 44104 49240 50646 70876 97483 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0371 1254 3925 4862 6050 7263 7715 | 2007 2151 3135 3957 6357 8320 8652 |
| 7981 8790 9171 | 9113 9416 9891 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0014 1239 1894 2386 2840 6584 6845 | 1680 3245 4003 4707 5932 6024 7011 |
| 7040 7083 9717 | 7330 7621 8820 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0151 1294 2470 5306 6423 7774 8908 | 0087 1460 2304 4224 5684 7355 8978 |
| 0169 1350 2581 5381 6441 7796 9013 | 0219 1552 2483 4326 5773 7387 8985 |
| 0220 1384 2601 5392 6466 7837 9123 | 0224 1595 2578 4434 5846 7402 9186 |
| 0254 1434 2944 5525 6508 7876 9150 | 0365 1681 2712 4537 6277 7430 9217 |
| 0268 1503 2960 5535 6668 7888 9285 | 0598 1814 2778 4627 6328 7915 9497 |
| 0319 1519 3187 5554 6835 7911 9402 | 0604 1830 2894 4695 6458 7934 9688 |
| 0332 1559 3213 5680 7169 8032 9535 | 0656 1835 3170 4790 6496 7947 9728 |
| 0358 1716 3223 5733 7195 8100 9868 | 0750 1836 3297 5043 6555 7981 9808 |
| 0360 1735 3336 5756 7210 8167 9894 | 0878 1925 3539 5116 6620 8048 9825 |
| 0407 2084 3544 5772 7233 8183 9976 | 0913 1941 3554 5222 6764 8101 9968 |
| 0469 2112 3606 5777 7300 8187 | 1079 2215 3720 5286 6865 8163 |
| 0509 2113 3625 5791 7434 8241 | 1097 2231 3764 5406 7087 8241 |
| 0885 2190 3763 6053 7545 8396 | 1194 2275 3788 5545 7107 8497 |
| 0919 2373 4885 6212 7699 8646 | 1257 2279 4192 5593 7127 8671 |
| 1251 2382 5284 6216 7707 8662 | 1385 2300 4203 5602 7235 8866 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:26/08/23

| DAY - NALLANERAM SERIES Dr No:201 | DAY - MANI SERIES Dr No:60 |
|---|---|
| 1st Prize Rs.50000/- 414805 | 1st Prize Rs.50000/- 564118 |
| 2nd Prize Rs.7000/- 77365 | 2nd Prize Rs.7000/- 14703 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22164 23963 26567 28560 57071 | 00866 07122 20170 57470 58611 |
| 68945 74547 77606 78856 87710 | 62076 62239 67197 81353 94124 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0067 2920 3261 3897 4999 6585 7829 | 1868 2522 2992 4338 7810 7812 8786 |
| 8711 9293 9788 | 8843 8887 9262 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0308 0392 0698 1212 1966 2497 3419 | 0963 1508 1596 2316 3777 5531 5925 |
| 7434 8351 8636 | 6519 7716 8293 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0163 1602 2423 4378 5520 7232 8252 | 0242 1943 3863 4943 6309 7647 8833 |
| 0287 1684 2523 4528 5531 7269 8373 | 0470 2008 3983 5310 6455 7857 8947 |
| 0388 1785 2604 4554 5562 7339 8925 | 0530 2089 4027 5410 6458 7896 8977 |
| 0389 1816 2622 4559 5805 7415 8983 | 1175 2138 4129 5539 6613 7974 8997 |
| 0398 1869 2647 4574 5977 7421 9165 | 1185 2207 4142 5580 6794 7982 9366 |
| 0430 1892 2716 4681 6470 7471 9205 | 1262 2330 4236 5587 6830 8053 9660 |
| 0468 1992 2924 4745 6495 7491 9272 | 1265 2339 4274 5682 6921 8318 9665 |
| 0720 2014 3343 5012 6562 7597 9758 | 1312 2411 4314 5751 7062 8355 9725 |
| 0863 2052 3622 5030 6571 7662 9772 | 1338 2564 4350 5762 7110 8379 9818 |
| 0924 2083 3821 5162 6705 7734 9881 | 1367 2715 4608 5763 7171 8432 9862 |
| 1197 2117 3863 5173 6908 7759 | 1573 2842 4617 5766 7222 8500 |
| 1291 2148 4127 5179 6973 7782 | 1576 2886 4679 5831 7267 8511 |
| 1378 2153 4240 5292 6989 7862 | 1648 3119 4723 5885 7384 8521 |
| 1382 2285 4262 5383 7142 8207 | 1698 3354 4766 5949 7390 8585 |
| 1544 2345 4368 5387 7230 8216 | 1912 3750 4832 6209 7537 8814 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:26/08/23

| DAY - KUMARAN SERIES Dr No:201 | DAY - VISHNU SERIES Dr No:201 |
|---|---|
| 1st Prize Rs.50000/- 326299 | 1st Prize Rs.50000/- 635723 |
| 2nd Prize Rs.7000/- 75600 | 2nd Prize Rs.7000/- 46141 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10335 10998 12218 24948 26445 | 06665 13039 21594 26022 41736 |
| 26784 59509 60789 78831 96821 | 42587 51101 52760 72414 73675 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0774 1178 4193 4721 5014 5867 6136 | 0689 1009 1748 1941 3942 5097 5354 |
| 7032 8468 8485 | 5625 7262 9509 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1182 2064 2340 3396 5172 6758 6835 | 1040 2671 3890 4733 5750 6364 6905 |
| 7327 8983 9765 | 6927 8762 9534 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1080 3165 4935 6217 7231 8620 | 0019 1306 3285 4591 6072 7000 8929 |
| 0238 1184 3368 4944 6222 7270 8691 | 0109 1351 3517 4639 6073 7044 8933 |
| 0242 1324 3388 5016 6293 7377 8722 | 0133 1479 3588 4765 6287 7188 8969 |
| 0273 1498 3551 5077 6295 7430 8915 | 0267 1713 3612 5042 6405 7241 9056 |
| 0345 1872 3649 5234 6337 7462 9019 | 0294 1814 3760 5115 6441 7492 9106 |
| 0390 1873 3701 5491 6347 7776 9598 | 0336 1922 3819 5280 6491 7547 9389 |
| 0454 1961 3728 5502 6357 7937 9686 | 0408 2350 3863 5281 6571 7624 9455 |
| 0549 2035 3966 5513 6573 7951 9771 | 0508 2377 4032 5316 6581 7800 9734 |
| 0556 2140 4068 5707 6770 8133 9795 | 0537 2383 4203 5434 6647 8065 9779 |
| 0622 2206 4257 5836 6920 8336 9931 | 0694 2405 4240 5463 6706 8113 9914 |
| 0630 2324 4676 5968 6933 8368 | 0728 2604 4261 5488 6850 8115 |
| 0742 2524 4764 6006 6961 8370 | 0733 2617 4395 5677 6851 8479 |
| 0964 2758 4798 6049 7027 8507 | 0780 2931 4448 5939 6937 8523 |
| 0976 2884 4805 6120 7196 8548 | 0899 2982 4515 5952 6968 8735 |
| 1047 2894 4824 6144 7211 8565 | 1019 3173 4590 6035 6969 8753 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:26/08/23

| SWARNALAXMI SERIES Dr No:201 | DAY - LION SERIES Dr No:60 |
|---|---|
| 1st Prize Rs.50000/- 843507 | 1st Prize Rs.50000/- 153516 |
| 2nd Prize Rs.7000/- 98709 | 2nd Prize Rs.7000/- 64539 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19633 21479 32826 54440 54815 | 18715 29544 42821 53924 64867 |
| 65317 65849 76501 87806 98426 | 75307 75515 86345 86895 97809 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0848 1379 1445 1938 2203 2806 4439 | 1141 1592 2301 5198 5565 6584 7062 |
| 5411 5553 8138 | 7275 7354 8845 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1644 3607 4488 5477 6499 6927 7811 | 0517 0740 1076 1645 4563 5122 5953 |
| 8176 9002 9217 | 8767 9308 9377 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1380 2917 4589 6261 7485 8697 | 0163 2135 3409 5051 6430 7950 8993 |
| 0185 1461 2923 4615 6516 7501 9084 | 0195 2161 3490 5288 6627 7999 9042 |
| 0287 1597 2968 4797 6552 7617 9182 | 0289 2298 3567 5422 6661 8137 9043 |
| 0375 1617 3008 4997 6717 7740 9338 | 0577 2403 3639 5442 6720 8193 9227 |
| 0464 1716 3030 5114 6830 7795 9425 | 0590 2419 3739 5520 6968 8305 9244 |
| 0467 2064 3898 5119 6846 7808 9451 | 0737 2617 3756 5681 7019 8421 9261 |
| 0529 2211 3924 5134 6907 7809 9513 | 0893 2639 3888 5791 7226 8571 9264 |
| 0694 2212 4034 5350 6998 7874 9691 | 0895 2718 4013 5958 7311 8631 9530 |
| 0705 2219 4205 5351 7023 7935 9771 | 1248 2830 4317 6072 7360 8634 9626 |
| 0828 2361 4222 5451 7073 8011 9895 | 1304 2886 4332 6090 7574 8731 9795 |
| 0902 2395 4251 5538 7101 8451 | 1593 2977 4402 6158 7580 8809 |
| 0955 2467 4267 5727 7128 8517 | 1604 3016 4437 6209 7687 8859 |
| 1017 2475 4281 5741 7153 8541 | 1925 3128 4576 6227 7779 8908 |
| 1236 2774 4286 6200 7326 8545 | 2018 3144 4684 6232 7817 8910 |
| 1290 2913 4298 6218 7459 8547 | 2092 3214 4987 6368 7869 8980 |

# 'బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ'

≫ ద్వారా నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ప్రతి మండలం, పట్టణ, నగర ప్రధానకేంద్రాల్లో పాదయాత్ర చేసి, డోర్‌టుడోర్ ప్రచారం చేసి, ఒక పబ్లిక్ మీటింగ్ పెట్టి, ఈకార్యక్రమం ద్వారా ఏంచేయబోతున్నామో తెలియజేస్తూ, ప్రజలకు ఒక నమ్మకం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగాతాను కూడ 35 నియోజకవర్గాల్లో పర్యటిస్తానని తెలిపారు.

బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో 3కోట్ల మంది రికార్డులు అప్‌డేట్ చేయాలనుకుంటున్నామని అన్నారు. 3 కోట్ల ఓటర్లను కలవాలని, కార్యక్రమంతో 75శాతం మందినే కలుస్తామన్నారు..కానీ ఎన్నికల సమయానికి నూటికి నూరుశాతం మందిని కలవగలిగితే ప్రజాచైతన్యం పెరుగుతుందన్నారు. వారిలో మా భవిష్యత్‌కు భద్రత ఉంటుందనే నమ్మకం కలుగుతుందని చెప్పారు.

**ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత**

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని చంద్రబాబు అన్నారు. మనం ఇదివరకు నిర్వహించిన కార్యక్రమాలతో ప్రజల్లో అనూహ్యమైన మార్పు వచ్చిందన్నారు. జగన్‌పని అయిపోయిందనటంలో ఎవరికీ ఎలాంటి సందేహం అక్కర్లేదని అన్నారు.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపుడూ మనం పోటీచేయలేదని, కానీ తొలిసారిగా మూడు ప్రాంతాల్లో మూడు ఎమ్మెల్సీలు గెలిచామన్నారు. పులివెందుల వ్యక్తిని ఎమ్మెల్సీ చేశామన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని 23 ఓట్లతో గెలిపించామని, దేవుడు స్క్రిప్టు తిరగరాశాడని, ఆ తిరగరాయటమే వైఎస్సార్సీ పతనం అన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వీళ్లను మరలా గట్టిదెబ్బ కొట్టాలని నిర్ణయించానని, తెనాలి బుర్రిపాలెంలో ఎస్సీల ఓట్లు మొత్తం టిడిపి అభ్యర్థికే పడ్డాయన్నారు. రాష్ట్రమే ముఖ్యమని ప్రజలు నమ్మారని అన్నారు. ఇండియాస్థాయిలో జరిగిన ఇండియా టుడే - సి ఓటర్ సంస్థ సర్వే నిర్వహించిందని, ఆ సర్వేలో చాలా స్పష్టంగా ఇప్పటికిపుడు ఎన్నికలు జరిగితే టిడిపికి 15 ఎంపిస్థానాలు వస్తాయని తేలిందన్నారు. సవాల్ చేసి చెబుతున్నా రేపు జరిగే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం నూటికి వెయ్యిశాతం చిత్తుచిత్తుగా ఓడిపోవటం ఖాయం అన్నారు.. జగన్ పని అయిపోయిందని, ఇతను కోలుకునే పరిస్థితి లేదన్నారు. ప్రజలు జగన్‌ను భరించే స్థితిలో లేరన్నారు.

టిడిపి పాలనలో గతంలో చేసిన సంక్షేమం గురించి ప్రజలకు చెప్పాలని అన్నారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాట ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారన్నారు. మన రాజధాని ఏది అంటే సమాధానం చెప్పలేని దుస్థితి అన్నారు. టిడ్కో ఇళ్లకు పార్టీ రంగులు వేసి పేదలకు అన్యాయం చేశారన్నారు. తన మూర్ఖత్వంతో శాసన మండలి రద్దుకు ప్రయత్నించారన్నారు.ఇంకోవైపు భయంకరమైన ప్రచారానికి తెరలేపారన్నారు. ఎల్లపుడూ ఈయనకు రుణపడి ఉంటాలంట..ఈయనకు రుణపడి ఉండాలని సంతకం పెట్టాలంట.. వీళ్ల అబ్బసొమ్ము ఇచ్చారా? వీళ్ల తాత జాగీరుపంచారా? అని ప్రశ్నించారు. దీనిపై ప్రజలు ఆలోచించాలన్నారు. ఎన్నికష్టాలు, నష్టాలు వచ్చాయో. ఆదాయంఎంత పెరిగిందో, జీవన ప్రమాణాలు ఎంతవరకు మెరుగుపడ్డాయో ప్రతిఒక్కరూ ఆలోచించాలని కోరుతున్నానని అన్నారు. రుణపడి ఉంటామని, మీరిచ్చే పత్రాలపై ప్రజలు ఎందుకు సంతకం పెట్టాలో చెప్పాలని అన్నారు. అందుకే ప్రజలకు విన్నవిస్తున్నానని, ఎవరూ సంతకాలు పెట్టకండి అని అన్నారు. ప్రజల నుంచి ఇంతకుముందే డిజిటల్ సంతకాలు తీసుకుని వాటిని దుర్వినియోగం చేశారని, ప్రజలందరూ ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఇంటికి పంపాల్సిన సమయం వచ్చిందన్నారు. వీళ్ల స్వలాభం కోసం కలియుగ వైకుంఠవాసుడు శ్రీనివాసుని స్వామని అప్రదిష్టపాలు చేస్తున్నారని అన్నారు. లిక్కర్ స్కామ్‌లో నేరాన్ని ఒప్పుకున్న వ్యక్తిని టిటిడి సభ్యునిగా నియమిస్తారా? అనిచంద్రబాబు ప్రశ్నించారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' భాగంగా నేతలు, కార్యకర్తలు ప్రతి వ్యక్తి మనసులోకి వెళ్లేలా పనిచేయాలన్నారు. ప్రజల కోసం ఎంతో చేయాలని, ఇప్పటికే ఎన్నో కష్టాలు పడ్డారని, కార్యకర్తల కుటుంబాలను కాపాడుకుంటానని, రౌడీయిజం, గూండాయిజాన్ని అణచివేసి రాష్ట్రాన్ని కాపాడుకుంటూ, రాజకీయ రౌడీలను తుదముట్టించే బాధ్యత తీసుకుంటానని చంద్రబాబు స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు,పార్టీ పొలిట్‌బ్యూరోసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రైట్‌కామ్ సంస్థపై ఈడీ దాడులు...
# రూ.300 కోట్ల మోసానికి పాల్పడినట్లు గుర్తింపు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ కేంద్రంగా బంగారం వ్యాపారం నిర్వహించే బ్రైట్ కామ్ అ నే సంస్థపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైర క్టరేట్ (ఈడీ) దాడులు నిర్వహించింది. ఈ నెల 23వ తేదీన ఈ దాడులు జరిగాయని, ఈ సందర్భంగా 3.3 కోట్ల రూపాయల నగదు, 9.3 కోట్ల రూపాయల విలువ చేసే బంగారాన్ని జప్తు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఈ సంస్థకు చెందిన సీఈఓ, సిఎఫ్ఓ, ఆడిటర్ ఇల్లు, కార్యాలయాల్లో మొత్తం ఐదుచోట్ల సోదాలు జరిగా యి. ఆడిటర్ మురళీమోహన్ ఇంట్లో నగదు, బంగారం జప్తు చేసినట్లు ఈడీ వెల్లడించింది. దీంతో పాటు సీఈఓ సురేష్‌కుమార్ రెడ్డి, సీఎఫ్ఓ నారాయణ రాజు ఇళ్లలో కీలక పత్రాలు, లాప్‌టాప్‌లు, హార్డ్ డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంస్థ షేర్లు విక్రయించి 868 కోట్ల రూపాయలను సమీకరించినట్లు గుర్తించామని ఈడీ వెల్లడి ంచింది కంపెనీ ఖాతాలో జమా అయిన నగదును ఇతర డొల్ల కంపెనీలకు మళ్లించినట్లు ఈడీ పేర్కొంది. దీంతో 300 కోట్ల రూపాయలకు పైగా ఈ సంస్థ మోసానికి పా ల్పడిందని ఈడీ అధికారులు వెల్లడించారు. మరోవైపు ఈ కంపెనీపై ఫిర్యాదులు రావడంతో సెబీ రంగంలో దిగి ఈ కంపెనీ లావాదేవీలపై ఆంక్షలు విధించింది. ఇదే సమయంలో సిఎండి సీఈఓ కూడా అయిన సురేష్‌కుమార్ రెడ్డి, సీఎఫ్ఓ నారాయణ రాజుల బ్రైట్ కాం కంపెనీ సహా అనుబంధ కంపెనీలలో ఎటువంటి హోదా చేబట్టకుండా సెబి నిషేధం విధించింది. సెబి దర్యాప్తు ఆధారంగా ఈడీ అధికారులు రంగంలో దిగి ఫెమా నిబంధనల ఉల్లంఘన కింద బ్రైట్ కాం కంపెనీపై కేసు నమోదు చేసి దాడులు నిర్వహించారు.

# సిపిఎం సమర భేరి

≫తెలిపారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు.విద్యుత్తు భారాలతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారన్నారు.భారత్‌మాలపేరుతో జాతీయ రహదారులు నిర్మాణానికి ప్రభుత్వాలు లక్షలు ఏకరాలు సేకరించి వాటిని అధాని కంపెనీలకు కట్టబెట్టి రియల్ ఏస్టేట్ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారి శ్రీనివాసరావు తెలిపారు.

**వారం - వర్జ్యం**

27-8-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
ఏకాదశి సా.04-53; పూర్వాషాఢ రా.02-21
వర్జ్యం మ.12-31 ల 02-10
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

**వార్తాఫలం**

**మేషం:** వృత్తి వ్యాపారులకు లాభం. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**వృషభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**కర్కాటకం:** అకారణంగా ఆందోళన చెందుతారు. మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** రుణాలు తీరుస్తారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తారు.

**కన్య:** సామాన్య ధన లాభం. మానసిక ప్రశాంతత కరువవుతుంది.

**తుల:** ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం.

**వృశ్చికం:** సంయమనంతో వ్యవహరించడం మంచిది. వివాదాలకు దూరంగా ఉండండి.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మకరం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

**కుంభం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**మీనం:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా వ్యవహరించడం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



శిద్దా సుధీర్ కుమార్, శిద్దా రాఘవరావును గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

# శ్రీవారిసేవలో అంకితభావంతో పనిచేస్తా: శిద్దా సుధీర్ కుమార్

## సిఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** యువపారిశ్రామికవేత్త మాజీమంత్రి శిద్దా రాఘవరావు తనయుడు శిద్దా సుధీర్‌కుమార్ ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల తిరుమల దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. శనివారం ఉదయం నుండి అభిమానులు, నాయకులు శిద్దా సుధీర్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులు, శిద్దా సుధీర్ దంపతులు, శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీపద్మావతి, మన్యం సునీతలతో కలిసి కేట్‌కట్‌చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో శిద్దా రాఘవరావు మాట్లాడుతూ టిటిడి బోర్డు సభ్యులుగా శిద్దా సుధీర్‌కుమార్‌ను నియామకంపట్ల ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో సిఎం జగన్ పాలనలో అనేక విప్లనాత్మక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల అభిమానం పొందారన్నారు. పేద బడుగు, బలహీన వర్గాలు, మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక చేయూతను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం సాక్ష్యాత్తూ కలియుగ శ్రీవెంకటేశ్వరస్వామి వారిసేవకు మాకుమారుడు శిద్దా సుధీర్‌కమార్‌ను నియమించిన సిఎం జగనకు ఋణపడి ఉంటామన్నారు. ప్రజాదరణ కలిగిన నాయకుడు జగన్‌ను మరలా ముఖ్యమంత్రి అయితే మన రాష్ట్రం ఇంకా మరింత అభివృద్ధి చెందుతుందని శిద్దా తెలిపారు.

**నమ్మకాన్ని వమ్ముచేయను: శిద్దా సుధీర్‌కుమార్**

టిటిడి బోర్డు సభ్యులుగా తనను నియమించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు శిద్దా సుధీర్‌కుమార్ అన్నారు. తన తండ్రి శిద్దా రాఘవరావు, తమ కుటుంబంపై నమ్మకంతో తనకు టిటిడి బోర్డుసభ్యులుగా నియమించడానికి సహకరించిన శిద్దా రాఘవరావు, బాలినేని శ్రీనివాసరెడ్డి, రాష్ట్రస్థాయి వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులకు శిద్దా సుధీర్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా శ్రీవారిసేవలకు అంకితభావంతో పనిచేస్తూ సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తానని సుధీర్‌కుమార్ తెలిపారు. అనంతరం వైకాపా యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి శిద్దా నివాసానికి చేరుకుని సుధీర్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సుధీర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జ్యోతిగ్రానైట్ సిఓఓ ఎమ్‌శివరామ్, తాతాప్రసాద్, బాలశెట్టి నాగేశ్వరరావు, గ్రంధి కార్తీక్, గుమ్మడి సాయిబాబు, సిఐ రంగ నాథ్, డాక్టర్ రవి, డాక్టర్ చావలి ప్రసాద్, దేవకి వెంకటేశ్వర్లు, శిద్దా నాగేశ్వరరావు, శిద్దా ప్రసాద్, శిద్దా సాయిబాబు, జలదంకి కృష్ణారావు, కనమర్లపూడి హరిప్రసాద్, ఇతర నాయకులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా కాణిపాకం బ్రహ్మోత్సవాలు

## సెప్టెంబర్ 10న అద్దాలమండపం కుంభాభిషేకం, పాలకమండలి తీర్మానం



ఆలయ పాలకమండలి సమావేశంలో ప్రసంగిస్తున్న ఆలయ ఛైర్మన్, ఇఒలు

**కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త:** సత్య ప్రమణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో సెప్టెంబర్ 18 నుండి జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆలయ పాలకమండలి తీర్మానించినట్లు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. శనివారం పాలకమండలి ఛైర్మన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి సంభందించి పలు అంశాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవస్థానంలో సెప్టెంబర్ 18 నుండి 21 రోజుల పాటు జరుగనున్న స్వామివారి వార్షిక బ్రహోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలని పాలకమండలి నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం చేపట్టనున్న ఏర్పాట్ల పనులకు సంభందించి టెండర్లును పాలకమండలి ఖరారు చేసినట్లు తెలిపారు. దేవస్థానం, ఆలయ ఉభయదారుల సంయుక్త ఆధ్వర్యంలో 21 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని పాలకమండలి నిర్ణయించినట్లు ఛైర్మన్, ఈఓలు తెలిపారు. ముఖ్యంగా భక్తులు త్రాగునీరు, అన్నప్రసాదం వితరణ, స్వామివారి దర్శనం సులభతరం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇదిలా వుండగా ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రధాన ఆలయ ప్రాంగణంలో సుమారు కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న అద్దాలమండపంను సెప్టెంబర్ 10న కుంభాభిషేకం నిర్వహించాలని పాలకమండలి ఆమోదించినట్లు తెలిపారు. అదేరోజు ప్రధాన ఆలయం పరివార ఆలయాలైన శ్రీవరదరాజ స్వామి ఆలయం, శ్రీమణికంఠేశ్వరాలయాల వద్ద నూతనంగా నిర్మించిన ప్రత్యేక హోమగుండంలను ప్రారంభించాలని తీర్మానించినట్లు ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. దీనితో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 2న ప్రముఖ ప్రవచణ కర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే కాణిపాకం ఆలయం వద్ద కాణిపాకం క్షేత్రపాశస్థము, సంకటహర చతుర్థి వ్రత విశిష్టత గురించి ప్రవచాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# చంద్రబాబు సమక్షంలో పలువురు పార్టీలో చేరిక

**అమరావతి, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన నేత, వన్నెకుల క్షత్రియ రాష్ట్రనాయకుడు సిఆర్ రాజన్, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమాక్షంలో టిడిపిలో చేరారు..ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గానికి చెందిన వైఎ స్సార్సీ నాయకులు పలువురు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. రాజంపేట మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోలి వెంకట సుబ్బారెడ్డి, నియోజకవర్గానికి చెందిన 10 మంది నాయకులు పార్టీలో చేరారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి చెంగల్‌రాయుడు, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసులరరెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# టిటిడి పాలకమండలిలో కళంకితులకు పదవులా?

## రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి



**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పాలక మండలిలో కళంకితులకు పదవులు ఇచ్చారని,ఇది ఆలయ పవిత్రతకు దెబ్బతీసే చర్యలని భారతీయ జనతా పార్టీ(బిజెపి) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆరోపించారు. టిటిడి పాలకమండలి నియామకాలపై పురందేశ్వరి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది.ఢిల్లీ మద్యం స్కామ్‌లో శరత్ చంద్రారెడ్డి పాత్రదారిగా ఉన్నారన్నారు.ఎంసిఐ స్కామ్‌లో దోషిగా కేతన్‌దేశాయ్ దోషిగా తెలార న్నారు. వీరు ఇరువురిని టిటిడి బోర్డు సభ్యులుగా నియమించారన్నారు. తిరుమల పవిత్రతకు మచ్చ తీసుకుని వచ్చే ఈ విధానాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.ఇదంతా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాశస్త్యాన్ని దెబ్బతీయడం రాష్ట్ర ప్రభుత్వానికి నిత్యకృత్యం అయిందని ధ్వజమెత్తారు. వివిధారోపణలు ఎదుర్కొంటున్న వారికి పిలిచిమరీ పదవులు ఇచ్చినట్లు ఉందన్నారు.టిటిడి బోర్డు సభ్యుల నియామకం పట్ల భారతీయ జనతాపార్టీ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తోంది.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి తిరుమల శ్రీవారి సేవ కన్నా,తన సొంతవారి సేవ ప్రాధాన్యంగాఉందని బిజెపి నేతలు లంకా దినకర్ తదితరులు ఆరోపిస్తున్నారు. టిటిడి పాలకమండలి సభ్యుల నియామకాల్లో సామాజిక సమతుల్యత దెబ్బతిందన్నారు.పవిత్ర దేవస్థానంలో నేరస్తులకు అవకాశం కల్పించడం దారుణమన్నారు.

# రాజకీయాల్లో విజేతలకు,హుందాగా ఉండే వారి మాటలకే సమాజంలో గౌరవం: ఎంపి విజయసాయి



**విజయవాడ,ఆగస్టు 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాల్లో విజేతలకు,హుందాగా ఉండే వారి మాటలకే సమాజంలో గౌరవం ఉంటుందని వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు.ఓడిపోయిన వారు,ఒకప్పటి రౌడీ షెటర్లు,చిల్లరగాళ్లు వార్నింగ్ ఇస్తే వీధి కుక్కలు కుడా భయపడవన్నారు.సోషల్ మీడియా అనుసంధాన వేదిక ఎక్స్(ట్విటర్)లో ఆయన ట్వీట్ చేసారు.పరాజితులు, చిల్లర నేరగాళ్ల మాటలు అదే స్థాయిలో ఉంటాయన్నారు.వచ్చే ఎన్నికల్లో గ్యారంటీగా గెలుస్తామనే ధీమా తెలుగు దేశం పార్టీలో ఒకరికీ లేదన్నారు.వివిధ జాతీయ సర్వేలల్లో వైఎస్సార్సీ గెలుస్తుందనే వార్తలు జోరుగా వస్తున్నాయన్నారు.దీనిని తట్టుకోలేక ప్రభుత్వ ప్రతికూల మీడియాలు సొంత కథనాలు వండివారుస్తున్నాయన్నారు,ఏ జాతీయ సంస్థ సర్వే వచ్చినా అది ఫేక్,పెయిడ్ అంటూ ప్రతికూల మాధ్యమాలు ప్రచారం చేయడానికి పాట్లు పడుతు న్నాయన్నారు. విపక్షాలు వాటి అనుకూల మాధ్య మాలు పచ్చ పార్టీ గెలుస్తుందని చెబితేనే ఒరిజ నల్,లేకపోతే ఫేకా? అని ప్రశ్నించారు,అధికార పార్టీ విజయాన్ని విపక్షాలు అడ్డుకోలేవని విజయ సాయి మీడియా సమావేశాల్లో వ్యాఖ్యానిం చారు.లోకేష్ పాదయాత్రలో తిట్ల పురాణం సాగు తుందని, ఇందుకు టిడిపి గట్టి మూల్యమే చెల్లిం చాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేసారు. టిడిపి ఆ పార్టీని అనుసరించే పార్టీలో ఓటమి భయం పట్టుకున్నందునే ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.ప్రజలు సిఎం జగన్ పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు.

# రాజకీయ పునరావాస కేంద్రంగా టిటిడిని మార్చేశారు

## లిక్కర్ కేసు నిందితులు, భూబకాసురులు, అన్యమతస్థులు, గంజాయి స్మగర్లు బోర్డు సభ్యులుగా నియామకాలు!: వంగలపూడి అనిత



**అమరావతి, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అత్యంత పవిత్రమైందని, కానీ నేడు రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువుగా మారిందని తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. శనివారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. టిటిడి బోర్డులో అవినీతి పరులను, లిక్కర్ కేసు నిందితులను,. అక్రమార్కు లను, భూబకాసురులను, అన్యమతస్థులను, గంజాయి స్మగ్లర్లను నియమించారన్నారు. ఇలాంటి వాళ్లను కార్యవర్గంలో చేర్చుని తిరుమల పవిత్రను దెబ్బతీస్తున్నారని అన్నారు. భక్తులకు సరైన సౌక ర్యాలు కల్పించటంలో బోర్డు విఫలమవుతోందని అన్నారు. టిటిడి బోర్డు రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని అన్నారు. టిటిడి పవిత్రత, ఇతర సౌకర్యాల కల్పనపై జగన్‌మోహన్‌రెడ్డి ఏనాడూ దృష్టిపెట్టలేదన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి క్రిస్టియన్‌అని, అలాంటి వ్యక్తిని ఛైర్మన్‌గా చేశారన్నారు.. వాళ్ల అమ్మాయికి క్రిస్టియన్ పద్ధతిలో పెళ్లిచేశారనే టాక్ ఉన్నా. ఎలాంటి చలనం లేదన్నారు.. కొండను బొడిగుండు అని మాట్లాడిన చరిత్ర కరుణాకర్‌రెడ్డిది అన్నారు. టిటిడి బోర్డులో అనేకమంది జాతిరత్నా లను తీసుకున్నారన్నారు. ఇందులో ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అప్రూవర్‌గా మారిన శరత్‌చంద్రారెడ్డికి టిటిడి బోర్డు సభ్యత్వం ఇవ్వటం తిరుమల పవిత్రతను దెబ్బతీయటమే అన్నారు. విశ్వనాథ్‌రెడ్డి భారతీరెడ్డికి అనుచరుడు అని, ఇతను బెంగ ళూరులో జగన్‌రెడ్డి ప్యాలెస్‌కు, అవినీతికి కాపలాదారుడు అన్నారు. సామినేని ఉదయభాను అబ్బాయి గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డార న్నారు. మడకశిర ఎమ్మెల్యే కోల్డ్ స్టోరేజీని కబ్జా చేసిన కబ్జారాయుడు అని విమర్శించారు. 24 మంది జాతిరత్నాలే అన్నారు. ఎలాంటి పరిశీలన, చిత్తశుద్ధి లేకుండా బోర్డును ఏర్పాటు చేశారన్నారు. గతంలో టిడిపి పాలనలో టిటిడి పవిత్రతను కాపాడటం జరిగిందన్నారు. చిరుత దాడిలో చిన్నారి చనిపోతే, కర్రలు ఇస్తున్నారని, కర్రలకు పులులు, సింహాలు ఆగుతాయా? అని అనిత ప్రశ్నించారు.

# నిరుపేదకు సత్వరన్యాయం లక్ష్యంకావాలి: జస్టిస్ శేషసాయి



శనివారం నరసాపురం బార్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి ఎవి శేషసాయి

**నరసాపురం ఆగస్టు 26 ప్రభాతవార్త :** న్యాయ వ్యవస్థ అంటే కేవలం వివాదాలను పరిష్కరించడం మాత్రమే కాదని నిరుపేదకు సత్వరన్యాయాన్ని అందించడం కూడా ప్రధాన బాధ్యతగా భావించా లని తద్వారా న్యాయాన్ని నిలబెట్టాలని హైకోర్టు న్యాయమూర్తి ఎ.వి.శేషసాయి అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్యానాయుడు అధ్యక్షత వహించగా ప్రధానకార్యదర్శి ఆర్.జి.కె బాబ్జి స్వాగతం పలికారు. జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ నరసాపురం బార్ ద్వారా న్యాయ వాదులుగా ప్రాక్టీస్ చేసినవారు ఎంతోమంది ఉన్నత న్యాయస్థానానికి ఎదిగారని ఈ బార్‌లోవున్న మేధా వుల వల్లే ఇది జరిగిందన్నారు. ఎంతోమంది న్యాయ కోవిదులను నరసాపురం బార్ అందించిం దన్నారు. న్యాయవ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా అలవర్చుకుని మరింత వేగాన్ని పెంచా లని ఇప్పటికే చాలా వ్యవస్థలను న్యాయస్థానం కంప్యూటరీకరించిందన్నారు. జిల్లా న్యాయస్థానాల్లో పెండింగ్‌లోవున్న కేసులను పరిష్కరించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జస్టిస్ టి. మల్లిఖా ర్జునరావు మాట్లాడుతూ తనకు నరసాపురం కోర్టు గొప్ప మార్గదర్శకంగా మిగిల్చిందన్నారు. న్యాయ వ్యవస్థలో కేసుల సంఖ్యకన్నా నాణ్యతకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. పోర్టు పోలియో జడ్జి రావు రఘునందనరావు, జస్టిస్ రవి చీమలపాటి, జిల్లా జడ్జి సి. పురుషోత్తమ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా జస్టిస్ టి. మల్లిఖా ర్జునరావు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్స్ యామర్తి చంద్రశేఖర్, కలిగినీడి చిదంబరం, గ్రంధి సి.వి. కృష్ణలను ఘనంగాసత్కరించారు. వక్తలు మాట్లా డుతూ యామర్తి చంద్రశేఖర్, చిదంబరం నరసా పురం బార్ నుండి ఉన్నతస్థాయికి ఎదగడా నికి చేసిన కృషిని అభినందించారు. 10వ అదనపు జిల్లా జడ్జి పి. విజయదుర్గ, సీనియర్ సివిల్ జడ్జి వై. శ్రీనివాసరావు, జూనియర్ సివిల్‌జడ్జి కె. శ్రీని వాస్, సీనియర్ న్యాయవాదులు కానూరి స్వామి నాయుడు, దేవరంజిత్, నిడుమోలు జ్ఞానానంద్, అందే మణి,బళ్ళ శ్రీహరి తదితరులు మాట్లాడారు.

# టిటిడిలో సుధీర్‌కుఅవకాశంపై ఆర్యవైశ్యుల్లో ఆనందం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రముఖ పుణ్య క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు కుమా రుడు శిద్దా సుధీర్‌కుమార్‌ను నియమించడం పట్ల ఆర్యవైశ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు, ఆర్య వైశ్యసంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం నుండి రాష్ట్రం నలుమూలల నుండి ఒంగోలులోని శిద్దా నివాసం ఇంటికి ఆర్య వైశ్యులు వెల్లువలా వచ్చేసి శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్‌కుమార్‌లకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సుమారు 5వేలమంది ఆర్యవైశ్యులు రాష్ట్రవ్యాప్తంగా శిద్దా ఇంటికి వచ్చి పుష్పగుచ్చాలు, శాలువాలతో ఇరువురిని సత్కరించారు. టిటిడిలో శిద్దా సుధీర్ కుమార్‌ను బోర్డు మెంబర్‌గా నియమించడం పట్ల సంతోషం వ్యక్తంచేసిన ఆర్యవైశ్యసంఘ నేతలు మాట్లాడుతూ వైఎస్సార్సీ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు సముచితస్థానం కలిగించడం ఆనందంగా ఉంద న్నారు.

ఎన్నో ఏళ్లుగా టిటిడిలో ఆర్యవైశ్యులకు అవకాశం దక్కకపోవడంపై గతప్రభుత్వాలపై పెదవివిరుస్తూ వచ్చిన ఆర్యవైశ్యులు నేటి కాలానికి టిటిడిలో ఆర్యువైశ్యులకు అవకాశం కల్పించడంపై సియం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటుచేసి ఆర్యవైశ్యులలోని పేదలను ఆర్థికంగా ఎదుగుదలకు సహకరించిన వైకాపా ప్రభుత్వం..నేడు అన్ని విభాగాల్లో ఆర్యవైశ్యులకు సముచితస్థానం కల్పించారని సంతోషం వ్యక్తంచేశారు.

# వైఎస్సార్సీ ప్రభుత్వ అవినీతిపై సమరశంఖం

## టిడిపి రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ సమావేశంలో చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ సమా వేశం శనివారం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబు అధ్యక్షతన ఆయన నివాసంలో జరిగింది. ఈసందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, జగన్‌రెడ్డి అవినీతి తారాస్థాయికి చేరిందని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు.. జగన్ రెడ్డి అవినీతిని ప్రజల్లో మరింత విస్తృతంగా తీసు కెళ్లి ఎండగట్టాలని నిర్ణయించటం జరిగిందన్నారు.. కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ,జగన్‌రెడ్డి రాక్షస పాలనలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు.. ఈ సమావేశంలో టిడిపి నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ గురజాల మాల్యాద్రి, శాసన మండలి సభ్యులు పరుచూరి అశోక్‌బాబు, వేపాడ చిరంజీవిరావు, తెలుగుదేశం మానవ వనరుల విభాగం కోఆర్డినేటర్ బి.రామాంజనేయులు, తోపూరి గంగాధర్, అంకయ్య చౌదరి, ఎన్.విజయ్‌కుమార్, వీర వెంకట గురుమూర్తి, గాజుల ఆదెన్న.బి, పాల దుగు వినీల, అనలిస్టులు గుమ్మడి ప్రభాకర్, ఉన్నం నాగరాజు, పి.సంతోష్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# హిందూత్వంపై దాడిచేయిస్తున్న జగన్‌రెడ్డి

## టిటిడి బోర్డు సభ్యులుగా లిక్కర్ కేసు నిందితులు, హత్యకేసు నిందితుడి అనుచరులా?

### తక్షణమే కళంకిత బోర్డును రద్దుచేసి తిరుమల పవిత్రతను కాపాడాలి

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్





**అమరావతి, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో హిందూత్వంపై జగన్‌మోహన్‌రెడ్డి దాడి చేస్తున్నట్టుగా కనపడుతోందని, ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్ర తను మంటగలిపేలా సిఎం నిర్ణయాలు ఉన్నాయని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పేర్కొన్నారు.. తాజాగా నియమించ బడిన టిటిడి బోర్డు సభ్యుల్లో లిక్కర్‌కేసులో అరెస్టు అయి అప్రూవర్‌గా మారిన అరబిందో గ్రూప్ డైరెక్టర్ పెనక శరత్ చంద్రారెడ్డికి స్థానం కల్పించటం శ్రీవారి భక్తులను అవమానించటమే అన్నారు. తిరుమల పుణ్యక్షేత్రంలో కళంకితులకు స్థానం కల్పించటం అంటే హిందువుల మనోభావాలు, దేవస్థానం పవిత్రతను దెబ్బతీయటమే అవుతుంద న్నారు. అక్రమాస్తుల కేసులో 16 నెలలు జైల్లో ఉన్న ఏ2 విజయసాయిరెడ్డి అల్లుడు అన్న కావటమే శరత్‌చంద్రారెడ్డి అర్హతా? అని ప్రశ్నిం చారు. కడప ఎంపి వివేకానందరెరెడ్డి హత్యకేసులో నిందితుడైన అవినాష్‌రెడ్డి అనుచరుడు ఆర్.వెంకట సుబ్బారెడ్డికి టిటిడి బోర్డులో స్థానం కల్పించటం దుర్మార్గం కాదా? అని ప్రశ్నించారు. అదేవిధంగా తన అవినీతిని కప్పిపెట్టుకునేందుకు బెంగళూరులో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇల్లున్న యలహలంక ప్రాంత ఎమ్మెల్యేలకు టిటిడి బోర్డు సభ్యుడిగా నియమించారన్నారు.

టిటిడి అంటే పవిత్రతకు మారుపేరని, అలాంటి పవిత్ర సంస్థ పాలక మండలిలో సభ్యులుగా లిక్కర్ మాఫియా కేసుల్లో నిందితులు, హత్యకేసు నిందితుడి అనుచరులకు అవకాశం ఇవ్వటం మన దౌర్భాగ్యం అన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నపుడు టిటిడి అత్యున్నతంగా తీర్చిదిద్దగా, నేడు సిఎం దేవాలయ ప్రాశస్త్యాన్ని తగ్గించే రీతిలో వ్యవహరించటం క్షంతవ్యం కాదన్నారు. మంత్రి పదవులు లభించని వారికి టిటిడిను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారన్నారు.. తిరుమల అంటే కోట్లాది మంది హిందువులకు పవిత్ర ప్రాంత మని, శ్రీవారిని నిత్యం కోట్లాది మంది భక్తులు దర్శనం చేసుకుని తన్మ యత్వం పొందుతా రన్నారు.

అలాంటి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను పథకం ప్రకారం జగన్‌రెడ్డి దెబ్బతీస్తున్నారని అన్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు మెరైగన భద్రత కల్పించటంలో విఫల మయ్యారన్నారు. అనేక వివా దాస్పద నిర్ణయాలతో టిటిడి ప్రతిష్టను దిగజారు స్తున్నారని అన్నారు. తిరుమల కొండపై పదేపదే అద్దెలు పెంచటం ద్వారా శ్రీవారిని భక్తులకు దూరం చేస్తున్నా రన్నారు.. దేవుడి పట్ల, హిందూమతం పట్ల నమ్మకం లేని వ్యక్తి కరుణాకరరెడ్డికి టిటిడి ఛైర్మన్ పదవి అప్పగించా రన్నారు. అన్ని సాంప్రదాయా లను తుంగలో తొక్కి తన ఇష్టాను సారంగా జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని దుయ్య బట్టారు. పాలక మండలిలో 60శాతం పదవులు బిసి, ఎస్సీ, ఎస్టీ, సామాజిక వర్గాలకు కేటాయిస్తా మని చెప్పి మాట తప్పారన్నారు.

టిటిడి బోర్డులో ఐదోవంతు తన సొంత సామాజిక వర్గానికే ప్రాధా న్యత ఇవ్వటం రాష్ట్రంలో పాలనకు నిదర్శనమ న్నారు. టిటిడి బోర్డులో కళంకితులను, వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని తక్షణమే తొలగించి నూతన బోర్డును వేయాలన్నారు. భక్తుల మనో భావాలను గౌరవించటంతోపాటు తిరుమల పవిత్రతను, వెంకటేశ్వరస్వామి ఔన్నత్యాన్ని కాపాడాలని వర్లరామయ్య డిమాండ్ చేశారు.

# కరుణించవయ్యా బోళాశంకరా..



శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి ప్రత్యేకాభిషేక దృశ్యం

## ఎటు చూసినా భక్త జన సంద్రమే

**శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయం, పట్టణం శనివారం భక్తజనులతో కిట కిట లాడింది.భక్తులు కరుణించవయ్యా భోళాశంకరా అంటూ మొకరిల్లి మొక్కుకున్నారు. ఓ వైపు రాహుకేతుదోష నివారణ పూజలకు రద్దీ మరో వైపు స్వామి అమ్మవార్ల కరుణ కోసం తపన,ఆలయంలో వెలసిన శనీశ్వరుని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు శనివారం అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు అలంకారాలతో భక్తులు తన్మయత్వం చెందారు. పూజలతో పునీతమయ్యారు.ఆలయంలో స్వామి వారి దర్శనానంతరం అభయ వెంకటేశ్వరస్వామి వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నాడు. పక్కనే శనీశ్వరుడు తమ బాధలను మాపుటకు వెలసి ఆదుకుంటున్నాడు.

**అభయ వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలుకూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీ యంగా పెరిగింది.శనివారం ఓవైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధు లతో కళ కళ లాడింది.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓవైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆయన ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.ఆలయ ఇఓ కె వి సాగర్‌బాబు ఆదేశాలతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓలు లోకేష్ రెడ్డి, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం నాయుడు, హరి యాదవ్, నాగభూషణంలు పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది.

# చంద్రయాన్-3 ప్రయాణం... ఆద్యంతం అద్భుతం

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

చంద్రుడు..చందమామ.. జాబిల్లి.. వెన్నెల.. నెల రాజు..వెన్నెల రేడు..ఇవన్నీ ఒక్కరి పేర్లే.ఆ మాట కొస్తే సోమనాథ్ పేరులోనూ సోముడు అనే చంద్రుడు ఉన్నా డు. భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఈ సోమనాథుడు ఆ చంద్రుడిపై మన భారతీయ జెండా రెపరెపలాడించాడు. అగ్రరాజ్యాలకు సాధ్యంకాని అనితర సాధ్యమైన రికార్డు చంద్ర యాన్-3 ప్రయోగం వల్ల సాధ్యమైంది. ఇది ఒక్కరోజు శ్రమ కాదు.ఎన్నో వేలమంది శాస్త్రవేత్తలు, మరెన్నో వేలమంది శ్రమ జీవులు, ఇంకెన్నో సంస్థలు, పరిశ్రమలు ఇందుకు దోహదపడ్డా యి. అసలు రాకెట్ ప్రయోగమే నిర్వహించలేని స్థితి నుంచి ప్రపంచంలో కాకలుతీరిన అంతరిక్ష పరిశోధనా సంస్థలకు సాధ్యంకాని చంద్రుడి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3ని మన ఇస్రో శాస్త్రవేత్తలు ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఇస్రో ఛైర్మన్‌గా ఉన్న ఎస్.సోమనాథ్‌కి అపారమైన భక్తివిశ్వాసాలతో పాటు సంస్కృతం, వేదాలలోనూ పట్టుఉంది. అసలు వేదాల నుంచే ఖగోళశాస్త్రం ఆవిర్భవించిందని ఆయన అంటుంటారు.సంస్కృ తంలో మన సాంస్కృతిక వైభవం ఈనాటిది కాదని ఇటీవలే ఉజ్జయినిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన చెప్పారు. గణితం, వైద్యం, ఖగోళశాస్త్రం, ఆధ్యాత్మిక విద్య వంటివి సంస్కృతంలో రాసి ఉండటంతో వేదకాలం నుంచి మనది విజ్ఞాన సమాజమని అంతరిక్ష పరిశోధన సంస్థ అధ్యక్షుడు సోమనాథ్ గతంలో చెప్పారు. దీనికి తగ్గట్లే మన పురాణ ఇతిహాసాల్లో ఎంతో ప్రాధాన్యత ఉన్న కవులు కూడా ఇష్టపడి చరిత్రలు, పాటలు,పాఠాలు రాసే వైభవం కలిగిన చంద్రు డంటే అందరికీ ప్రేమే. ఒక విధంగా గ్రహాలన్నింటిలోనూ చల్లనివాడుగా, చక్కనివాడుగా ఆయనకు పేరుంది. అటువంటి చంద్రగ్రహం మనకు రాత్రిపూటకనిపిస్తుంది గాని,దగ్గరదూరం లో మాత్రంలేదు.ఈ నిజం సామాన్య జనానికి తెలియకపోవ చ్చుగాని ఖగోళ శాస్త్రవేత్తలకు బాగా తెలుసు. అదిగదిగో చంద మామ అంటూ చంటిబిడ్డలకు చూపించినప్పుడు అది అందు తుందనే నమ్ముతారు. అయితే ఏకంగా మూడు లక్షల 84 వేల కిలోమీటర్ల దూరంలో మనకు చందమామ ఉన్నాడు. ఈ చంద్రగ్రహంపై ఎంతోమంది పరిశోధనలు చేసినప్పటికీ స్పష్టంగా కనిపించే చంద్రుడి కన్నా ఆ వెనుక కనిపించకుండా ఉండే చంద్రుడిపై ఇప్పటికి ఏ ఒక్క దేశమూ పరిశోధన చేయలేదు. ఆ ప్రదేశాన్నే ప్రస్తుతం మన భారతదేశ శాస్త్రవే త్తలు ఎంచుకున్నారు. ఒకటికి రెండు ప్రయాణాలు అంతంత మాత్రమే సాగినప్పటికీ ప్రస్తుతం చంద్రయాన్-3 ప్రయోగం గురితప్పకుండా చంద్రుడి చీకటి ప్రాంతంలో ఉన్న దక్షిణ ధ్రువం చేరుకుంది. అప్పటికి అక్కడ సూర్యోదయం వచ్చిన తర్వాత మన చంద్రయాన్-3 అత్యంత క్షేమంగా, భద్రంగా,





నిదానంగా చంద్రునిపై దిగింది. అయితే ఈ ప్రయాణం మధ్య లో జరిగిన పరిశోధనలు ఆషామాషీకాదు.ప్రపంచ శాస్త్రవేత్తల దృష్టి మనవైపే ఉంది. 140 కోట్ల భారతీయులు ఈ ప్రయో గం విజయవంతం కావాలని ఎదురు చూశారు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 41 రోజులు చంద్రయాన్-3 ప్రయా ణించింది. జూలై 14న భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి మధ్యాహ్నం 2.15 గంటలకు ఎల్‌విఎం3 ఎం4 అనే అతిపెద్ద బాహుబలి రాకెట్ ద్వారా చంద్రయాన్-3 అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యకు చేరింది. భూమికి దగ్గరగా 170 కిలోమీటర్లు,భూమికి దూరంగా 36వేల 500కిలోమీటర్ల నిర్దేశిత దీర్ఘవృత్తాకార కక్ష్యలో మన రాకెట్ చంద్రయాన్-3ని విడిచిపెట్టింది.ఆ తర్వాత శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి 5 సార్లు ఈ ఉపగ్రహాన్ని భూకక్ష్యకుదూరంగా రైజింగ్ ఆపరేషన్ల తో ప్రయాణింపచేశారు.బెంగళూరు వద్దనున్న ఇస్రో టెలిమెట్రి ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్, బైలాలులో ఉన్న ఇండి యన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్, బెంగళూరు ప్రధాన కార్యాలయం వద్ద మిషన్ ఆపరేటర్ కాంప్లెక్స్‌ల నుంచి శాస్త్రవేత్తలు ఎప్పటి కప్పుడు చంద్రయాన్-3ని నియంత్రిస్తూ గమ్యస్థానం వైపునడి పించారు.ఐదుసార్లు భూకక్ష్యకుదూరంగా నడిచినచంద్రయాన్-3 అనంతరం చంద్రకక్ష్యలో ప్రవేశించింది. అక్కడ చంద్రుడికి దగ్గరకావడానికి మరో ఐదుసార్లు శాస్త్రవేత్తలు ఈచంద్రయాన్-3ని దగ్గర దగ్గరగా వెళ్లేందుకు భూ కేంద్రాల నుంచి రైజింగ్ ఆపరేషన్లు చేపట్టారు. ఈ పదిసార్లు ఏమాత్రం ఇబ్బంది లేకుండా చంద్ర యాన్-3ని తమ ఆధీనంలోనే ఉం చుకొని శాస్త్రవేత్తలు 3లక్షల84 వేల కిలోమీటర్ల దూరాన్ని నడిపించా రు. అనంతరం చంద్రయాన్-3 ఉపగ్రహంలో ఉన్న ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విక్రమ్ ల్యాండర్ వేరుపడింది. శాస్త్రవేత్తలు ముందు గానే నిర్ధారించినట్లు ప్రొపల్షన్ మాడ్యూల్ చంద్రునికి చుట్టూ 100 కిలోమీటర్ల దూరంలో పరిభ్రమిస్తుం టే విడిపోయిన విక్రమ్ ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువంవైపుక్రమేణా దూసుకెళ్లింది.ఈ పరిశోధన ఇలాజరుగుతుంటే,ఎప్పుడో నాలు గేళ్ల క్రితం మన శాస్త్రవేత్తలు ప్రయోగించిన చంద్రయాన్-2 లోని ఆర్బిటర్ చంద్ర కక్ష్యలో తిరుగుతూ ఈ విక్రమ్ ల్యాండ ర్‌ను ఆహ్వానించింది. శాస్త్రవేత్తలు సైతం ఈ రెండింటినీ అను సంధానం చేశారు.ఈ నెల 23న సాయంత్రం అత్యంత సంక్లి ష్టమైన ప్రక్రియలో విక్రమ్ ల్యాండర్ భారత శాస్త్రవేత్తల కల లను నిజం చేస్తూ వారి పనితీరుకు నిదర్శనంగా సాఫ్ట్ ల్యాం డింగ్ అయ్యింది. అంటే చంద్రుని దక్షిణ ధ్రువంపై ఎటువంటి ఒడిదుడుకులు లేని ప్రదేశాన్ని తనకు తానుగా ఎంచుకొని కుదుపులు లేకుండా మెల్లిగా తన వేగాన్నినియంత్రించుకుంటూ 6.04 గంటలకు దిగినట్లు సమాచారం భూకేంద్రాలకు అం దింది. ఆ క్షణం భారతావని మురిసిపోయింది. ఇటీవల మన దేశానికి సంబంధించిన అత్యంత గుర్తుంచుకోదగిన క్షణాలు ఇవి. ఈ ప్రయోగాన్ని ఎక్కడో దక్షిణాఫ్రికా పర్యటన నుంచి వీక్షించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ శాస్త్రవేత్తలకు అభి నందనలు చెప్పడం కాకుండా మన భారతదేశం గర్వించద గిన రోజుగా ప్రకటించారు. భారత ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము నుంచి ప్లేక్లాస్ చదివే చిన్నారులు కూడా ఆ రోజు ఈ దృశ్యాలను ప్రసార మాధ్యమాలద్వారా వీక్షించారు.ఎంతోమంది మేధావులు, రాజ్యాంగ నిపుణులు, రాజకీయ ప్రముఖులు,సినీ సెలబ్రిటీలు, ప్రముఖ క్రీడాకా రులు ఇలా అందరూ శాస్త్రవేత్తలకు జేజేలు పలికారు. ఈ క్షణాన గూగుల్‌లో ఈ దృశ్యాలను ఏకంగా 77 లక్షల మంది వీక్షించారంటే చంద్రయాన్-3పై ఆసక్తిఎంత ఎక్కు వగా ఉందో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. జాతీయ, అంతర్జాతీయ మీడియా చంద్రయాన్-3 ప్రయోగంపై విస్తృత ప్రచారం కల్పిం చాయి. అగ్రరాజ్యాలు, పొరుగు దేశాలు అనే తేడాలేకుండా ఇస్రోను అభినందించాయి. నాసా, ఈసా వంటి కొమ్ములు తిరిగిన అంతరిక్ష పరిశోధనా సంస్థల శాస్త్రవేత్తలు కూడా ఇకనుంచి ఇస్రోతో కలిసి అంతరిక్ష పరిశోధన చేసేం దుకు కరచాలనం చేస్తున్నాయి. చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాం డింగ్ కాకముందు రష్యా కొంచెం దుందుడుకు ప్రదర్శించింది. మన చంద్రయాన్-3ని ప్రయోగించిన తర్వాత రష్యా వారు లూనా-25ను అదే దక్షిణ ధ్రువంపైకి ప్రయోగించాలని తల పోశారు. రష్యాస్పేస్ ఏజన్సీ రాస్ కాస్మోస్ రెండురోజుల ముందే చంద్రయాన్ కన్నా ముందు దక్షిణధ్రువంపై తమ లూనా-25 ను దింపి ప్రపంచ రికార్డు తన్నుకుపోవాల ని భావించారు. అయితే వారు అనుకున్న దానికన్నా ముందు ఆగస్టు19నే ఆ ఉప గ్రహం కాస్తావిఫలం చెందింది. ఇక బ్రిటన్ పత్రికలు కొన్నిచంద్రయాన్-3 ప్రయోగంపై గతంలో అక్కసు వెళ్లగక్కి ఉన్నాయి. ఇప్పుడు మన మీడియా కూడా వారికి ధీటైన సమాధానమిచ్చింది. పొరుగు దేశాలు పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు మాత్రం చంద్రయాన్-3ని విజయవం తంగా ప్రయోగించిన శాస్త్రవేత్తలను అభినందించారు. ముఖ్యం గా పాకిస్థాన్ పత్రికలు కొన్ని పతాక శీర్షికల్లో చంద్రయాన్ గురించి వార్తలు రాశాయి. దక్షిణాఫ్రికాలో పర్యటిస్తున్న ఈ విజయం తర్వాత అక్కడ అభినందనల జల్లులుకురిశాయి. ప్రయోగం మరునాడు అక్కడి పత్రికలలో ప్రధానంగా వచ్చిన వార్తలను మోడీచదువుతున్నట్లు ఫొటోలతో కథనాలు వచ్చా యి. ఇక అమెరికాకు చెందిన న్యూయార్క్ టైమ్స్, బ్రిటన్ దేశానికి చెందిన బీబీసీ లు చంద్రయాన్-3కి జయహో అన్నాయి. గూగుల్ ఈ విజయా న్ని ప్రత్యేకంగా గుర్తించింది. ఇన్ని అభినందనల తర్వాత సొంత ప్రదేశాలకు తరలి వస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలను అక్కడ పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా పూలజల్లులతో ఘనస్వాగతాలు పలుకుతున్నారు.●

రెండు తెలుగు రాష్ట్రాలకు చెందినఇస్రో శాస్త్రవేత్తలు ప్రస్తుతం ఎన్నడూ లేని గౌరవాన్ని పొందారు. ప్రధాని నరేంద్రమోడీ ఇస్రో శాస్త్రవేత్తలను నేరుగా అభినందించారు. ఇంతా జరిగిన తర్వాత విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లు ఏమి చేయబోతున్నాయన్న ప్రశ్నలకు ఈ నాలుగు రోజుల్లోనే ధీటైన జవా బు వచ్చింది. మొత్తం 14రోజులపాటు ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై తిరుగుతూ విక్రమ్ ల్యాండర్‌కు విలువైనసమాచారం అంది స్తుంది.అది భూ కేంద్రాలలోని ఇస్రో శాస్త్రవేత్త లకు చేరవేస్తుంది.విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై దిగిన తర్వాత నాలుగు గంటల వ్యవధిలోఆరు చక్రాలతో కూడిన 26 కిలోల బరువు ఉన్న ప్రజ్ఞాన్ రోవర్ భద్రంగా దిగి రెండురోజుల్లోనే తన పనితీరు ప్రదర్శించింది. ఇప్పటికి ఇస్రోకు ఫొటోలు, వీడియోలు అందుతూనే ఉన్నాయి. సూర్యుడు ఉన్నప్పుడు సౌరశక్తిని గ్రహించి విద్యుత్‌గా మార్చుకొని రోవర్ పనిచేస్తుంది. ఒకవేళ అది మరింత జీవంనిండి 14రోజుల కన్నా ఎక్కు వగా పనిచేసినా మనకు బోనస్ కిందే లెక్క. అయితే రోవర్ నేరుగా భూకేంద్రా లకు ఏసమాచారమూ అందించలేదు. రోవర్ నుంచి ల్యాండర్‌కి సమాచారం అందాల్సి ఉంది. ఈ కారణంగారోవర్ పనితీరు ముగిసిపోయినా, ల్యాండర్ పనితీరు ముగిసిపోయినా ఇవి 14 రోజులు మాత్రమే పని చేస్తాయి. ప్రొపల్షన్ మాడ్యూల్‌లో ఎక్కువ ఇంధనం ఉన్న కార ణంగా అది చంద్ర కక్ష్యలో సక్రమంగా పని చేస్తుండటంతో ఎక్కువరోజులు పని చేసే అవకాశం ఉంది. నాలుగేళ్లుగా చంద్రయాన్-2 లోని ఆర్బిటర్ పనితీరే దీనికి నిదర్శనం. ఈ చంద్రయాన్-3 ప్రయోగానికి, ఇతర అంతరిక్ష పరిశోధన సంస్థలు చేపట్టే ప్రయోగాలకు ఖర్చు విషయంలో ఎంతోతేడా ఉండటంతో ప్రపంచం లో అంతరిక్ష కేంద్రాలులేని దేశాలు మన ఇస్రో వైపు దృష్టిపెట్టాయి. కేవలం రూ.615 కోట్లతో ఈ ప్రపంచ రికార్డు చంద్రయాన్-3ని ప్రయో గించిన ఇస్రో శాస్త్రవేత్తలను పేరుపేరునా దేశ ప్రజలు అభినందిస్తున్నారు.

# ఎత్తులు..పైఎత్తులు

విశ్లేషణ

మధ్యప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలు సమీపిస్తున్న మధ్యప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలు చాలా ఆసక్తి కరంగా మారుతున్నాయి. బిజెపికి కంచుకోటలా ఉన్న రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్ ఒకటి. అయితే కర్ణాటక రాజ కీయాల ప్రభావం ఇక్కడ కూడా కని పిస్తున్నదా? అనే సందేహం కలుగు తోంది. దాదాపు 18 సంవత్సరాలు గా ఇక్కడ అధికారంలో ఉన్న బిజెపి మరో మూడు నెలల్లో జరిగే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడానికి యథాశక్తి ప్రయత్ని స్తుండగా, కర్ణాటక తరహాలో రాష్ట్రాన్ని చేజిక్కించుకో వాలని కాంగ్రెస్ భావిస్తోంది. శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వానికి ప్రజలు మంచి మార్కులు వేస్తున్నారు గనుకనే ఆయన 16 సంవత్సరాలుగా సిఎం పదవిలో కొనసాగుతున్నారనీ, ఆయన అమలు చేస్తున్న సంక్షే మ పథకాలే తిరిగి పార్టీకి అధికారం అప్పగిస్తాయనీ బిజెపి విశ్వసిస్తుండగా, చౌహాన్ ప్రభుత్వం 225 కుంభకోణాలలో చిక్కుకొన్నదనీ, ఈసారి ఆ పార్టీని ఎవరూ గట్టెక్కించలేరనీ కాంగ్రెస్ భావిస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడైన కమల్‌నాథ్ కొద్ది రోజులుగా చౌహాన్‌కు వ్యతిరేకంగా కరపత్రాలు ఇంటింటికి పంపి ణీచేస్తూ ఇక చౌహాన్ పనిఅయిపోయినట్లేనని ప్రచారం చేస్తున్నారు.గతవారం బిజెపి 39 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసినప్పటి నుంచి కాంగ్రెస్ వ్యతిరేక పోరు కూడా మరింత అధికమైంది. ప్రస్తుతం మధ్యప్రదేశ్‌పైనే దృష్టినంతా కేంద్రీకరించిన అమిత్‌షా ప్రతివారం రాష్ట్రానికివస్తూ బిజెపి ఇమేజ్‌ను పెంచడా నికి ప్రయత్నిస్తున్నా, పార్టీలో మొదలైన‘అసమ్మతి’ చివరికి ఎటువంటి ఫలితాలనిస్తుందోనని పార్టీ కార్య కర్తల్లో ఆందోళన కలిగిస్తోంది. మధ్యప్రదేశ్ 1956లో ప్రత్యేక రాష్ట్రంగాఏర్పడిన తర్వాత మధ్యలో ఓ అయి దారు సంవత్సరాలు మినహా 2003 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే ఉంది. కాంగ్రెస్ కంచుకోటల్లో ఒకటిగా అప్పట్లో మధ్యప్రదేశ్ పేరు తెచ్చుకొంది. ఆ తర్వాత బిజెపి అధికారంలోకి వచ్చి 18 సంవత్సరా లుగా నిరాఘాటంగా అధికారం చెలాయిస్తోంది. చౌహాన్ నాయకత్వంలో మధ్యప్రదేశ్ చాలా అభివృద్ధి చెందిందనే పేరు కూడా వచ్చింది. అయితే రానురాను పార్టీలో అంతఃకలహాలు బాగా పెరిగిపోవడం ఇప్పుడు అందరిలో కలవరం పెంచుతోంది.రాష్ట్రంలో పేదరికం గత ఐదు సంవత్సరాలలో గణనీయంగా తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నా, అవినీతి, బంధుప్రీతి బిజెపి నాయకులలో బాగా పెరిగిందని ప్రతిపక్షం ఆరోపిస్తోం ది. పదిరోజుల క్రితం అమిత్‌షా ఒకసారి వచ్చి తమ పార్టీ 18యేళ్ల పాలనకు సంబంధించిన ‘ఒక రిపోర్ట్ కార్డు’ కూడా విడుదల చేశారు.అయితే కార్డులో పేర్కొ న్న విషయాలన్ని చాలా తప్పులనీ, బిజెపి ఎమ్మెల్యే లందరు అవినీతిలో



శివరాజ్‌సింగ్ చౌహాన్

ఆరితేరారనీ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. తాజాగా విడుదల చేసిన అభ్య ర్థుల జాబితాలో నేతల కొడుకులు, కూతుళ్లు, అల్లుళ్ల పేర్లు నిండిపో యాయనీ, వారివల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్ర యోజనం ఉండదనీ కాంగ్రెస్ పేర్కొంటోంది. ఈ ఆరోపణలకు చౌహాన్ నేరుగా సమాధానం చెప్పకుండా, తనదైన రీతిలో రాజకీయం కొనసాగిస్తున్నట్లు కనిపిస్తుంది. ఎన్నికల ముందు జిల్లాల విభజనను ఆయన ప్రతిపాదించడం కూడా ఆ వ్యూహంలో భాగమే అనిచెప్పాలి. కాంగ్రెస్ బలంగా ఉన్న ఛింద్వారా, మరికొన్ని జిల్లాలను విభ జించి, తద్వారా అక్కడకూడా బిజెపి బలం పెంచుకో వాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లుగా కనిపిస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్ బలంగా ఉన్న ఛింద్వారాను రెండు ముక్కలు చేస్తే కాంగ్రెస్‌ను బలహీనపరచవచ్చన్నది ఆ వ్యూహంలో భాగమే. రాష్ట్రంలోని పెద్ద జిల్లాలో ఒక టైన ఛింద్వారా నుంచి పంధుర్నా ప్రాంతాన్నివిడగొట్టి ప్రత్యేకజిల్లా చేస్తే అక్కడ తేలికగా పాగా వేయచ్చన్నది బిజెపి వ్యూహం. దానితోపాటు మరికొన్ని జిల్లాలను కూడా విభజించి కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది.ఒక వర్గం ఓటర్లను ఆకర్షించడానికి ‘హను మాన్ లోక్ టెంపుల్’ నిర్మాణం కూడా చేపట్టింది. ఈ నిర్మాణం వెనుక కూడా అవినీతి అధికంగా ఉన్నదనీ, సొంత పార్టీ ప్రయోజనం కోసం చౌహాన్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వృధా చేస్తున్నదనీ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇలా ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయం వేడెక్కుతుండగా,మంత్రివర్గ విస్తరణ జరు పుతామంటూ రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి చేసిన మరో ప్రకటన కూడా విపక్షం దాడిని పెంచు తోంది. మూడు నెలల వ్యవధిలో ఎన్నికలు ఉండగా, ఇప్పుడు కేబినెట్ విస్తరణ దేనికని విపక్షం ప్రశ్నిస్తోం ది. గత మంగళవారం (22, ఆగస్టు) చౌహాన్ గవ ర్నర్ మంగుభాయ్ సి పటేల్‌ను కలుసుకొని కేబినెట్ విస్తరణ ఆలోచన చెప్పగానే ఆయన అనుమతి ఇచ్చే యడం కూడా ప్రస్తుతం వివాదాస్పదమవుతోంది. ముగ్గురు మాజీ మంత్రులు రాజేంద్రశుక్లా, గౌరీశంకర్ బిసేన్, జలమ్‌సింగ్ పటేల్‌ను తిరిగి కేబినెట్‌లోకి తీసుకొంటానని చౌహాన్ ప్రకటించడం వెనుక పెద్ద వ్యూహమే కనిపిస్తోంది.రేవాజిల్లా నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన శుక్లాకు ఒక వర్గం ప్రజలలో బాగా పట్టు ఉన్నందున ఆయనను తిరిగి కేబినెట్‌లోకి తీసుకొంటే ఓట్లు పెరుగుతాయని భావించడం వల్లనే చౌహాన్ ఈ ఆలోచన చేశారని పార్టీవర్గాలు అంటున్నా యి. రాష్ట్ర ఓటర్లలో దాదాపు 50శాతం ఉన్న ఒబిసి ఓటర్లను ఆకర్షించడం కోసం జలమ్‌సింగ్ పటేల్‌ను తీసుకోవాలనుకుంటున్నారనీ,ఏదిఏమైనా గెలుపేలక్ష్యం గా చౌహాన్ పాచికలు కదుపుతున్నారనీచెబుతున్నారు. అయితే చౌహాన్ వ్యూహాలను ఎదుర్కొనడానికికాంగ్రెస్ 225 ఆరోపణల చిట్టా బయటకు తీసింది. చౌహాన్, కమల్‌నాథ్‌లు ఇద్దరూ సమఉజ్జీలు కావడంతో ఈసారి ఎన్నికల పోరు మరింత ఆసక్తికరంగా మారుతోంది. దేశంలో తిరిగిపెరుగుతున్న ఆదరణ తమకుఅనుకూల ఫలితాలిస్తుందని కాంగ్రెస్ భావిస్తుండగా,తమ18యేళ్ల సమర్థపాలన మరోఅవకాశం తప్పక ఇస్తుందని బిజెపి భావిస్తోంది.ఎవరి ఆశలు నెరవేరుతాయో చూడాలి.●


# ప్రమాదమా...ప్రతీకారమా..?

విశ్లేషణ

రష్యా

**గన్ని మోహన్**

ఉక్రెయిన్‌పై సైనికచర్య కోసం రష్యా అధ్యక్షుడు పుతిన్‌ప్రయోగించిన ప్రైవేటు సైన్యం అధిపతి మరణం ఒక మిస్టరీగా మారుతోంది. వాగ్నర్ చీఫ్ మరణం ప్రమాదమా లేక ప్రతీకారమా అన్న అనుమానాలు పెరిగిపోతున్నా యి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అంతరంగికుల్లో ఒకరుగా ఉన్న యెవ్ గిని ప్రిగోజిన్ వాగ్నార్ అనే ప్రైవేటు సైన్యాన్ని స్థాపించాడు. అధ్యక్షుడు పుతి న్‌కుఅత్యంత అంతరంగికుల్లో ఒకడుగా మెలి గాడు. ఇపుడు ఉక్రెయిన్ యుద్ధంలో వాగ్నార్ ప్రైవేటు సైన్యమే ఆధిపత్యంతో పోరాడింది. అటువంటిది తమకు ఆయుధాలు లేవని,స్థావరాలకు ఆయుధ సామాగ్రి సరఫరా కొరతఉందని చెపుతూ ఏమనుకు న్నాడో ఏమోకాని వాగ్నార్ అధిపతి ప్రిగోజిన్ ఏకంగా రష్యాపైనే తిరుగుబాటును ప్రకటించి క్రెమ్లిన్‌వైపు తన సేనలను నడిపించడంతో రష్యా ఒక్కసారిగా ఉలిక్కి పడింది. రష్యాలోని రక్షణరంగ స్థావరాలను స్వాధీనం చేసుకునే దిశగా వెళ్లిన వాగ్నార్‌చీఫ్‌పై దేశద్రోహం, రకరకాల చట్టాలను ప్రయోగిస్తామని బెదిరించినా ఎక్కడా వెరవని ప్రిగోజిన్ చివరకు బెలారస్ అధ్య క్షుడు లుకాషెంకో మధ్యవర్తిత్వంతో మెత్తబడిన అంశం కూడా తెలిసిందే. అలాంటి ప్రిగోజిన్ ఒక్కసారిగా విమానప్రమాదంలో చనిపోయినట్లు ధృవీకరించడం ఎవ్వరికీ అంతుబట్టడంలేదు. ఇపుడు ప్రిగోఝిన్‌తో పాటు వాగ్నార్ అదనపు దళపతి దిమిత్రి ఉత్కిన్ కూడా మృతిచెందాడు. ఎంబ్రాయిర్ జెట్ కేవలం 13 మందికి మాత్రమే ఆస్కారం ఉంది. వాగ్నార్ చీఫ్‌లు ఇద్దరితోపాటు పదిమంది ప్రయాణీకులు ఉన్నారు. మొత్తం క్రూ సిబ్బందితోసహా ఎవ్వరూ మిగలలేదు. మంటల్లో సజీవదహనం అయ్యారు. 30 సెకన్లముం దు వరకూ కూడా విమానంలో ఎలాంటి సమస్య లేన్నట్లు సంకేతాలు కూడా వెలువడ్డాయి. అలాంటిది ఒక్కసారిగా పొగలు కక్కుతూ ఏడువేల అడుగుల ఎత్తునుంచి ఒక్కసారిగా కుప్పకూలడంలో ఏదైనా విద్రోహచర్య ఉందా. లేక పుతిన్ రహస్య ఆపరేషన్ ఏదైనా ఉందా అన్నది ఇపుడు అనుమానాలకు తావి స్తోంది. ప్రిగోజిన్ ప్రయాణించిన విమానం ఎగ్జిక్యూటివ్ జెట్.సాయంత్రం 6.11 గంటలసమయం లో ఎంబ్రాయిర్ లెగసీ 600నుంచి ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌కు ట్రాన్స్ మిటింగ్ పొజిషన్ డేటా నిలిచి పోయింది. జెట్‌నుంచి మరో తొమ్మిది నిమిషాలపాటు ఇతర సమాచారం బదలీఅయింది. 28వేల అడుగుల ఎత్తులో ఉన్నపుడు రాడార్‌కు సంకేతాలు వచ్చాయి. అక్కడినుంచి హఠాత్తుగా విమానం 28వేల అడుగుల ఎత్తులోనుంచి 8వేల అడుగుల ఎత్తుకు దిగివచ్చింది. ఆ తర్వాత కొద్దిసెకన్లకే కుప్పకూలి మంటల్లో దగ్ధం అయిపోయింది. ఈ విమా



ప్రిగోజిన్


నం మాస్కోనుంచిసెయింట్ పీటర్స్ బర్గ్ వెళుతున్నది. ప్రమాదం జరిగిన సమయం లో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఎక్కడ ఉన్నారనే అంశంపైనే ప్రపంచదేశాలు ఆరాతీస్తున్నా యి.బ్రిక్స్ సదస్సులోఆయన వర్చువల్‌గా ప్రసంగించాడు. రెండో ప్రపంచ యుద్ధంలోని కుర్స్క్ పోరాటం 80వ వార్షికోత్సవంలో పాల్గొన్నట్లు నిఘా సంస్థలు చెపుతున్నాయి. రష్యా అధ్యక్షుడిపైనే తిరుగుబాటును ప్రకటించిన ప్రిగోజిన్ విమానప్రమా దంలో మరణించాడంటే అగ్రరాజ్యాలకు నమ్మశక్యంగా లేదు.సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మాట్లా డుతూ ఇదేమీ ఆశ్చర్యంకాదని పుతిన్‌హస్తం ఉందనేలా పరోక్ష వ్యాఖ్యలుచేసారు. గతంలో కూడా ప్రిగోజిన్ తాను తినేఆహారం కూడా పరీక్షించుకోవాల్సి ఉంటుం దని,అతనికి ప్రాణహాని తప్పదని, పుతిన్ అంత తొం దరగా శత్రువులను వదిలిపెట్టదని వ్యాఖ్యలుచేసారు. ఉక్రెయిన్‌పై రష్యా జరుపుతున్న సైనిక చర్యలో రష్యా రక్షణరంగ దళాలకంటే వాగ్నార్ సైన్యమే కీలకంగా పనిచేసింది. ఉక్రెయిన్‌కోసమే వాగ్నార్ మాజీ ఖైదీలు, రక్షణరంగంలో పనిచేసిన మాజీలు, సైన్యంలో పని చేసిన అనుభవం ఉన్న ఉద్దండులందరినీ ఏకబిగిన తనసేనలుగా చేర్చుకుని ఉక్రెయిన్‌పై దండయాత్రలో కీలకంగా వ్యవహరించాడు.కేవలం తమను నిర్వీర్యం చేసేందుకే రష్యారక్షణమంత్రి సెర్గేయి షోయిగు,రష్యా సైనికచీఫ్‌లు కుట్రలు చేస్తున్నారని, అందువల్ల రక్షణ రంగ స్థావరాలు ముందు తాముస్వాధీనం చేసుకుంటా మని మరీ ప్రకటించాడు. ఒక్కసారిగా పుతిన్‌కు మతి పోయినంతపని అయింది.అంతేకాకుండా అప్పటికప్పు డు ఆయన్ను భద్రతాధికారులు తమ వలయంనుంచి రక్షించుకుంటూ రహస్య స్థావరాలకు తరలించేసారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో ప్రిగోజిన్ సర్దుకున్న సంగతి తెలిసిందే. రష్యా రక్షణరంగపరంగా మద్దతిచ్చే అన్నిదేశాలకు సైతం వాగ్నార్‌సైన్యం తన సేవలందిం చింది. అత్యంత కఠినమైన కార్యాచరణ అమలుచేయ డంలో ప్రిగోజిన్ నేర్పరి. అందువల్లనే పుతిన్ అతడినే ఎక్కువ విశ్వసించేవాడు. కేసులన్నీ ఎత్తివేసి తదుపరి సైనిక కాంట్రాక్టులు కూడా ఇస్తామని చెప్పి తనవైపు నకు తిప్పుకున్న వాగ్నార్‌చీఫ్ ఒక్కసారిగా ఎగ్జిక్యూటి వ్‌జెట్ కుప్పకూలిన కారణంగా చనిపోయాడంటే ప్రపంచ దేశాలు ముఖ్యంగా అమెరికా,బ్రిటన్, ఫ్రాన్స్ లాంటి దేశాలు నమ్మడంలేదు. కచ్చితంగా అదృశ్య హస్తం ఉండి ఉంటుందన్న అనుమానాలు పెరిగిపోతు న్నాయి.విద్రోహచర్యలా? పుతిన్‌పై తిరుగుబాటును ప్రకటించినందుకు ప్రిగోజిన్ చెల్లించిన మూల్యమా? అదే అయితే ప్రయాణీకులేం చేశారు? వారిని మట్టు బెట్టాల్సిన అవసరం ఎందుకుంటుంది? అన్న ప్రశ్నలు వస్తున్నాయి. కానీ వాగ్నార్ దళపతితోపాటు రెండో కమాండ్‌ఇన్ చీఫ్‌గా వ్యవహరించిన దళపతి కూడా ఈ ప్రమాదంలో చనిపోవడం ఇపుడు పాశ్చాత్య దేశాల అనుమానాలను బలపరుస్తోంది. ఈప్రశ్నలన్నింటికీ రష్యా స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. విమానం కుప్పకూలడానికి తెరవెనుక అదృశ్య శక్తుల ప్రమేయం ఉందా అన్నదానిపైనే ఇపుడుపుతిన్, అటు రక్షణమంత్రి షోయిగు సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో కచ్చితంగా ప్రతీకార చర్యల కిందకే వస్తుందనడంలో సందేహంలేదు. ●

# చట్టసభల్లో ప్రవేశానికి బిసిలు అర్హులు కారా?




**డాక్టర్ నీలం సంపత్**

ప్రజల చేత, ప్రజల కొరకు,ప్రజలే ఎన్ను కోవడం ద్వారా ఏర్పడే పాలనా వ్యవస్థ ప్రజాస్వామ్యం. కాగా సదరు ఎన్నికల ప్రక్రియలో రాజ్యాంగ నిబంధనలననుసరించి కులం,మతం, భాష, లింగ,ప్రాంత వివక్ష లేకుండా వయోజనులైన వ్యక్తులంతా చట్టసభలకు పోటీచేసే అభ్యర్థులుగా, ఓటర్లుగా పాలుపంచుకోవడానికి అర్హులే. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 330,332 దేశంలోని ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు సామాజిక న్యాయాన్ని సమకూర్చడంలో భాగంగా పార్లమెంట్‌లో అసెంబ్లీల్లో రిజర్వేషన్లను ప్రతిపాదిం చింది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి 19 ఎస్సీ, 12ఎస్టీ రిజర్వుడు స్థానాలు కేటాయించబడడం గమనా ర్హం. సదరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు మాత్రమే పోటీ చేయడానికి అర్హులు. ఈ నేపథ్యంలో నిన్నటికి నిన్న తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల కోసం భారత రాష్ట్ర సమితి విడుదల చేసిన 115 మంది అభ్యర్థులతో కూడిన తొలి అభ్యర్థుల జాబితాను నిశితంగా పరిశీలించినప్పుడు 119 శాసనసభ స్థానాల్లో ఎస్సీ 19, ఎస్టీ 12అనగా మొత్తం 31స్థానాలు రిజర్వుడు స్థానాలే అయినప్పుడు ఆ స్థానాలలో అనివార్యంగా ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులే పోటీపడతారు. ఇకపోతే మిగిలిన 88శాసనసభా నియోజక వర్గాల్లో 58 స్థానాలలో రాష్ట్ర జనాభాలో సింగిల్ డిజిట్‌కే పరి మితమై ఉన్న అగ్రవర్ణాల వారినే అభ్యర్థులుగా ప్రకటించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి 65 శాతం మంది అగ్రవర్ణాల వారిని పంపడమే బిఆర్ఎస్ తన అభీష్టంగా భావించిందనే సంకే తాన్నిచ్చిందని భావించకతప్పదు. ఇకపోతే జనాభాలో 52 శాతంగా ఉన్న బిసిలకు కేవలం 22శాసనసభ స్థానాలను కేటా యించడం ద్వారా వారి ప్రాతినిధ్యాన్ని 25 శాతానికే పరిమితం చేయడం, చట్టసభల్లో ఆ వర్గాల ప్రాతినిధ్యాన్ని ఉద్దేశపూర్వకంగా తగ్గించినట్లేననేది ఆ సామాజిక వర్గ నాయకుల అభిప్రాయం. అయితే ఈ వాస్తవాన్ని వక్రీకరించే విధంగా పత్రికలూ, ప్రసార సాధనాలు ఎస్సీ,ఎస్టీలు, బిసి సామాజికవర్గాలకు 119 అసెంబ్లీ స్థానాలలో 53స్థానాలను కేటాయించడం ద్వారా ఆ సామా జికవర్గాలకు బిఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేసిందని రంగుల ద్దడం పట్ల బుద్ధిజీవులు విస్తుపోతున్నారు. దేశంలోనూ, రాష్ట్రంలో ఎప్పుడెన్నికలు వచ్చినా,అన్ని రాజకీయ పార్టీలు వివిధ కులాలకు చెందిన ప్రజలతో భారీ ఎత్తున ఆత్మీయ సమ్మేళనాలు, విందుభోజనాలతో వారిని ఆకట్టుకొని ఆడే రాజకీయ వైకుంఠపాళిలో సదరు కులాల ఓటర్లను నిచ్చెన లుగా మార్చుకొని రాజకీయ అధికారమనే అంతిమలక్ష్యాన్ని చేరుకుంటున్న వైనం బహిరంగ రహస్యమే. ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు రాజ్యాంగం ప్రసాదించిన రక్షణద్వారా రాజకీయ అధికారం అందుబాటులోకి వచ్చిన వైనం గమ నార్హం.ఇక వేలాది వెనుకబడిన తరగతులకు చెందినప్రజలు జనాభాలో సగభాగాన్ని ఆక్రమించుకున్నప్పటికీ వారి పట్ల అన్ని రాజకీయ పార్టీల వివక్ష ఫలితంగా వారు అధికారానికి చేరువలోకి రాలేకపోతున్నారు. ఇటీవలే తన స్వాతంత్ర్య అమృ తోత్సవాలను జరుపుకున్న దేశంలో గత దశాబ్దకాలంలో స్వయం పాలనలో బానిస తెలంగాణ నుండి బంగారు తెలంగాణగా రూపాంతరం చెందుతుందని చెప్పబడుతున్న తెలంగాణ రాష్ట్రం లో కనీసం వారి సమగ్ర అభివృద్ధికోసం ఓ ప్రత్యేక మంత్రిత్వ శాఖ కూడా లేకపోవడం అత్యంత దురదృష్టకరం. వారి అనైక్యతే వారిని అగ్రవర్ణాల పల్లకీని మోసే బోయిలుగా మారుస్తుందని చెప్పకతప్పదు.పార్లమెంట్‌తోసహా అన్ని రాష్ట్రాల చట్టసభల్లో 33 శాతం మహిళల ప్రాతినిధ్యం కోసం ఢిల్లీ వేదికగా పోరాటం చేసిన మహిళా నాయకురాలి పార్టీ రేపు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల ద్వారా రాష్ట్ర శాసనసభకు 33శాతం మంది మహిళల ను అనగా కనీసం 36 మంది మహిళలను ప్రతినిధులుగా పంపే అవకాశాన్ని తోసిరాజని కేవలం ఏడుగురు మహిళలను ఎంపిక చేసినా తమ పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నించకపోవడం చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ పట్ల ఆ పార్టీ చిత్తశుద్ధిని ప్రశ్నించేదిగా అభి వర్ణించక తప్పదు. ఈ నేపథ్యంలో గెలుపు గుర్రాల పేరుతో




మిగతా రాజకీయ పార్టీలు ఈ సాంప్రదాయాన్నే కొనసాగిస్తాయా లేదా తమ పార్టీల తరపున 36 మంది మహిళల అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల పట్ల తమ నిబద్ధతను చాటుకుంటాయో వేచిచూడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల్లో అధిక సంఖ్యలో శాసన సభా స్థానాలను గెలుచుకోబోయే రాజకీయపార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందనే సత్యాన్ని పరిగణనలోకి తీసుకున్నప్పుడు శాసన సభ్యత్వానికి పోటీ చేయడానికి బి.సిల అభ్యర్థిత్వాన్ని ప్రతి పాదించనప్పుడు జనాభాలో సగభాగానికి మించి ఉన్నవారు పాల కులుగా పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉండరు. కేవలం ఓటర్లుగా మాత్రమే ఉపయోగపడతారని నిర్ధారించినట్లేననే సత్యం బిసి నాయకులకు ఎందుకు బోధపడడం లేదో అర్థంకావడం లేదు. జనాభాలో ఒకటి, రెండు శాతంగా ఉన్న వారే రాజకీయ పార్టీ లను స్థాపించి నాయకులుగా చెలామణి అవుతూ రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకుంటూ తొంభై శాతానికిపైగా ఉన్న దళిత బహు జన వర్గాలను పరిపాలించే క్రమంలోవారి ప్రాతినిధ్యమే లేని చట్ట సభల్లో వారి సంక్షేమం,అభివృద్ధి కేవలం గొర్రెలు,బర్రెలు, చేపల పెంపకంతోసహా వారి కులవృత్తికవసరమైన పనిముట్ల ను సమకూర్చడం ద్వారా మహా అయితే గుప్పెడు మందికి ఓ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడానికే పరిమితమ వుతోంది. మెజార్టీ సాధనతోనే రాజ్యాధికారం సాధ్యపడుతుందనే ప్రజాస్వామ్య వ్యవస్థ మూల సూత్రాలననుసరించి జనాభాలో సగభాగానికి పైగా ఉన్న సామాజిక వర్గాలకు వంద శాతం రాజ్యాధికారాన్ని సొంతం చేసుకునే అవకాశాలు న్నప్పుడు వారి మధ్య కులాల కుమ్ములాటలకు పోకుండా ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలి.ఈ నేపథ్యంలో ఏపార్టీ తమ అభ్యర్థిత్వా న్ని ప్రతిపాదించడానికి సిద్ధంగా లేనప్పుడు జనాభాలో సగభా గాన్ని మించి ఉన్న సదరు సామాజిక వర్గాలు తమ హక్కులను కాపా డుకోవడానికి తమ నాయకత్వంలో ఓ రాజకీయ పార్టీని తక్షణమే ఏర్పాటు చేసుకోవాలి. ఓట్లు మావే సీట్లు మావే అనే నినాదంతో ముందుకు సాగాలి. అలా చేయకుండా వేలసంఖ్యలో ఉన్న బిసి కులాలు తమ మధ్య ఆధిపత్యపోరుతో అగ్రవర్ణాలను అందల మెక్కిస్తున్న వైనం దురదృష్టకరమే. నిజానికి ఎన్నికల సమయంలో మాత్రమే తమ కులాల ఉనికిని బయటపెడుతూ వారి వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారంలో ఉన్న అగ్రవర్ణాల ప్రభుత్వాలతో బేరమాడుతూ మళ్లీ వారిని అందలమెక్కించడానికి దోహదపడుతున్నారే తప్ప ఐక్య కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని రాజ్యాధికారాన్ని చేజిక్కించుకునే ప్రయత్నం చేయడం లేదు. ఫలితంగా సదరు సామాజిక వర్గాలు శాశ్వతంగా రాజ్యాధికారానికి దూరమవుతున్నాయి. మరోవైపు ఎన్నికలు ఫక్తు వ్యాపారంగా మారి కోట్ల రూపాయలున్న ధనవంతులే ఎన్నికల మార్కెట్లో వేల రూపాయలకో ఓటు చొప్పున ఓటర్లను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ వారి దగ్గర డబ్బులు తీసుకుని మాకు ఓట్లు వేయండని అధికార, విపక్ష పార్టీలు బాహాటంగా ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్న వేళ అలాంటి ఎన్ని కల అవినీతికి, ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా సమర్థు లైన వ్యక్తులనే తమ ప్రతినిధులుగా చట్టసభలకు పంపడానికి కంకణం కట్టుకోవాలి. ఓటర్ తన చైతన్యంతో రాజకీయాన్ని వ్యాపారంగా కాకుండా సేవగా మార్చాలి. అందుకోసం రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరిస్తూ తన బాధ్యతలను త్రికరణశుద్ధిగా నిర్వర్తించాలి. అది జరగాలంటే ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల కమిషనర్ నియామకం జరగాలి. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, ప్రలోభాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణజరగాలి. జనాభా నిష్పత్తి ప్రకారం వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు చట్టసభలలో ప్రతినిధులుగా ప్రవేశించే అవకాశాలను కల్పించినప్పుడే చట్టసభల నిర్మాణంలో సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. అప్పుడే సామాన్యులకు సైతం ఎన్నికల్లో పాలుపంచుకోవడం ద్వారా ప్రజలకు సేవ చేసే వీలు కలుగుతోం ది. ఇవన్నీ జరిగినప్పుడే సిసలైన ప్రజాస్వామ్య ఫలాలు ప్రజలకు అందుతాయి. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో ఆచరణలో ప్రజాస్వామ్యం పిడికెడు మంది ధనవంతు లు, నేరస్తుల చేతుల్లో బందీగా మారి ఓ నియంతృత్వ పాలనా విధానంగా రూపాంతరం చెందే ప్రమాదముందని పాలనా రంగనిపుణులు అనుకుంటున్నారు. ●

# వచ్చే ఎన్నికల్లో గెలుస్తామని తెదేపాలో ఏ ఒక్కరికీ నమ్మకం లేదు



## ఎంపి విజయసాయిరెడ్డి

అమరావతి, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి: 2024 ఎన్నికల్లో గ్యారెంటీగా గెలుస్తామనే ధీమా తెదేపాలో ఏ ఒక్కరికీ లేదని రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పలు అంశాలపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు.. రాజకీయాల్లో విజేతలు, హుందాగా ఉండే వారి మాటలకే సమాజంలో గౌరవం అన్నారు.. అయితే పరాజితులు, ఒకప్పటి రౌడీ షీటర్లు, చిల్లర నేరగాళ్లు వార్నింగులిస్తే వీధి కుక్కలు కూడ భయపడవని పరోక్షంగా తెదేపాకు చురకలు అంటించారు.. తెలుగుదేశం అనుకూల మీడియా ఏ జాతీయ సంస్థ సర్వే వచ్చినా అది ఫేక్, పెయిడ్ అంటూ సొంత కథనాలు ప్రచారం చేసుకుంటుందని పేర్కొన్నారు.. మరి ఇటీవల ఇండియా టుడే టివి సర్వే మాత్రమే అసలు సిసలు సర్వే అంటూ ఊదరగొడుతోందని ఎద్దేవా చేశారు. తెదేపా గెలుస్తుందని చెబితే ఒరిజినల్ లేకపోతే ఫేకా? అని ప్రశ్నించారు. ప్రజాప్రయోజనాలు, సంక్షేమమే లక్ష్యంగా వలంటీర్లు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు పనిచేయాలని ఆయన తెలిపారు. పై మూడు వ్యవస్థలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సంక్షేమ పథకాలు,కార్యక్రమాలు అందిస్తూ ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలన్నారు.

# బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

మచిలీపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త : జిల్లాలో నూటికి నూరు శాతం బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఆయన శనివారం సంయుక్త కలెక్టర్ డా. అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎమ్.వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి విద్య, వైద్యం, వైఎస్ఆర్ లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు, జగనన్నకు చెబుదాం, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యావ్యవస్థను పటిష్ట పరచడంలో భాగంగా బడి, కళాశాల ఈడు పిల్లలందరినీ విద్యాసంస్థల్లో చేర్పించాలని, ఏ ఒక్కరూ చదువుకోకుండా ఉండకూడదని, ఇందుకోసం మండల విద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఇతర ప్రభుత్వ శాఖాధికారులతో సమన్వయం చేసుకుని లక్ష్యాలను సాధించాలని తెలిపారు. జిల్లాలో బాగా బోధించే ఉపాధ్యాయులు, లెక్చరర్లను గుర్తించి వారి ద్వారా విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేయాలని, ఈ అంశంపై సోమవారం విద్యా శాఖ ఎమ్.ఇ.ఓలతో సమావేశం నిర్వహించి సమగ్ర ప్రణాళికను రూపొందించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ వైద్యశాలలు, సర్వజన ఆసుపత్రులు అన్నింటిలోనూ ఆరోగ్యశ్రీ సేవలు మరింత మెరుగుపడాలని, వైఎస్ఆర్ లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు పొందడానికి సమాజసేవ కార్యక్రమాల్లో విశేషంగా కృషిచేసిన వ్యక్తుల గురించి ప్రతిపాదనలు మరో రెండురోజుల్లో సమర్పించాలని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఓలు, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, ఎమ్‌పిడిఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సహాయ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 26, ప్రభాత వార్త : ఒక సంస్థ 7 సంవత్సరాల నుండి నడుపుతూ వెయ్యికి పైగా కార్యక్రమాలు చేపట్టడం అనన్య సామాన్యమని జిల్లా రెవిన్యూ అధికారి ఎమ్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన శనివారం సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రి వద్ద గల పల్లపోతు వారి సత్రం నందు ప్రతిరోజు మధ్యాహ్నం నిర్విరామంగా నిర్వహించనున్న రూ.15లకే భోజనం అనే కార్యక్రమాన్ని మదర్‌థెరిస్సా గారి జయంతి సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సహాయ ఫౌండేషన్ సేవలు అధర్శణీయమైనవని, ఈ ఫౌండేషన్ వారు చేపట్టిన రూ.15లకే భోజనం అనే కార్యక్రమం పేదల పాలిట ఒక వరమని కొనియాడారు. వారు చేసే సేవలు నిత్య నూతనంగా ఉండటంతో పాటు సమాజం అభినందించే విధంగా ఉంటాయని, కోవిడ్ సమయంలో తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా వారు చేసి సేవలు మదర్ థెరిస్సాను మరిపించాయని ప్రశంసించారు. సహాయ ఫౌండేషన్ వారు గొప్ప ధనవంతులు కాకపోవచ్చు కానీ.. గొప్ప మనసున్న వారని, దాని కారణంగానే వారి సేవలకు నిదర్శనంగా మూడుసార్లు ఉత్తమ సేవా అవార్డులు, ఎన్నో పురస్కారాలతో గొప్ప గొప్ప వారి ప్రశంసలు పొందారని వెల్లడించారు. సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు ఎమ్‌డి.ఉస్మాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు హిందూ విద్యాసంస్థల ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జనసేన నాయకులు బండి రామకృష్ణ, ఫౌండేషన్ లీగల్ సెల్ ఛైర్మన్ లంకిశెట్టి బాలాజీ, గాజుల సాంబయ్య, ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ ప్రసాద్‌రావు, కోశాధికారి సాయిరతన్, జాయింట్ సెక్రటరీ అజయ్, మహిళా విభాగం ఛైర్మన్ అబ్దుల్ కుర్షిద్‌బేగం, సేవా క్యాంటీన్ సలహాదారు సుశీలరావు, కైకలూరు ప్రభుత్వాసుపత్రి వైద్యులు డా.అల్లాడ శ్రీనివాసరావు, జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుప్రమాదంలో జర్నలిస్ట్ మృతి

మచిలీపట్నం, ఆగస్టు 26, ప్రభాత వార్త : స్నేహ శీలి.. ప్రజా సమస్యలపై పోరాడే పాత్రికేయుడు శ్రీనివాస్ మృతి చెందారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం రాత్రి మచిలీపట్నం నుండి దోకిపర్రు గ్రామానికి ఆయన వెళ్తుండగా విజయవాడ రోడ్డులోని సుమ కన్వెన్షన్ హాల్ వద్ద గల ఉన్న ఫైఓవర్ దగ్గర సర్వీసు రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కోమాలోకి వెళ్లారు. వెనువెంటనే ఆయనను బందరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. వారు విజయవాడకు తీసుకెళ్లమని చెప్పడంతో విజయవాడలోని హెల్ప్ ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం రాత్రి నుండి వెంటిలేటర్‌పైనే చికిత్స పొందుతున్న శ్రీనివాస్ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృధుస్వభావి అయిన శ్రీనివాస్ నిత్యం అందరితో కలివిడిగా ఉంటూ.. వివాదరహితుడిగా పేరు తెచ్చుకుని నేడు తిరిగి రాని అనంత లోకాలకు వెళ్లిపోవడం పట్ల తోటి విలేకరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# 9న లోక్‌అదాలత్

ఎ కొండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 9న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ తిరువూరు న్యాయ విజ్ఞాన సదస్సు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మోతీలాల్



నాయక్ తెలిపారు. స్థానిక బార్ అసోసియేషన్ హాల్లో శనివారం జరిగిన సమావేశంలో జడ్జీ మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ వివిధ కేసుల్లో ఉన్న కక్షిదారులకు రాజీ చేసుకోదగిన కేసులపై అవగాహన చైతన్యం కల్పించి ఈ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని అడ్వకేట్లను జడ్జీ మోతీలాల్ నాయక్ కోరారు. ఇంకా ఈ సమావేశంలో తిరువూరు బార్ అసోసియేషన్ ఛైర్మన్, ప్రముఖ న్యాయవాది సంకురాత్రి జనార్ధనరావు, కార్యదర్శి అంజన్‌రెడ్డి, న్యాయవాదులు, తిరువూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ గురవయ్య తిరువూరు ఎస్సై సతీష్, గంపలగూడెం ఎస్సై రాంబాబు, ఎ కొండూరు ఎస్సై రాజులపాటి అంకారావు విస్సన్నపేట ఎస్సై సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



## తెలుగు భాష, సంస్కృతి సర్వతోముఖాభివృద్ధికి

# సిఎం జగన్ కృషి

గుంటూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో తెలుగు భాష, సంస్కృతి సర్వతోముఖాభివృద్ధికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అంకితభావంతో కృషిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు అన్నారు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు 160వ జయంతి వారోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి సాధికార సంస్థ మరియు

**-ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు**



గుంటూరుజిల్లా పరిపాలన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాష వికాస వారోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పి.విజయబాబు మాట్లాడారు.. శరవేగంగా ప్రపంచీకరణ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి భాష ఆటుపోట్లను ఎదుర్కొంటున్నదని అన్నారు.దీనికి సంబంధించిన దిద్దుబాటు చర్యల్లో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా మాతృభాషాభివృద్ధికి కార్యక్రమాలు పండుగవాతావరణంలో నిర్వహిస్తున్నామని అన్నారు. తెలుగు జాతి సమోన్నత స్థితికి తెలుగు వారినందరినీ విశ్వజనీయంగా ఆహా అన్పించేలా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి




పాలన సాగిస్తున్నారని అన్నారు. భవిష్యత్ తరాల అవసరాల కోసం ఆంగ్లమాధ్యమంలో బోధన, పాలన వ్యవహారాలు, మనదైన సంస్కృతి మనుగడ కోసం తెలుగు భాషను రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళితే ప్రపంచంలోనే తెలుగువారి జెండాను ఎగురవేయటం సాధ్యమవుతుందన్నారు. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కెఎస్‌లక్ష్మణరావు, అధికార భాషా సంఘం సభ్యుడు జి.రామచంద్రారెడ్డి, కత్తి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు సతీమణి రచయిత్రి శృంగేరి శారద, జెసిరాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, టూరిజం అధికారి నాయుడమ్మ, పలువురుకవులు, సాహితీవేత్తలు, నగర ప్రముఖులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## 'మదర్ థెరిస్సా గొప్ప మానవతామూర్తి'



ఎ కొండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త : నోబెల్ బహుమతి గ్రహీత, భారతరత్న మదర్ థెరిస్సా జయంతిని ఎన్‌టిఆర్ జిల్లా మండల కేంద్రమైన ఎ కొండూరు సర్పంచ్ వెంపాటి రజనిరాజ్, ఎ కొండూరు వైస్ ఎంపిపి సిద్దం పద్మ, వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, రజనిరాజ్ వైస్ ఎంపిపి పద్మ వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మానవత్వానికి మించిన సంపదలేదని మనిషి ఔనత్యానికి మించిన సంపద లేదని మనిషి ఔనత్యానికి మించిన సంపదలేదని, మనిషి ఔనత్యానికి కొలబద్ద మేదస్సు కాదు, హృదయమని ప్రపంచానికి చాటిచెప్పిన మథర్‌తెరిస్సా గొప్ప మానవతా మూర్తి, ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపి అసంఖ్యాక ప్రజలకు స్పూర్తిగా నిలిచి ప్రపంచ వ్యాప్తంగా నిరుపేదలకు, నిస్సహాయతకు అత్యంత బలహీనులకు సేవ చేయడం తన జీవితాన్ని అంకితం చేశారని వీరు తెలిపారు. మదర్ స్వచ్ఛంధ సేవతో స్పూర్శించిన జీవితాల కారణంగా లక్షలాది మందికి మదర్ థెరిస్సా ఆరాధ్యురాలయ్యారని సర్పంచ్ రజనిరాజ్, పద్మ, వెంకటేశ్వరరావులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మథర్‌థెరిస్సా సేవలను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు.



## 'టిటిడి అభివృద్ధికి నావంతు కృషిచేస్తా'

విజయవాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త : టిటిడి బోర్డు సభ్యునిగా టివిఎస్ మోటార్ ఎండి సుదర్శన్ వేణు నియమితులయ్యారు. 2 సంవత్సరాల కాలం పాటు పదవీకాలంలో ఉంటారు. మహోన్నతంగా వైవిధభరితమైన అవగాహనతో ఆలయ పనితీరును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు సమర్ధవంతంగా తనవంతు కృషిచేస్తానని సుదర్శన్ వేణు తెలిపారు.

## 'యువగళం పాదయాత్రకు ప్రజాదరణ'

ఎ కొండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త : నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం రాష్ట్రంలో సైకో పాలన విముక్తి కోసం తెలుగుదేవం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారాలోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ఏలూరు జిల్లా ముసునూరులో శనివారం చేరుకున్న సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు నుండి తెలుగు యువత పాగాల ఆంజనేయులు (అంజి) నాయకత్వంలో యువత పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ యువగళం పాదయాత్రతో రాష్ట్రంలో 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సైకో పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర్లో ఉన్నాయని, అంజి పేర్కొన్నారు. రాష్ట్రంలో సైకో సిఎం అయ్యాక రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమై, విధ్వంసాలు, అరాచకం, కక్ష సాదింపులతో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కుతూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తూ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశాడని అంజి విమర్శించారు. 2024లో రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ప్రజలు, మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగులు పెద్ద ఎత్తున యువగళం పాదయాత్రలో ఉద్యమిస్తూ సైకో ప్రభుత్వం గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నారని పాగాల ఆంజనేయులు శనివారం మీడియా సమావేశంలో తెలిపారు.



# తెనాలిలో 'సజ్జల'కు ఘనస్వాగతం

తెనాలి, ఆగస్టు 26, ప్రభాతవార్త : ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెనాలిలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం సాయంత్రం తెనాలి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ సారధ్యంలో వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికారు. విజయవాడ హైవేలో నందివెలుగు నుండి పట్టణంలోని కళాక్షేత్రం వరకు నిర్వహించిన బారీ ర్యాలీలో పలువురు వైసిపి యువ నాయకులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా తొడుక్కుని వచ్చారు. రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఎంవిఎస్ కపర్ది శత జయంతిని పురస్కరించుకుని



తెనాలిలో శనివారం రాత్రి 'సజ్జల'కు ఘనంగా స్వాగతం పలికిన నేతలు



'సజ్జల'కు జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

ఆయన కుమారుడు కిషోర్ రచించిన నెమరు అనే పుస్తకాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంవిఆర్ కపర్ధితో తమకున్న అనుబంధాన్ని వివరించారు. ఇదే క్రమంలో పలువురు పాత్రికేయ సంపాదకులు ప్రజాస్వామ్యం ప్రస్తుత పరిస్థితులు అనే అంశంపై సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్, పాత్రికేయ సంపాదకుడు ఆర్.వి.రామారావు, టి. శివాజీ, డివివిఎస్ వర్మ, ఎం.కిషోర్, వీరితో పాటుగా పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## 'మహిళా నర్సుల డ్యూటీలపై నిర్ణయం మార్చుకోవాలి'

విజయవాడ, ఆగస్టు 26,ప్రభాతవార్త: మహిళా నర్సుల సేవలను గుర్తించి రూల్స్‌ప్రకారం సెలవుదినం వెసులుబాటు కల్పించాలని రాష్ట్ర సిఎంకు విన్నవించుకోవటం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించటం కూడ జరిగిందని అయితే వైద్యశాఖ కమిషనర్ నివస్ అధికారులకు ఇచ్చిన సూచనలు సహేతుకంగా లేవని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డి.మంజులదేవి ఒకప్రకటనలోపేర్కొన్నారు. స్టాఫ్‌నర్సులగురించి చాలా చులకనగా మాట్లాడారని పేర్కొన్నారు. ఏ ఉద్యోగిఅయినా 6 రోజులపాటు విధులు నిర్వహించి ఏడోరోజు వీక్‌ఆఫ్ తీసుకునే వెసులుబాటు మన రాజ్యాంగం కల్పించిందన్నారు. కానీ వైద్యశాఖ కమిషనర్ జూమ్ మీటింగుల్లో 24ఇంటూ 7 ప్రజావైద్యశాలో స్టాఫ్ నర్సులు ఉండాల్సిందే అంటూ పేర్కొనటం తగదన్నారు. కనీస సౌకర్యాలు లేని పిహెచ్‌సిల్లో వీక్ ఆఫ్ లేకుండా, మార్మూల ప్రాంతాల్లో వాచ్‌మెన్‌లు కూడ లేకుండా నర్సులు డ్యూటీలు చేస్తున్నారన్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు వినతులు పంపామన్నారు. వారు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. కాగా జూమ్ మీటింగుల్లో ఇంత కఠిన నిర్ణయాలు తీసుకుని కమిషనర్ ఆదేశాలు .జారీ చేయటం బాధాకరమని పేర్కొన్నారు. నర్సుల డ్యూటీల పట్ల తీసుకున్న నిర్ణయాన్ని మార్చుకోవాల్సిందిగా కోరారు.

## వెయ్యికోట్లకు పైగా మార్కెట్ క్యాపిటలైజేషన్

విజయవాడ, ఆగస్టు 26, ప్రభాతవార్త: ప్రముఖ ఔషధ కంపెనీ లింకన్ ఫార్మా తొలిసారిగా4 రూ.1000 కోట్లకు పైగా మార్కెట్ కేపిటలైజేషన్ సాధించిన కంపెనీల జాబితాలో ప్రవేశించింది.. 2023 ఆగస్టు 24న కంపెనీ షేర్ ధర 52 వారాల గరిష్టంతో రూ.503.35కు చేరుకుంది. రానున్న సంవత్సరాల్లో కూడ ఆదాయం, లాభాల్లో ఆరోగ్యకరమైన వృద్ధిని కొనసాగించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

## దిశ ఎస్‌ఓఎస్ ప్రభావం

అమరావతి, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి: మహిళను వేధింపులకు గురిచేసిన వ్యక్తిపై దిశ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.. ఈసంఘటన గుంటూరుజిల్లా తెనాలివన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాలప్రకారం.. తెనాలిలో నివాసం ఉండే మహిళ తన కూతురు పెళ్లి ఖరుచల నిమిత్తం శ్రీనివాసరావు అనే వ్యక్తి నుంచి రూ.2లక్షలు అప్పుగా తీసుకుంది.. కొన్ని నెలల తర్వాత వడ్డీతో సహా తీసుకున్న మొత్తాన్నా శ్రీనివాసరావుకు తిరిగి చెల్లించింది.. అయినా శ్రీనివాసరావు ఉద్దేశ్యపూర్వకంగా ఆమెకు కాల్ చేసి అసభ్యంగా మాట్లాడేవాడు.. ఫోటోలు,కాల్‌రికార్డులు ఉన్నాయని బెదిరించేవాడు..బాధిత మహిళ తన భర్తతో కలిసి ఫిర్యాదు చేస్తాననిచెప్పినా అతనిలో మార్పు రాలేదు. ఈనేపథ్యంలో శ్రీనివాసరావు శుక్రవారం సాయంత్రం బాధిత మహిళలకు ఆమె భర్తకు మార్ఫింగ్ ఫోటోలు పంపించి వేధింపులకు పాల్పడ్డాడు.. దీంఒత బాధితురాలు దిశ ఎస్ఓఎస్‌కు కాల్ చేసి ఫిర్యాదుచేసింది.. దిశ పోలీసులు 6నిముషాల్లో చేరుకుని శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు.

# రాజకీయ పునరావాస కేంద్రంగా టిటిడిని మార్చేశారు

## -తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ధ్వజం

అమరావతి, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానం అత్యంత పవిత్రమైందని, కానీ నేడు రాజకీయ వివాదాలకు కేంద్ర బిందువుగా మారిందని తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత విమర్శించారు. శనివారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. టిటిడి బోర్డులో అవినీతి పరులను, లిక్కర్ కేసు నిందితులను,. అక్రమార్కులను, భూబకాసురులను, అన్యమతస్థులను, గంజాయి స్మగ్లర్లను నియమించారన్నారు. ఇలాంటి వాళ్లను కార్యవర్గంలో చేర్చుని తిరుమల పవిత్రను దెబ్బతీస్తున్నారని అన్నారు. భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించటంలో బోర్డు విఫలమవుతోందని అన్నారు. టిటిడి బోర్డు రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని అన్నారు. టిటిడి పవిత్రత, ఇతర సౌకర్యాల కల్పనపై జగన్‌మోహన్‌రెడ్డి ఏనాడూ దృష్టిపెట్టలేదన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి క్రిస్టియన్‌అని, అలాంటి వ్యక్తిని చైర్మన్‌గా చేశారన్నారు.. వాళ్ల అమ్మాయికి క్రిస్టియన్ పద్ధతిలో పెళ్లిచేశారనే టాక్ ఉన్నా. ఎలాంటి చలనం లేదన్నారు.. కొండను బొడిగుండు అని మాట్లాడిన చరిత్ర కరుణాకర్‌రెడ్డిది అన్నారు. టిటిడి బోర్డులో అనేకమంది జాతిరత్నాలను తీసుకున్నారన్నారు. ఇందులో ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అప్రూవర్‌గా మారిన శరత్‌చంద్రారెడ్డికి టిటిడి బోర్డు సభ్యత్వం ఇవ్వటం తిరుమల పవిత్రతను దెబ్బతీయటమే అన్నారు. విశ్వనాథ్‌రెడ్డి భారతీరెడ్డికి అనుచరుడు అని, ఇతను బెంగళూరులో జగన్‌రెడ్డి ప్యాలెస్‌కు, అవినీతికి కాపలాదారుడు అన్నారు. సామినేని ఉదయభాను అబ్బాయి గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డారన్నారు. మడకశిర ఎమ్మెల్యే కోల్డ్ స్టోరేజీని కబ్జా చేసిన కబ్జారాయుడు అని విమర్శించారు. 24 మంది జాతిరత్నాలే అన్నారు. ఎలాంటి పరిశీలన , చిత్తశుద్ధి లేకుండా బోర్డును ఏర్పాటు చేశారన్నారు. గతంలో తెదేపా పాలనలో టిటిడి పవిత్రతను కాపాడటం జరిగిందన్నారు. చిరుత దాడిలో చిన్నారి చనిపోతే, కర్రలు ఇస్తున్నారని, కర్రలకు పులులు, సింహాలు ఆగుతాయా? అని అనిత ప్రశ్నించారు.

## తెదేపా రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ సమావేశం

అమరావతి, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి: తెదేపా రీసెర్చ్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ సమావేశం శనివారం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అధ్యక్షతన ఆయన నివాసంలో జరిగింది. ఈసందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, జగన్‌రెడ్డి అవినీతి తారాస్థాయికి చేరిందని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు.. జగన్‌రెడ్డి అవినీతిని ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లి ఎండగట్టాలని నిర్ణయించటం జరిగిందన్నారు.. కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ,జగన్‌రెడ్డి రాక్షస పాలనలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనానరు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు.. ఈ సమావేశంలో తెదేపా నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ గురజాల మాల్యాద్రి, శాసన మండలి సభ్యులు పరుచూరి అశోక్‌బాబు, వేపాడ చిరంజీవిరావు, తెలుగుదేశం మానవ వనరుల విభాగం కోఆర్డినేటర్ బి.రామాంజనేయులు, తోపూరి గంగాధర్, అంకయ్య చౌదరి, ఎన్.విజయ్‌కుమార్, వీర వెంకట గురుమూర్తి, గాజుల ఆదెన్న.బి, పాలడుగు వినీల, అనలిస్టులు గుమ్మడి ప్రభాకర్, ఉన్నం నాగరాజు, పి.సంతోష్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**మంగళగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని పేద మహిళల్లో ఎనలేని ఆత్మస్థైర్యాన్ని నింపి వారి కుటుంబ అవసరాల కోసం అదనపు ఆర్థిక లాభాలను గడించాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకు ఆసరాగా నిలుస్తున్నారని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. దుగ్గిరాల్లో శిక్షణ పూర్తిచేసుకున్న 22వ బ్యాచ్‌కు చెందిన 40మంది మహిళలకు శనివారం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కుట్టుమిషను ,సర్టిఫికెట్లు పంపిణీచేశారు. అనంతరం



నారా లోకేష్,బ్రాహ్మణీల 16వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ దంపతులు నిండూ నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు నియోజకవర్గ తెలుగు మహిళలు పేర్కొన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు తమలో సృజనాత్మకత పెంపొందించుకుని సొంతంగా ఎదగగలమనే ధీమాను వ్యక్తంచేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య,రాష్ట్ర టిడిపి మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల,దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత,దుగ్గిరాల మండల తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆలపాటి జానకీదేవి,వి.స్వరూపరాణి,టి.శివకోటేశ్వరీ,సిహెచ్ అనురాధ,సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బిసి సంక్షేమ సంఘం చేయూత

**మంగళగిరి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** విజయ హెల్త్ కేర్ ట్రస్ట్,బిసి సంక్షేమ సంఘం సంయుక్తాధ్వర్యంలో మంగళగిరి కరివేపాడు బజారులోని నిస్సహాయ స్థితిలో ఉన్న ఒక కుటుంబానికి నిత్యావసర సరుకులు,గ్యాస్ బండ, పొయ్యి అంతేకాకుండా వారి జీవనోపాధి నిమిత్తం ఉద్యోగాని న్ని కూడా ఏర్పాటుచేసి వారి కుటుంబానికి బిసి సంక్షేమ సంఘం ,విజయ హెల్త్‌కేర్ ట్రస్ట్ అండగా నిలిచారు .కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్,విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ సీఈవో కాగితాల స్వాతి గౌడ్,నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్,దుగ్గిరాల మండల అధ్యక్షురాలు మాదు నాగదుర్గ,మంగళగిరి పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ,మధు వేంకటేశ్వరరావు,నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



# పొన్నూరులో ఘనంగా మధర్‌దెరిస్సా జయంతి

**పొన్నూరు,అగష్టు 26 ప్రభాతవార్త:** ప్రార్థించే పెదవులు కన్నా..దానం చేసే చేతులు మిన్నా అని మధర్‌దెరిస్సా సూచించారని..ప్రతి ఒక్కరూ సేవా తత్పరతను కలిగి ఉండాలని లయన్స్ క్లబ్ స్వర్ణపురి మహిళా అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి అన్నారు. మధర్‌దెరిస్సా జయంతిని పురస్కరించుకుని మహిళా క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రదానాలు చేసారు. నిరు పేదలకు అవసరార్థులను ఆదుకోవటం మానవ ధర్మం అన్నారు. ఈ కార్యక్రమంలో పరాశరం శేషుకుమారి, బి,కమలాదేవి. జికృష్ణకుమారి,పరాశరం రంగవల్లి,జె.విజయలక్ష్మి పాల్గొన్నారు.



# అత్తోటలో టీడీపీ నాయకుడు సోమయ్య మృతి

**కొల్లివర,అగష్టు 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అత్తోటలో మాజీ ఉప సర్పంచ్ టీడీపీ నాయకుడు వరికూటి సోమయ్య (59) శనివారం గుండెపోటుతో మృతి చెందారు .ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో పాటు మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ నాయకులు ఆళ్ళ వీరారెడ్డి, నన్నపనేని లింగారావు,గుదిబండి గోవర్ధనరెడ్డి,కంచర్ల అమృతరాజు,కఠారి ఆంజనేయులు,దాసరి నర్సయ్యలు సోమయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# అవగాహన...లో మానవతామూర్తి మదర్ థెరిస్సా జయంతి

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతుల మిన్న,పేదలు నాకు దేవుడిచ్చిన వరాలు అంటూ జాతిని మేల్కొలిపిన మన మదర్ థెరిస్సా అభ్యాగుల పాలిటదైవం,మానవతామూర్తి అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. అవగాహన కార్యాలయంలో సేవకు మారుపేరు మదర్ థెరిస్సా జయంతిని సంస్థ సభ్యులు నిర్వహించారు .కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ మదర్ థెరిస్సా గురించి చదువుతున్నప్పుడు ,తెలుసుకుంటున్న ప్పుడు అందరి హృదయాలు ద్రవిస్తాయని,జీవితం అంతా దీనుల సేవకే అంకితం చేసిన ఆమహానీయురాలంతటి వ్యక్తిని ఇకముందు చూడలేమోమో అని పిస్తుందన్నారు. విశ్రాంత రాజనీతి శాస్త్ర శాఖాధిపతి ఎన్.తిరుపతయ్య మాట్లాడుతూ కడుపు తెంచుకు పుట్టకపోయినా విశ్వమానవాళిని సొంత బడ్డల్లాగా చూసిన ఆమాతృమూర్తికి పేద ప్రజల మీద ఎంతో అభిమానం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 87దేశాల్లో మిషనరీస్ ఆఫ్ చారిటీ తరుపున అనేకవేల మందికి సేవలందిస్తున్నారంటే మదర్ మాటలు,ఆమె చూపినబాట ఎంతోమందిని ప్రభావితం చేశాయో అవగతమవుతుందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఈవో టి.రామాంజనేయసూరి ,విద్యావేత్త చంద్రయ్య, మురళీకృష్ణ లు మదర్ థెరిస్సాకు నివాళులర్పించారు.




# హిందూ ఫార్మసీ కళాశాలలో అవగాహన సదస్సు

**గుంటూరు విద్య, ఆగస్టు 26, ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో ఫార్మసీ ప్రాక్టీసు డిపార్ట్‌మెంట్,జాతీయ సేవాసంస్థ,అసోసియేషన్ ఆఫ్ ఓరల్ మక్సిలో ఫేషియల్ సంయుక్తంగా రోడ్డు ప్రమాదాల వలన కలిగే ఆరోగ్య సమస్యలు,వాటి చికిత్స పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. సదస్సుకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా జిజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృతిక నందూరి ని స్వాగతించారు. వివిధ వాహనాలపై ప్రయాణం చేస్తున్నవారు ఫేస్ హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తూ ప్రమాదాలను నివారించవచ్చన్నారు. విద్యార్థులు మద్యానికి,నిషా కలిగించే మందులకు ఎట్టి పరిస్థితుల్లో అలవాటు పడకూడదన్నారు. ప్రపంచంలో నిమిషానికి ముగ్గురు ప్రమాదాల వలన చనిపోతున్నట్లు,వాటిని నివారించడానికి తాము అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం ముఖ్యఅతిధిని దుశ్శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్,ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# 29న తెలుగు భాషా పురస్కారాలు ప్రధానోత్సవ సభ

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకల సభ ఈనెల 29న గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య వేదికపై నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా భాషా వ్యాప్తికి విశేష కృషిచేసిన తెనాలికి చెందిన షేక్ అబ్దుల్ హకీంజానీకి,చెన్నైకి చెందిన ప్రముఖ బాలసాహితీవేత్త బెల్లంకొండ నాగేశ్వరరావుకు ఈఏటి తెలుగు భాషా పురస్కారాలను రచయితల సంఘం ఈ సభలో ప్రధానం చేయనుంది. సోమేపల్లి వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగే ఈ సభలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్,భూసురపల్లి వెంకటేశ్వర్లు,చిట్టిపోతు మస్తానయ్య,డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి భాషా ప్రియులందరూ విచ్చేసి జయప్రదం చేయాల్సిందిగా ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్,కార్యదర్శి ఎస్.ఎం.సుభాని లు కోరారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# వైకాపా జిల్లా కార్యదర్శులు ఎంపికైన వారికి ఎమ్మెల్యే అభినందనలు

**తెనాలి, ఆగస్టు 26, ప్రభాత వార్త :** అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లాల వారీగా నూతన కార్యవర్గం ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయాల నేపధ్యంలో గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులుగా డొక్కా





మాణిక్యవరప్రసాద్ నియమితులైన క్రమంలో జిల్లా కార్యదర్శులుగా తెనాలి ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్ కుక్కలవాసు, దేవరపల్లి కిషోర్‌లు అవకాశం దక్కించుకున్నారు. ఈ క్రమంలో శనివారం జిల్లా కార్యదర్శులుగా నియమితులైన కుక్కల వాసు, దేవరపల్లి కిషోర్‌లు ఎమ్మెల్యే శివకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని పలువురు కౌన్సిలర్లు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్**

**తెనాలి, ఆగస్టు 26, ప్రభాత వార్త :** వార్డుల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను వేగ వంతం చేయాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అన్నారు. శనివారం వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ పురపాలక సంఘ అధికారులతో కలసి ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ ఆయా వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. విస్తృతంగా చేపట్టిన ఈ పర్యటనలో 10 అభివృద్ధి పనులను పరిశీలించారు. తొలుత సబ్ రిజిస్ట్రారు ఆఫీసు తూర్పు వైపున జరుగుతున్న సిమెంటు మురుగు కాల్వ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పాత ప్రభుత్వ ఆసుపత్రి వెనుక విద్యుత్ లైట్లు వెగలడం లేదని ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లైట్ల ఏర్పాటు, మురుగు కాల్వలో పూడిత తీత పనులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ అనూష, ఇంజనీరింగ్ అధికారులు చుండూరు సాయి, లక్ష్మణరావు తదితరులున్నారు.



# గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన విజయలక్ష్మీ

**తెనాలి, ఆగస్టు 26, ప్రభాత వార్త :** ఇటీవల నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఉప ఎన్నికల్లో బుర్రిపాలెం గ్రామం నుండి అత్యధిక ఓట్ల మెజార్టీతో గ్రామ సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్న పరుచూరి విజయలక్ష్మీ శనివారం సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో సర్పంచ్ కార్యాలయానికి వచ్చిన విజయలక్ష్మి చేత సెక్రటరీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెమ్మసాని జయప్రకాష్, పరుచూరి నరసింహామూర్తి, పెమ్మసాని శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పెమ్మసాని శ్రీనివాస్, పరుచూరి వెంకట్రామయ్య, రాంబాబు, శ్రీనివాస్, సత్యఎల్లయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.



# వరికూటి సోమయ్య ఆకస్మిక మరణం పార్టీకి తీరనిలోటు

**మాజీ మంత్రి ఆలపాటి**

**తెనాలి, ఆగస్టు 26, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెనాలి నియోజకవర్గంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ పార్టీ పురోభివృద్ధికి విశేష సేవలు అందించిన వరికూటి సోమయ్య హఠాన్మరణం జీర్ణించుకోలేకపోతున్నామని ఆయన మనమధ్య లేకపోవడం పార్టీకి తీరనిలోటని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కొల్లిపర మండలం అత్తోట గ్రామానికి చెందిన వరికూటి సోమయ్య శనివారం ఆకస్మిక మృతి చెందడం పట్ల తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్తోట గ్రామానికి వెళ్ళి సోమయ్య పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇదే సందర్భంలో పట్టణ పార్టీ కార్యాలయంలో సోమయ్య మరణం విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు, కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ సోమయ్య పార్టీకి అందించిన సేవలను వివరిస్తూ నివాళి అర్పించారు. కాగా కాపు సంఘీయుల ఆత్మీయ సమావేశం శనివారం సాయంత్రం ఏర్పాటు చేయాలనుకున్నామని ఆకస్మికంగా సోమయ్య మృతి చెందడం తమను ఎంతో కలతకు గురి చేసిందని, ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేసే సోమయ్య సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు చల్లా పుల్లారావు, చందు సాయి, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, మాదల కోటేశ్వరరావు, ప్రేమ్‌కుమార్, శాంతకుమారి, కరెవరం గిరి, లక్ష్మీనారాయణ, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, ఖుద్దూస్, మల్లవరపు విజయ్, జొన్నాదుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుతోనే రాష్ట్రాబివృద్ధి సాధ్యం

**రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి**

**కొల్లిపర,అగష్టు 26 ప్రభాతవార్త:** రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు. తెనాలి నియోజకవర్గంలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ రేషన్ కార్డు కలిగి 18 సంవత్సరాలు నిండి పెండ్లి చేసుకుంటున్న ఆడబిడ్డకు పెండ్లి కానుకగా అందిస్తున్న బంగారు ఉంగరము లేదా మంగళసూత్రం ఇస్తానని ప్రకటించటంతో శనివారం వల్లభాపురంలో వల్లభాపురం మైనా అనే పెండ్లి కుమార్తెకు పెండ్లి కానుకగా బంగారు ఉంగరాన్ని టీడీపీ నాయకులు అందజేసారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తుందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాబివృద్ధి సాధ్యమన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు జిల్లా పరిధిలో ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందన్నారు. అవినీతి వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపుదామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,వి.రమేష్‌రెడ్డి,మున్నంగి చిన సుబ్బారెడ్డి,బొట్టా శ్రీరాములురెడ్డి,లంకిరెడ్డి శేషిరెడ్డి,అవుతు సత్యన్నారాయణరెడ్డి,గుదిబండి బసివిరెడ్డి,వల్లభాపురం కిషోర్,డి.అరుణారావు,వల్లభాపురం మరియమ్మ,పందిపాటి జోషఫ్,వల్లభాపురం పాములు,వల్లభాపురం నాగరాజు,మంచికలపూడి అబ్రహం,బొద్దునాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా అర్బన్‌బ్యాంకు చైర్మన్ ఎన్నిక

**-రాజకీయ దురుద్దేశ్యంతో నే చైర్మన్ ఎన్నికల నిర్వహాణ**

**బాపట్ల ఆగస్టు26,ప్రభాతవార్త :** బాపట్ల అర్బన్ బా ్యంకు చైర్మన్ ఎన్నిక బ్యాంకు బైలాకు,నిబంధనలకు విరుద్దంగా నిర్వహించారని అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాషరావు అగ్రహం వ ్యక్తం చేశారు. స్థానిక ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1914లో కొంతమంది పెద్దలు సొ సైటీగా ఏర్పడి అర్బన్‌బా ్యంకు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 108 సంవత్సరాల చరిత్ర కల్గిన అర్బన్‌బ్యాంకు ఎన్నడూ లేని విధంగా బైలాకు విరుద్దంగా చైర్మన్ ఎన్నికలు నిర్వహించారనా ్నరు. ఇది కేవలం రాజకీయ దురుద్ధేశ్యంతోనే ఈ ఎన్నిక నిర్వహించారన్నారు. గతంలో బ్యాంకు చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి చనిపోతే ఆస్థానంలో ఎన్నికలు జరిగే వరకు బ్యాంకు ఉపాధ్యక్షులు ఇన్‌చార్జ్ చైర్మన్‌గా బాద్యతలు నిర్వహించటం జరుగుతుందన్నారు. కాని ప్రస్తుతం కొందరి స్వార్ధ నిర్ణయాలు,ప్రమేయంతో బైలాకు విరుద్దంగా ఇష్టానుసారంగా అధికారాన్ని ఉపయోగించి ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేయించి ఎన్నికలు జరిపించారన్నారు. గతంలో బా ్యంకు చైర్మన్ ఆర్‌వీఆర్‌ప్రసాద్ చనిపోతే అప్పటివైస్ చైర్మన్ కుంటా రామారావుకు ఎన్నికలు జరిగే వరకు చైర్మన్ బాద్యతలు అప్పగించటం జరిగిందన్నారు. తరువాత గత రెండు నెలల క్రితం బా ్యంకు చైర్మన్‌గా విదులు నిర్వహిస్తున్న కొల్లిమర సత్యనారాయణ గుండె పోటుతో మరణించం జరిగింది. తదనంతరం జూన్ 30న సమావేశాన్ని నిర్వహించాము. మరణించి స్థానంలో డైరెక్టర్ ను ఎంపిక చేసుకో వాలి ్స ఉంది. కాని డైరెక్టర్‌ను ఎంపిక చేసుకోకుండా చైర్మన్ ఎంపిక ఏవిధంగా చేస్తారన్నారు. జులై 10న సీఈవో లెటర్ ఇస్తే తనకు జులై 30 న తనకు ఇన్‌చార్జ్ బాద్యతలు అప్పగిస్తూ తనకు ఎందుకు ఆర్డ ర్స్ ఇచ్చారని ప్రశ ్నించారు. ఎన్నికలు జరుపడానికి కలెక్టర్‌కు అదికారం ఉంది బైలాను అనుసరించి చెపట్టాలి కాని బైలాను అనుసరించకుండా చైర్మన్ ఎన్నిక హడావుడిగా జరిపించారన్నారు. జనరల్ బాడీ తీర్మాణం ప్రకారమే చైర్మన్ ఎన్నిక జరగాలే కాని ఈ విధంగా అడ్డదారుల్లో ఎన్నికలు నిర్వహించటం సరైన పద్దతి కాదన్నారు. ప్రస్తుతం బా ్యంకు డైరెక్టర్‌లు అందరూ కొత్తవారేనన్నారు. తాను గత 20 సంవత్సరాలుగా బ్యాకులో వివిధ పదవులు నిర్వహిస్తున్నామన్నారు. అభివృద్ధి పదంలో నడుస్తున్న బ్యాంకును ఈ విధంగా ఇస్టానుసారంగా వ్యవహరిస్తూ బా ్యంకును నష్టపరిచే విధంగా తీసుకునే చర్యలు మానుకోవాలన్నారు.



# మైనర్లు వాహనాలు నడపటం ప్రమాదకరం

**బాపట్లరూరల్, ఆగస్టు26,ప్రభాతవార్త :** మైనర్లు వాహనాలు నడపటం ప్రమాదకరమని ,మైనర్లు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదానికి గురైతే వాహన యజమానికూడా ముద్దాయి అవుతారని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అదేశాల మేరకు ప్రతి పోలీస్‌స్టేషన్ పరిదిలో అధికారులు నో యాక్సిడెండ్ డే డ్రైవ్ చెపట్టి వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాల్లో మరళా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో ఇసుకతో నింపిన డ్రమ్ములకు రేడియం స్టిక్కర్లు అతికించి వాహన దారులకు అవగాహన కలి ్పస్తున్నామన్నారు. మైనర్లు వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సోంత తల్లిదండ్రులే మైనర్లకు వాహనాలు ఇస్తున్నారన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై సరైన అవగాహన లేని మైనర్లు అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టుపడితే వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అందువలన తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఆయన తెలిపారు.



# ఎస్ఎఫ్ఐ కార్యక్రమాలు అభినందనీయం

**బాపట్లరూరల్, ఆగస్టు26,ప్రభాతవార్త :** ఎస్ఎఫ్ఐ సమాజసేవ చేయడమే కాకుండా స్వాతంత్ర ధినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అనేక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి ఎస్ నిరంజన్ తెలిపారు. స్థానిక సరస్వతి మెమోరియల్ బాలికల పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ యూటిఎఫ్,జనవిజ్ఞాన వేధికఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర ధినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో శనివారం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒడుదుగులను ఎదుర్కొంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సంక్షేమం కోసం పోరాడటమే కాకుండా నిరంతరం మారుతున్న సమాజంలో విద్యార్థులకు కీలక పాత్ర అని అటువంటి విద్యార్థులు మంచి ప్రవర్తనతో సమాజానికి బాధ్యతతో చదువుకుంటూ ముందుకు సాగాలన్నారు. తమ జీవిత అశయాలల్లో ప్రతి విద్యార్థి సమాజానికి సహాయపడాలన్నారు. ప్రస్తుత కాలంలో కార్పొరేటీకరణలో వస్తున్న మార్పులకు విద్యార్థులల్లో అనేక పెడదోరణిలు వస్తున్నాయన్నారు. వీటిని అదిగమించి విద్యార్థులను సరైన మార్గంలో ఎస్ఎఫ్ఐ తమ వంతు బాద్యతలను నిర్వహించటంలో ముందుంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు సాంస్కృతిక రంగాల్లో రాణించాలన్నారు. అనేక అవకాశాలు ఆయా రంగాల్లో ఉన్నాయన్నారు. ఇటువంటి అవకాశాలను ఎస్ఎఫ్ఐ నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు భాస్కర్,వివిధ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల కో అపరేటీవ్ అర్బన్ బ్యాంకు చైర్మన్‌గా జి.వెంకటేశ్వరరావు ఎకగ్రీవ ఎన్నిక

**బాపట్ల ఆగస్టు26,ప్రభాతవార్త :** బాపట్ల కో అపరేటీవ్ అర్బన్‌బ్యాంకు నూతన చైర్మన్ ఎంపిక ఎకగ్రీవంగా జరిగింది. స్థానిక అర్బన్ బ్యాంకులో శనివారం చైర్మన్ ఎంపికకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చైర్మన్ పదవికి గర్నెపూడి వెంకటేశ్వర్లు ఒక్కరే నామినేషన్ దాఖలు చేయగా ఎన్నికల అధికారులు ఆయన నామినేషన్‌ను పరిశీలించి ఎకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. జి.వెంకటేశ్వర్లును చైర్మన్ అభ్యర్ధిగా బ్యాంకు డైరెక్టర్ నగేష్ ప్రతిపాదించగా మరో డైరెక్టర్ బొమ్మిశెట్టి మురళీ ఆయనను బలపర్చాడు,ఎన్నికల అధికారి కె.లలిత కుమారి,మురళీ మోహన్ రెడ్డి అసిస్టెంట్ రిజిస్టార్ రేపల్లెలు చైర్మన్ పదవికి రెండవ అభ్యర్ధి లేకపొవడంతో వెంకటేశ్వరరావును కో అపరేటీవ్ అర్బన్ బ్యాంకు చైర్మన్‌గా ఎన్నికైనట్లు అమె తెలిపారు. నూతనంగా ఎంపికైన చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి తన వంతు గా తన తోటి డైరెక్టర్‌ల సహాయ సహకారాలతో కృషి చేస్తానన్నారు. బ్యాంకు డైరెక్టర్‌లు అందరూ తనకు సహకరించాలని ఆయన కోరారు. బా ్యంకు డైరెక్టర్‌లు 8 మందికి గానూ 7 మాత్రమే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు బొమ్మిశెట్టి హారినాధమురళీ,అనంత నగేష్‌బాబు,ఇనపగొళ్ళ రంగారావు,బి.వి.శాస్త్రీ,జోగి అనందరావు,కె.ఉమామహేశ్వరరావు,అఫీస్ సెక్రటరీ ఏ.రామగోపాల్,డైరెక్టర్‌లు,బా ్యకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విలక్షణ గ్రంధ రాజం "రాఘవ పాండవీయం"

**-ఏపి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్**

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** మహాకవి పింగళి సూరన్న విరచిత ధ్వర్థికావ్యము,కవి భావప్రకాశికా వ్యాఖ్య సహితమైన "రాఘవ పాండవీయం" తెలుగు సాహిత్య గొప్పదనాన్ని తెలియజేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ అభిభాషించారు. శనివారం సాయంత్రం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై "రాఘవ పాండవీయం" గ్రంధావిష్కణ సభ ఘనంగా నిర్వహి ంచారు .సాహిత్య పరంగా రాఘవ పాండవీయం పద్య కావ్యంలో రామాయణం,భారతం కథలు ప్రమాణికంగా రాసిన ఏకైక విలక్షణ కవి పింగళి సూరన్న అని ప్రస్తుతించారు. రాఘవ పాండవీయం గ్రంథం తెలుగు భాష కీర్తిని ఇనుమడింప చేసిందన్నారు. బ్రహ్మశ్రీ నిష్మల సుబ్రహ్మణ్య శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు. కవి కుల తిలక భాష్యకారాచార్యులు గ్రంధంపై వ్యాఖ్యాతగా వ్యవహరించారు. బ్రహ్మశ్రీ డాక్టర్ అన్నదానం వెంకట సుబ్రహ్మణ్యం గ్రంధ సమీక్ష చేశారు. కార్యక్రమంలో గ్రంధ ముద్రణ ద్రవ్య దాతలు చామర్తి పార్ధానంద ప్రసాద్ సత్య వరలక్ష్మీ దంపతులు,భాషా ప్రవీణ చిలుమూరు రామలింగేశ్వరరావు,డాక్టర్ ఉయ్యూరు లక్ష్మీనరసింహారావు,దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య,పలువురు కవులు,సాహిత్యవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ కేసు నమోదు

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది



**కారంపూడి, ఆగస్టు 26:** మండలంలోని పేటసన్నిగండ్ల గ్రామ పరిధిలో ఉన్న సినిమాహాలు సెంటర్లో డెంగ్యూ కేసు నమోదైంది. ఆ ప్రాంతానికి చెందిన గణిత ధనుష్ గత 20 రోజుల నుంచి తీవ్రమైన జ్వరంతో ఇబ్బందులకు గురవుతున్నాడు . పిడుగురాళ్లలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించినా జ్వరం తగ్గకపోవడంతో శనివారం నరసరావుపేటలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు వైద్య పరీక్షలు జరిపి ధనుష్‌కు డెంగ్యూ వ్యాధి సోకినట్లు నిర్ధారించారని ధనుష్ పిన్ని రమాదేవి విలేకరులకు తెలిపింది. పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్ సిబ్బందితో మురుగు కాలువల్లో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించి ఆ ప్రాంత వాసులను విచారించారు. జ్వరంతో ఎవరైనా ఇబ్బందులకు గురవుతున్నారా అని పూర్తి స్థాయిలో విచారించారు. జ్వరం సోకినట్లు ఎవరైనా ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ విషయంపై గాదెవారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి ఆంజనేయులునాయక్‌ను వివరణ కోరగా.. తమకు ఎవరూ ఇంత వరకు సమాచారం ఇవ్వలేదని, అక్కడ డెంగ్యూ ఎందుకు వచ్చిందో తమకు తెలియదని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు దోమలు ఎక్కువగా ఉండడం కారణంగా మలేరియా, డెంగ్యూ వ్యాధులు సోకుతున్నా వైద్యాధికారులు మాత్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. ఆ ప్రాంతంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించి వైద్య సేవలందించాలని ప్రజలు కోరుతున్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



**మాచర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని డీఎఫ్‌వో రామచందర్ అన్నారు. పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తున్న కృషి అసాధారణమని కొనియాడారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు చేసేలా ప్రోత్సహిస్తున్నారు. ఎన్నో పేరొందిన కంపెనీలు తమ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. విద్యార్హతను బట్టి ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించేలా చేస్తున్నారన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగంలో రాణించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. అనంతరం 15 కంపెనీలు ప్రతినిధులు తమ ఇంటర్వ్యూలను నిర్వహించారు. మొత్తం 510 మంది నిరుద్యోగులు ఈ జాబ్‌మేళాకు హాజరయ్యారు. వీరిలో 156 మంది ఉద్యోగాలు సాధించారు. ఆయా కంపెనీల ప్రతినిధులు ఉద్యోగాలు పొందిన వారికి ఉద్యోగ ధృవీకరణ పత్రంలు అందించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఐసీఏఎస్ సాధించిన వెల్దుర్తి మండలం శిరిగిరిపాడుకు చెందిన కళ్లం శ్రీకాంత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, జిల్లా ఏపీఎస్ఎస్‌డీసీ అధికారి సంజీవరావు, డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్, న్యూటన్స్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, స్పెషలాఫీసర్ గబ్రూనాయక్, జడ్పీటీసీ మల్లుస్వామి, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు అనూష, ఎంప్లాయిమెంట్ అధికారి పద్మ, ఎంపీడీవోలు ప్రసాద్, కోటేశ్వరరావు, సమతావాణి, కళాశాల డైరెక్టర్లు మహేశ్వరరెడ్డి, నాగూర్‌వలి, చుండూరి వెంకటేశ్వర్లు, రామాంజినేయులు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు సక్రమంగా జరిగాయి

### - రికార్డుల్లో పొరపాట్లపై రూ. 30 వేల జరిమానా - ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్



**మాచర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త:** మండల పరిధిలో 2022-23 సంవత్సరానికి సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు సక్రమంగా జరిగాయని ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ అన్నారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధిహామీ పనులు ప్రజావేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో 483 పనులకు గాను రూ. 6,54,29,170లు వెచ్చించినట్లు చెప్పారు. ఈ పనులకు సంబంధించి ఈనెల 11 నుంచి 25వ తేదీ వరకు సామాజిక తనిఖీల బృందం సోషల్ ఆడిట్ నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రజావేదిక నిర్వహించామన్నారు. రికార్డుల్లో పొరపాట్లు ఉండడంతో రూ. 30 వేల జరిమానా విధించామన్నారు. పనులు సక్రమంగా ఉన్నట్లు చెప్పారు. ఈ ప్రజావేదికలో విజిలెన్సన అధికారిణి విజయలక్ష్మి, ఎంపీడీవో కోటేశ్వరరావు, ఏపీడి సురేంద్రకుమార్, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ విజయకుమారి, ఎస్‌పీఆర్ బుజ్జి, ఏపీవో నాగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మదర్‌థెరిస్సా సేవలు మరువలేనివి

### మున్సిపల్ కమిషనర్ రమణబాబు



**మాచర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త:** అనాధలు, వృద్ధులు, వ్యాధి గ్రస్తులకు మదర్‌థెరిస్సా చేసిన సేవలు మరువలేనివని మున్సిపల్ కమిషనర్ రమణబాబు అన్నారు. మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యాన శనివారం మాచర్ల పట్టణంలో మదర్‌థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సీఎం కాన్వెంట్‌కు ఎదురుగా ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ విశ్వమాతగా నిలిచి భారతరత్న అవార్డు పొందిన మహనీయురాలు మదర్‌థెరిస్సా అని కొనియాడారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి చైర్మన్ కసిరెడ్డి శాంతిరెడ్డి, జక్కిరెడ్డి చిన్నపురెడ్డి, గాదె కిరీటిరెడ్డి, విజయలక్ష్మి, సత్యనారాయణరెడ్డి, సిస్టర్ అనిత తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కొప్పునూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో కూడా మదర్‌థెరిస్సా జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి మదర్‌థెరిస్సా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఐవి నాగమణి, ఆర్ ప్రసాదరావు, పౌలురాజు, శ్రీనివాసరావు, మధుబాబు, కెవి నారాయణ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# రచ్చమలపాడులో బొడ్రాయి ప్రతిష్ట



**మాచర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలంలోని రచ్చమలపాడులో శనివారం బొడ్రాయి ప్రతిష్టను వైభవోపేతంగా నిర్వహించారు. తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి ఈ వేడుకలకు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు కక్షలకు దూరంగా ఉండి ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# ఇంటింటికి రాహుల్‌గాంధీ సందేశం



**దుర్గి, ఆగస్టు 26, ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ వై.రామచంద్రారెడ్డి ఇంటింటికి తిరిగి రాహుల్‌గాంధీ సందేశాన్ని చేరవేశారు. శనివారం పార్టీ శ్రేణులతో కలసి ఆత్మకూరు, పోలేపల్లి, తేరాల, రాయవరం గ్రామాలలో పర్యటించి ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహబూబ్‌నగర్ కాలనీ, తేరాల గ్రామాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఆయా గ్రామాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. 500 కుటుంబాలను కలసి రాహుల్‌గాంధీ సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ కొమ్ము కోటేశ్వరరావు, బీసి సెల్ వంగపాటి నాగరాజు, దొడ్డ శ్రీనివాసరావు, పార్టీ దుర్గి మండల అధ్యక్షులు చిమటా వెంకటేశ్వర్లు, దేశం ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# జగనన్న కాలనీ సందర్శించిన హౌసింగ్ డిఈ శ్రీనివాస్



**నూజెండ్ల, ఆగస్టు26, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్లలోని వైఎస్సార్ జగనన్న కాలనీలో ఫేస్1 కింద ఇల్లు మంజూరై నిర్మించుకోకుండా ఆగిపోయిన లబ్ధిదారులకు ఆక్షన్ 3లో బాగంగా కాంట్రాక్టర్ నిర్మించే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించి వైఎస్సార్ జగనన్న ఫేస్1 కాలనీను శనివారం హౌసింగ్ డిఈ శ్రీనివాస్ సందర్శించి లబ్ధిదారులకు సూచనలు అందజేశారు. అంగీకారం తెలిపితే ఆక్షన్ 3లో ప్రభుత్వం అందించిన సూచనల మేరకు ఇళ్ళు నిర్మించడానికి కాంట్రాక్టర్ ముందుకు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ యలమంద వర్కిఇన్స్ పెక్టర్ ముక్కంటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కుబడిగానే మండల సర్వసభ్య సమావేశం



**నూజెండ్ల, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని ఎంపిపి మేడం జయరామిరెడ్డి అన్నారు. నూజెండ్ల మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన శనివారం జరిగింది. గ్రామాల్లోని పలు సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా గ్రామాల్లో విద్యుత్ సమస్య పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదని ప్రస్థావించారు. ఇదిలా ఉంటే సమావేశానికి పలు శాఖలకు చెందిన అధికారులు హాజరుకాకపోవడంతో ఎంపిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు కాని అధికారులకు నోటీసులు పంపాలని ఎంపిడివోకు సూచించారు. సమావేశంలో ఎంపిడివో వీరభద్రాచారి, తహశీల్దార్ మధుబాబు, వ్యవసాయాధికారి సుగుణాబేగం, సొసైటీ ఛైర్‌పర్సన్ పిచ్చిరెడ్డి, వైకాపా నాయకులు జడ్డా రామయ్య, సర ్పంచ్‌లు ముత్తినేని సుబ్బారావు, శ్రీనివాసరావు, గాదె నాగార్జునరెడ్డి, కాశుల లక్ష్మయ్య, నాగరాజు, మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట కోత ప్రయోగాలపై ఆర్బికే సిబ్బందికి శిక్షణ



**నూజెండ్ల, ఆగస్టు26, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల ఆర్బికే నందు మండల వ్యవసాయ అధికారిణి షేక్ సుగుణాబేగం గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంట కోత ప్రయోగాల వల్ల వచ్చిన దిగుబడి ఆధారంగా ఉచిత పంటల భీమా పధకం అమలు పరచడం జరుగుతుందని చెప్పారు. గ్రామాన్ని యూనిట్‌గా ఎంపిక చేసి కోత ప్రయోగాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వీటిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌వో నాగ శ్రీనివాసరావు, ఏఈవో ఎల్ ఎలీషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈపూరు ప్రభుత్వ వైద్యశాల తనిఖీ



**ఈపూరు, ఆగస్టు26, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఈపూరు గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాలను స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు అందించే వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న వైద్యశాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# సేవకు ప్రతిరూపం మధర్ థెరిస్సా



**వినుకొండ, ఆగస్టు26, ప్రభాతవార్త:** అబ్దుల్ కలామ్ థెరీసా సేవా సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక నిర్మల హై స్కూల్ నందు మధర్ థెరిస్సా జయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సొసైటీ ఫౌండర్ చందోలు నాగమణి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మధర్ థెరిసా ్స సమాజానికి, పేదలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆమె స్ఫూర్తిగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిస్టర్ సిద్ధార్థి, సిస్టర్ కాస్పర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ హాస్పిటల్స్‌లో స్టెంట్ లేకుండా యాంజియోప్లాస్టీ చికిత్స



**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** నరసరావుపేట మహాత్మగాంధీ హాస్పిటల్స్‌లో గుండె పోటు వచ్చిన వ్యక్తికి స్టెంట్ లేకుండా అరుదైన యాంజియోప్లాస్టీ చికిత్స నిర్వహించారు. శనివారం వివరాలను వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. 58సంవత్సరాల కృష్ణమోహన్ అనే టీచర్ 12గంటల ఛాతి నొప్పిని భరించి బాధను భరించలేక వైద్యశాలకు చికిత్స కొరకు వచ్చారు. వైద్య పరీక్షలు నిర్వహించి గుండె పోటుగా నిర్ధారించారు. యాంజియోగ్రామ్‌లో ఒక రక్త నాళం పూర్తిగా మూసుకుపోయిందని గుర్తించి యాంజియో ప్లాస్టీ చేయాలని నిర్ణయించారు. స్టెంట్ అమర్చకుండా (డిసిబి) డ్రగ్ కోటెడ్ బెలూన్ ద్వారా చికిత్స చేయడం జరిగిందని డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ చికిత్సలో రక్త నాళం మరల మూసుకు పోయే అవకాశాలు బాగా తక్కువుగా ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు రక్తం పలుచబడటానికి ఇచ్చే మందులను తక్కువ మోతుదులో తక్కువ కాలం ఇస్తే సరిపోతుందని, కేవలం మెట్రో నగర్‌లకు మాత్రమే అందుబాటులోఉండే ఇటువంటి చికిత్స మహాత్మగాంధీ హాస్పిటల్స్‌లో అందిస్తున్నామని వినియోగించుకోవాలని వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డిఈ సందర్భంగా పల్నాడు ప్రాంత ప్రజలను కోరారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ట్రైసైకిల్ అందజేత



**మాచర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన దివ్యాంగుడైన రాజారత్నంకు శనివారం పట్టణంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యాన రూ. 9 వేల విలువజేసే ట్రైసైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా రాజారత్నం సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, శ్రీసత్యసాయి విద్యా విహార్ పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, సేవా సమితి సభ్యులు కాలంగి కిరణ్‌కుమార్, జల్లా సురేష్, వేముల నరేంద్ర, వెంకటేష్, కుక్కంటి నాగకుమార్, నితిన్‌సాయి పాల్గొన్నారు.

# తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు

**రొంపిచర్ల, ఆగస్టు 26 ప్రభాతవార్త :** స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్( ఐఐసి) ఆధ్వర్యంలో సెషన్ ఆన్ ఏంజల్ ఇన్వెస్టమెంట్ విసి ఫండింగ్ ఆపర్చునిటి ఫర్ ఎర్లీస్టేజ్ ఎంటర్ ప్రేనియర్స్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి బ్యాంక్ ప్రతినిధిగా శ్రీనివాస కళ్యాణ్ హాజరు అయ్యారు. బ్యాంకులు ఏ విధంగా అంకుర సంస్థలకు ఆర్థిక సహాయం చేస్తుంది, ఎటువంటి ప్రోత్సాహం ఇవ్వటం జరుగుతుంది అనే అంశాలు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు తగిన ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.మహమ్మద్, పద్మావతి, రెడ్డిబాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు విమర్శలు చౌకబారుగా ఉన్నాయి



**నరసరావుపేట టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** ఎంపీ, వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి ప్రెస్‌మీట్ పై టిడిపి నాయకులు చేసిన విమర్శలు చౌకబారుగా ఉన్నాయని అధికార పార్టీ నాయకులు వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు షేక్ ఖాదర్‌బాషా, కందుల ఎజ్రా, ఈఎం స్వామి, పాలపర్తి వెంకటేశ్వరరావు, మాడిశెట్టి మెహన్, రాంబాబులు అన్నారు. పురపాలక సంఘ పరిధిలో అక్రమాలు అంటూ బిసీ నాయకులకు అన్యాయం అంటూ చేసే విమర్శలు హాస్యస్పందంగా ఉన్నాయని వారు తెలిపారు. నరసరావుపేటను జిల్లా కేంద్రంగా చేసిన ఘనత తమ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి దక్కుతుందన్నారు. టిడిపి హాయంలో జరిగిన అవినీతి, దోపిడిని స్థానిక ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు.పట్టణ పరిధిని పెంచి శివారు ప్రాంతాలు కలుపుకునే కార్యక్రమం వైకాపా నిర్వహిస్తే దానిపై కోర్టుకు వెళ్లింది టిడిపి అని తెలిపారు. ఊరికే ఉత్తుత్తి ఆరోపణలు విమర్శలు చేయటం కాదని రాజకీయాలలో హుందగా ఉండి నిజమైన, సాక్ష్యలతో ప్రజలకు తెలిపే విధంగా టిడిపి మాట్లాడాలనివారు హితువు పలికారు. వైకాపా నాయకులపై విమర్శలు చేసే వారికి కనీస అర్హత ఉండాలని, స్థాయి మరిచి విమర్శలు చేస్తే ప్రజలు సహించబోరని తెలిపారు. అసలు నియోజకవర్గానికి టిడిపి నాయకుడు ఎవరో తెలియని అయోమయం బ్యాచ్ ఇక్కడ మాట్లాడటం విడ్డురంగా ఉందని వైకాపా నాయకులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్‌లు షేక్ ఖాదర్‌బాషా, కందుల ఎజ్రా, ఈఎం స్వామి, పాలపర్తి వెంకటేశ్వరరావు, మాడిశెట్టి మెహన్‌రాంబాబు తదితరులు అన్నారు.

# పట్టణంలో నూతన అర్బన్ ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన



**నరసరావుపేట టౌన్, ఆగస్టు 26 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రామైన నరసరావుపేట పట్టణంలో మరొక అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రానికి జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు శంకుస్థాపన చేసారు. శనివారం స్థానిక పెద్ద చెరువు 1వ లైన్‌లో కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా కార్యక్రమంలో వారు మాట్లాడారు. పట్టణానికి రెండు నూతన అర్బన్ హెల్త్ సెంటర్‌లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. గత నెలలో బాబాపేటలో ఒక కేంద్రాన్ని ప్రారంభించుకోవటం జరిగిందన్నారు. ప్రస్తుతం 2వ హెల్త్ సెంటర్‌కు భూమిపూజ చేసామని తెలిపారు. జనవరి-24 నాటికి నిర్మాణ పనులు పూర్తి చేసుకుని స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు మరింత వైద్య సేవలు మెరుగుగా అందించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కమీషనర్ రామ్మోహనరావుతో పాటు జిల్లా వైద్యశాఖధికారులు, స్థానిక వైకాపా నాయకులు ఉన్నారు.

# మదర్ థెరిస్సా సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శం

### : ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి



**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మదర్ థెరిసా ్స సేవలు అభినందనీయమని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక పల్నాడు బస్టాండ్ సెంటర్‌లోని మదర్ థెరిస్సా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళిని ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సింగారాజు సాయికృష్ణ, డాక్టర్ నాగోతు ప్రకాష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవలకు ప్రతిరూపం మదర్‌థెరిస్సా అని తెలిపారు. యుగోస్లోవియా దేశంలో జన్మించి ఉన్నత విద్యను ఆమె అభ్యసించారని పేర్కొన్నారు. ఇండియాకు వచ్చి కలకత్తాలోని మురికివాడలలో నివసిస్తున్న అనాధలను అక్కున చేర్చుకుని వారిని అదుకోవడమే కాకుండా కుష్ఠు రోగులకు సైతం వైద్య సహాయం అందించారని తెలిపారు. దేశంలో ఎన్నో అనాథ, వృద్ధాశ్రమాలను స్థాపించి నిరుపేదలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. గొప్ప సేవామూర్తి మదర్ థెరిస్సా సేవలను గుర్తించి భారతప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన భారతరత్నను, నోబెల్ అవార్డును ప్రధానం చేసారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. అనంతరం డాక్టర్ నాగోతు ప్రకాష్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించి ఉచిత వైద్య సేవలనందించారు. కార్యక్రమంలో పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, రాయల శ్రీనివాసరావు, దుర్గాబాబు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అధికారులకు ప్రశంసాపత్రాలు



**నరసరావుపేట, ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఆర్టీసీ అధికారులకు ఉత్తమ ప్రతిభా అవార్డులను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అందజేశారు. ఆర్టీసీ అధికారులుగా సేవలందిస్తున్న డిపిటివో ఆర్టీసీ అధికారిగా సేవలందిస్తున్న ఎం.జె.వి.ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్.వి.శ్రీనివాసరావు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్టీసీ అధికారులకు ప్రశంసాపత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సేవలను గుర్తించి ప్రశంసాపత్రాలను అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా తమ విధుల నిర్వహణలో సహకారం అందిస్తున్న అధికారులకు, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహంకాళి అమ్మవారి దేవస్థానానికి రూ.1లక్ష విరాళం


**నరసరావుపేట, ఆగస్టు 26 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో త్వరలో ప్రారంభించనున్న పునర్నిర్మాణ పనులకు శనివారం రూ.1లక్షలను ఆలయ ఇవో టి సుధాకరరెడ్డికి దాతలు అందించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దాత పొలిమేర వెంకటరెడ్డి- విజయకుమారి దంపతులు విరాళం అందచేసారు.ఆలయ పునర్నిర్మాణ పనులకు సహకారం అందిస్తున్న దాతలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఆలయ ఇవో సుధాకరరెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసం ఆగస్టు1 శుక్రవారం అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అసక్తి ఉన్న భక్తులు ఈ నెల 30న బుధవారం లోపు తమ పేర్లు దేవస్థాన కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఇవో సుధాకరరెడ్డి సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దిరెడ్డి నరసింహారెడ్డి, పునూరి కోటిరెడ్డి, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు సినిమాకు ప్రత్యేక గుర్తింపు

## విజేతలందరికీ అభినందనలు: దిల్ రాజు

69వ జాతీయ అవార్డుల విజేతలకు అభినందనలు అని ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ప్రకటన చేశారు. జాతీయ ఉత్తమ నటుడు అవార్డు పొందిన అల్లు అర్జున్‌గారికి అభినందనలు తెలిపారు. తొలిసారి ఒక తెలుగు హీరోకి జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావటం అల్లు అర్జున్‌గారికి తెలుగుచిత్ర పరిశ్రమకు గ్రేట్ మూమెంట్ అన్నారు. జాతీయ అవార్డులు పొందిన ఆర్‌ఆర్‌ఆర్ టీంకు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. రాజమౌళిగారు ప్రతిసినిమాతో తెలుగు



సినిమాను మరోస్థాయికి తీసుకెళ్తున్నారని అన్నారు.. దేవిశ్రీ ప్రసాద్‌గారికి స్పెషల్ కంగ్రాట్స్ అన్నారు.. పుష్ప సినిమాతో దేవిశ్రీకి జాతీయ అవార్డు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉప్పెన చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్‌స, దర్శకుడు బుచ్చిబాబు సానా, టీం అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని దిల్‌రాజు పేర్కొన్నారు. కొండపొలం సినిమాలోని పాటకు అవార్డు పొందిన చంద్రబోస్‌గారికి అభినందనలు అన్నారు. మొన్ననే ఆస్కార్ తీసుకొచ్చారని, ఇపుడు నేషనల్ అవార్డు తీసుకోబోతున్నారని అన్నారు.తెలుగు సినిమాకు ఇన్ని అవార్డులు రావటం, ఇవాళ ఇండియన్ సినిమాలో తెలుగు సినిమాకు ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేసిన అందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు.

# జవాన్ సాంగ్ టీజర్ రిలీజ్

కింగ్ ఆఫ్ బాలీవుడ్ షారూఖ్‌ఖాన్ తాజా చిత్రం జవాన్.. సెప్టెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈసినిమాకు సంబంధించి అభిమానులు, ఆడియెన్స్‌కు బాద్‌షా ఎన్నో సర్‌ప్రైజ్‌లు అందించిన సంగతి తెలిసిందే. తాజాగా మరో సర్‌ప్రైజ్‌తో అలరించటానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే జవాన్ ప్రివ్యూ సహా సాంగ్స్‌తో ఆకట్టుకున్న జవాన్ చిత్రం నుంచి నాట్ రామయ్యా..వస్తావయ్యా.. అనే సాంగ్‌ను విడుదల చేయబోతునానరు. ఆ పాటకు సంబంధించిన



సాంగ్ టీజర్‌ను తన సోషల్‌మీడియాలో షారూఖ్ పోస్ట్‌చేశారు.. రీసెంట్‌గా ఆస్క్ ఎస్‌ఆర్‌కె సెషన్‌లోపాల్గొన్న కింగ్‌ఖాన్ ఈ విషయాన్ని తెలిపారు. దీంతోసోషల్‌మీడియాలో ఈ విషయం తెగ వైరల్ అవుతోంది.. ఇప్పటికే జవాన్ నుంచి దుమ్మే దులిపేలా.. అనే పాటతో పాటు చలోనా ..అనే రొమాంటిక్ సాంగ్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా మూడో పాట నాట్ రామయ్యా..వస్తావయ్యా. ను రిలీజ్ చేస్తున్నారు. దీంతో సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరుగుతున్నాయి.. ఈసాంగ్‌కు సంబంధించిన టీజర్‌ను విడుదల చేస్తున్నామని తెలిపారు. నాట్ రామయ్యా ..వస్తావయ్యా. బై.లవ్ యు ఆల్ అంటూ షారూఖ్ పేర్కొన్నారు.

# ఈ విజయం కాన్ఫిడెన్స్ ఇచ్చింది

## -'బెదురులంక 2012' సక్సెస్‌మీట్‌లో హీరో కార్తికేయ

యువ హీరో కార్తికేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించిన సినిమా బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.యువరాజ్ సమర్పణలో రవీంద్ర బెనర్జీ ముప్పానేనినిర్మించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. శుక్రవారం విడుదలైన ఈచిత్రం మంచి స్పందన అందుకుంది.. ఈ సందర్భంగా యూనిట్ శనివారం సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. హీరో కార్తికేయ మాట్లాడుతూ, మనం అనుకున్న సినిమా హిట్ అయినపుడు, సినిమాలు వస్తాయి, మంచి కథలు వస్తాయన్నారు. అవి పక్కన పెడితే బెదురులంక 2012 విజయం జీవితంలో నాకు కాన్ఫిడెన్స్ ఇచ్చిందన్నారు. ఈకథ విన్న తొలిరోజు నుంచి ఏది అయితే కథలో వర్కవుట్ అవు



తుంది? ప్రేక్షకులకు నచ్చుతుంది? అనుకున్నానో..వాటికి మంచిపేరు వచ్చిందన్నారు. సెకండాఫ్ అంతా నవ్వుతూ ఉన్నామని,చివరి 45 నిముషాలు నవ్వుతూనే ఉన్నామని ముక్తకంఠంతో అందరూ చెబుతున్నారని అన్నారు. కొత్త ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆదరించినపుడు మనం తీసుకునే నిర్ణయాలపై మనకు కాన్ఫిడెన్స్ వస్తుందనానరు. నాకు ఎంతో సపోర్ట్‌చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు థాంక్స్ అన్నారు. బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ, ఈచిత్రం విజయవంతం కావటం చాలా సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ, ఈ విజయం వెనుక టెక్నీషియన్లు కూడ ఉన్నారన్నారు.. వాళ్లకూ థాంక్స్ అన్నారు. మా సినిమా ఇంకా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమలో ఆటో రామ్‌ప్రసాద్,నటుడు రాజ్‌కుమార్ కసిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ నిర్మాత దుర్గాతోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# నా కెరీర్‌లో ఇలాంటి గొప్ప సినిమా చేయలేదు

స్టార్ కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ చంద్రముఖి2.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో అలరించనున్నారు.. సీనియర్ డైరెక్టర్ పి.వాసు ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలతోపాటు భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మిస్తున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈసినిమాను నిర్మిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా చంద్రముఖి2 సినిమాను సెప్టెంబర్ 15న

## 'చంద్రముఖి 2' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో కంగనా రనౌత్

విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో రాఘవ లారెన్స్ మాట్లాడుతూ, తన ప్రతిసినిమా కార్యక్రమంలో డాన్స్‌చేసే వికలాంగుల గురించి ఆయన ముందుగా మాట్లాడారు. ఈసందర్భంగా లారెన్స్ నిర్వహిస్తున్న చారిటీ సంస్థకు నిర్మాత సుభాస్కరన్ రూ.కోటి విరాళం ప్రకటించారు.. దీనిపై లారెన్స్ స్పందించారు.. సుభాస్కరన్‌గారు చూడటానికి సీరియస్‌గా కన్పిస్తారు కానీ, చిన్నపిల్లాడి మనస్తత్వం ఆయనది అని అన్నారు. ప్రతిఒక్కరినీ ప్రేమగా పలకరిస్తారని అన్నారు. ఎంతో పెద్ద మనసుతో చారిటీకి రూ.కోటి విరాళం అందించారని తెలిపారు. కంగనా రనౌత్ మాట్లాడుతూ, నేను నటిగా కెరీర్ స్టార్ట్ చేసి ఇన్నేళ్లలో చంద్రముఖి 2 లాంటి గొప్ప



సినిమా చేయలేదన్నారు. అసలు నాకు అవకాశం కావాలని ఎవరినీ అడగలేదని, తొలిసారి డైరెక్టర్ వాసుగారినే అడిగానని అన్నారు. ఈసినిమాలో వాసుగారు నా పాత్రతోపాటు ప్రతి పాత్రకు ఇంపార్టెన్స్ ఇస్తూ ఎంతో అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. ఈసినిమా క్రెడిట్ అంతా ఆయనకే దక్కుతుందన్నారు. లారెన్స్ మాస్టర్ కూడ చాలా మందికి పెద్ద ఇన్‌స్పిరేషన్ అన్నా రు. ఎంతో మంచి మనసున్న వ్యక్తి అని అన్నారు. ఈచిత్రం మంచి విజయాన్ని సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు పి.వాసు, ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి, కమెడియన్ వడివేలు తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా ఆస్కార్, జాతీయ అవార్డుల విజేత ఎంఎం కీరవాణిని లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ ఘనంగా సత్కరించారు.

vaartha.com



లేటెస్ట్ ఫొటోషూట్: రకుల్‌ప్రీత్‌సింగ్

# 'సికాడా' ఫస్ట్‌లుక్ పోస్టర్

తెలుగులో ప్రస్తుతం పాన్‌ఇండియన్ ప్రాజెక్టులు రూపొందుతున్నాయి. ఈ క్రమంలోనే అందరినీ ఓ కొత్త కాన్సెప్ట్‌తో పలకరించేందుకు సికాడా అనే చిత్రం రాబోతోంది. ఒకే టైటిల్, ఒకే కథ, 4 విభిన్న భాషలు, 24 విభిన్న ట్యూన్స్‌తో రాబోతునన ఈ మూవీ విడుదలకు ముందు సంచలనాలు సృష్టించేలా కన్పిస్తోంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శఖుడు చందూ మొండేటి, యంగ్ హీరో సోహెల్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈఫస్ట్‌లుక్ పోస్టర్,



నటీనటుల లుక్స్, గెటప్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి.. సికాడా యూనిట్‌లో అంతా కొత్తవారే.. శ్రీజిత్ ఎడవనా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. తీర్నా ఫిల్మ్స్ అండ్ ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వందనా మీనన్, గోపకుమార్ .పి నిర్మిస్తున్న ఈచిత్రంలో రజిత్ సిఆర్, గాయత్రి మయూర, జైస్ జోస్ ప్రధానపాత్రలు పోషించారు. ఈచిత్రం షూటింగ్ బెంగళూరు, అట్టపాడి, వాగమోన్, కొచ్చి తదితర ప్రాంతాల్లో జరిగింది.. తెలుగు భాషలోనే కాకుండా కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో కూడ ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. శ్రీజిత్ ఎడవనా సంగీత దర్శకుడిగా పలు చిత్రాలకు పనిచేశారు. ఇపుడు సికాడాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈసినిమా పాటలకు రవితేజ అమరనారాయణ అద్భుతమైన సాహిత్యం అందించారు. త్వరలోనే ఈచిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# మంచి సందేశంతోపాటు కమర్షియల్ ఎలిమెంట్స్:

## -'ఓటు' టీజర్ లాంచ్‌లో యూనిట్ సభ్యులు

హృతిక్ శౌర్య హీరోగా పరిచయం అవుతున్న చిత్రం ఓటు.. ఫ్లిక్ నైన్ స్టూడియోస్ నిర్మాణంలో రవి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు.. మనదేశంలో కుల, మత ప్రాంతీయ అభిప్రాయబేధాలు లేకుండా జరుపుకునే ఏకైక పండుగ. ఎన్నికల పండుగ.. అనే డైలాగ్‌తో టీజర్ మొదలై ఆద్యంతం ఆకట్టుకుంది.. టీజర్‌లోపొలిటికల్ ఎలిమెంట్స్‌తోపాటు ఫ్యామిలీ, లవ్ ఎమోషన్స్ కూడ అలరించాయి... టీజర్‌లాంచ్ ఈవెంట్‌లో హృతిక్ శౌర్య మాట్లాడారు.. దర్శకుడు రవిగారు నాపై నమ్మకం పెట్టారన్నారు. ఆయనకు



కృతజ్ఞతలు అన్నారు. చాలా ముఖ్యమైన కథ అన్నారు. గోపరాజుగారు ఇందులో ముఖ్యపాత్ర చేయటం మాకు ఎంతో బలాన్ని ఇచ్చిందన్నారు. తన్వి చాలా బ్యూటిఫుల్‌గా నటించిందన్నారు. సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ, వరుణ్‌తేజ్ తర్వాత అంత పెద్ద హైట్ ఉన్న హీరో ఇంకెవరూ రారేమో అనుకున్నపుడు హృతిక్ శౌర్య వచ్చారన్నారు (నవ్వుతూ). తన ఎత్తుకు తగ్గట్టు హైట్స్‌కు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. ఈసినిమా ద్వారా సమాజానికి ఇచ్చే సందేశం ఏంటో టైటిల్‌లోనే తెలుస్తుందన్నారు. ఓటుకు డబ్బులు అడుక్కునే స్థాయికి దిగజారిపోయే పరిస్థితి ఉన్న సమాజానికి వెన్నుతట్టి లేపాల్సి అవసరం ఉందన్నారు. అందుకు ఇలాంటి సినిమాలు రావాలన్నారు. ఇలాంటి సినిమాను నిర్మించిన యూనిట్‌కు అభినందనలు అని తెలిపారు పాటలు చక్కగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ తన్వి మాట్లాడారు.

# 'హలో బేబీ' మూవీ ప్రారంభం

ఎస్‌కెఎంఎల్ మోషన్ పిక్చర్స్ పతాకంపై కాండ్రేగుల ఆదినారాయణనిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం7 చిత్రం హలోబేబీ... ఈచిత్రం ప్రారంభోత్సవం ప్రముఖ దర్శకుడు యాదవకుమార్ క్లాప్‌తో శనివారం ప్రారంభమైంది.. రాంగోపాల్ రత్నం దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో ఆరోరాశ్రీ హీరోయిన్‌గా ప్రముఖ పాత్రలోనటిస్తోంది. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడారు.. ఇప్పటికీ ఆరు చిత్రాలు నిర్మించామని అననఆనరు. డిస్ట్రిబ్యూటర్‌గా అనేక చిత్రాలను రిలీజ్ చేశానని



తెలిపారు. ఇది నా బ్యానర్‌లో వస్తున్న ఏడవ సినిమా అన్నారు. దర్శకుడిగా రాంగోపాల్ రత్నంను వెండితెరకు పరిచయం చేస్తున్నానని అన్నారు. ఈచిత్రం కథ ఇప్పటి వరకు ఇండియన్ హిస్టరీలో రాలేదన్నారు. ఇలాంటి ఒక కథ చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉన్నానని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, ఇదొక హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ అన్నారు. ఈసినిమాలో నటిస్తున్న హీరోయిన్ ఆరోరాశ్రీ కి మంచి పేరు వస్తుందన్నారు. ఇలాంటి కథతో చలనచిత్ర పరిశ్రమలో అడుగుపెట్టటం ఆనందంగా ఉందన్నారు. ఈ కథ వినగానే కచ్చితంగా చేయాలనే సంకల్పంతోఓ ఈసినిమాను కసితో చేస్తున్నానని తెలిపారు. హీరోయిన్ ఆరోరాశ్రీ మాట్లాడుతూ, ఇలాంటి ఛాలెంజింగ్ క్యారెక్టర్‌తో ముందుకు వెళ్లటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది విభిన్నమైన కథ అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత, దర్శకులకు థాంక్స్ అన్నారు.



శనివారం బెంగళూరులోని ఇస్రో కార్యాలయంలో సైంటిస్టులతో ప్రధాని మోడీ మాటామంతీ..



శనివారం భోపాల్‌లో ప్రధాని మోడీ ప్రసంగాల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్, మధ్యప్రదేశ్ సిఎం చౌహాన్ తదితరులు



## ట్రంప్ మగ్‌షాట్ ఫోటో.. అందంగా ఉన్నారంటూ బైడెన్ సెటైర్

**వాషింగ్టన్,ఆగస్టు 26:** అమెరికా చరిత్రలోనే మగ్‌షాట్ తీయించుకున్న తొలి మాజీ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. దీంతో అధ్యక్షుడు జో బైడెన్ ట్రంప్ మగ్‌షాట్ ఫోటోపై సెటైర్ వేశారు. తాహోలోని వ్యాయామ క్లాస్ నుంచి బయటకు వచ్చే సమయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'ట్రంప్ నిజంగా అందమైన, అద్భుతమైన వ్యక్తి' అని బైడెన్ సెటైర్ వేశారు.అయితే ట్రంప్ జార్జియాలోని ఫుల్టన్ కౌంటీ జైల్లో ఉన్న సమయంలో బైడెన్ నిధుల సేకరణకు సంబంధించి ఇ-మెయిల్‌ను తన మద్దతుదారులకు పంపించారు. మనం ప్రచారాన్ని మొదలుపెట్టినదు ఇంత కంటే మంచిరోజు ఇంకొటిలేదు అంటూ బైడెన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 2020అధ్యక్ష ఎన్నికలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారని అభియోగాలు ఎదుర్కొంటున్న ట్రంప్ జార్జియాలోని ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి లొంగిపోయిన విషయం విదితమే. పోలీసు రికార్డుల కోసం ఆయనకు ఫోటో (మగ్‌షాట్) తీశారు. దీంతో మగ్‌షాట్ తీయించుకున్న తొలి మాజీ అధ్యక్షుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. అరెస్టు అయిన 20 నిమిషాల అనంతరం 2లక్షల డాలర్ల పూచీకత్తుపై ఆయన విడుదలయ్యారు.

## జయహో ఇస్రో తుజే సలామ్ పాటకు పెరిగిన క్రేజ్

**హైదరాబాద్,ఆగస్టు 26 ప్రభాతవార్త :** ప్రకృతిని సమకాలీన సమాజం తీరుతెన్నులు నిశితంగా పరిశీలించి స్పందిస్తేనే ఏ కవి అయినా,రచయితైనా తన కలంచేయను పెరిగి ముందుకు సాగుతుంది.ఖాదర్ అనే అధ్యాపకుడు అంతరిక్షం పరిశోధ సంస్థను ఇతివృత్తంగా గతవదేళ్లుగా సాహిత్య సేవచేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఎస్‌ఏ ఖాదర్ ఇస్రో వేదుదుతున్న పరిశోధనలు రాకెట్ ప్రయోగాలను స్ఫూర్తిగా వైజ్ఞానిక దేశభక్తి గేయం రచించారు. ఇస్రో అధికారిక వెబ్‌సైట్‌లో లోడ్ చేయడంతో వైజ్ఞానిక దేశభక్తి గేయాన్ని ఇస్రో కూడా ఉపయోగిస్తున్నది. 2017 అక్టోబర్ దీపావళినాడు విడుదల చేసిన ఈ పాట అనేక మంది మన్ననలు పొందింది. జయహో ఇస్రో సలామ్ తుజే ఇస్రో అంటూ సాగిపోయే ఇస్రో చరిత్రాత్మక ప్రగతిని ఆవిష్కరిస్తు ఉంటుంది. నల్ల గొండ జిల్లా సూర్యాపేటలో పుట్టిన ఖాదర్ ఆంగ్లభాష బోధిస్తారు.

## సిఎంని రావొద్దని నేనే చెప్పా: మోడీ



**బెంగళూరు, ఆగస్టు 26:** శనివారం ఉదయం బెంగళూరుకు వచ్చిన ప్రధాని మోడీకి స్వాగతం పలికేందుకు కర్ణాటక సిఎం, డిప్యూటీ సిఎం ఇద్దరిలో ఎవరూ హాజరుకాలేదు. మోడీ ఉద్దేశపూర్వకంగానే వారిని ఎయిర్‌పోర్టుకు రావొద్దన్నారని కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అందుకు ప్రధాని నరేంద్ర మోడీనే స్వయంగా స్పష్టత ఇచ్చారు. తనకంటే ముందు కర్ణాటక ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించడంపై మోడీ చాలా బాధకూరు ఉన్నారు. అందుకే ప్రొటోకాల్‌కు విరుద్ధంగా వారిద్దరిని ఉద్దేశపూర్వకంగా ఎయిర్ పోర్టుకు రాకుండా ఆపేశారు. ఇలాంటి రాజకీయాలు హాస్యాస్పదం. చంద్రయాన్-1 విజయం వేళ, 2008లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కంటే ముందు సిఎంగా ఉన్న మోడీ అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్‌కు వెళ్లారు. ఆ విషయాన్ని మోడీ మర్చిపోయారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. దీనిపై మోడీ నుంచి స్పష్టత వచ్చింది. బెంగళూరులోని హాల్ ఎయిర్‌పోర్టు వెలుపల ప్రధాని మాట్లాడుతూ, వారిని రావొద్దనడానికి కారణం చెప్పారు.'బెంగళూరుకు నేను ఏ సమయంలో చేరుకుంటానో కచ్చితంగా తెలీదు. అందుకే ప్రొటోకాల్ విషయంలో గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని ఇబ్బంది పెట్టదల్చుకోలేదు. అందుకే వారిని రావొద్దని చెప్పాను' అని మోడీ వెల్లడించారు. శుక్రవారం గ్రీస్ దేశంలో పర్యటించిన ప్రధాని మోడీ, శనివారం ఉదయం నేరుగా బెంగళూరు వచ్చి, శాస్త్రవేత్తలతో మాట్లాడారు. వారి కృషికి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా చంద్రయాన్-3 ప్రయోగం తీరును ప్రధానికి ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వివరించారు.

## 'రెడ్‌డైరీ' వ్యవహారంలో రాజస్థాన్ సిఎం గెహ్లోట్ రాజీనామా చేయాల్సిందే: అమిత్‌షా



**జైపూర్, ఆగస్టు 26:** రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అక్రమాలు, బ్లాక్ దందాల వివరాలు ఉన్న రెడ్ డైరీ వ్యవహారంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా శనివారం డిమాండ్ చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాజస్థాన్‌లోని గంగాపూర్ నగరంలో నిర్వహించిన సహకార్ కిసాన్ సమ్మేళన్‌లో కేంద్రమంత్రి అమిత్‌షా మాట్లాడారు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర సర్కారు వ్యవసాయ బడ్జెట్‌ను ఆరింతలు పెంచిందన్నారు. అంతేకాకుండా రైతుల సంక్షేమాన్ని దృష్టి పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిందని, అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతులకు, వ్యవసాయ రంగానికి చేసిందేమీ లేదని ఆయన దుయ్యబట్టారు. తన సభా కార్యక్రమంలో గలాభా సృష్టించడానికి కొంతమందిని పంపి నినాదాలు చేయించడం ద్వారా మీకు ఒరిగేదేమి ఉండదని తాను ముఖ్యమంత్రి గెహ్లోట్‌కు చెప్పదలుచుకున్నానని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. ఆయన సభలో ప్రసంగిస్తుండగా కొంతమంది నినాదాలు చేస్తుండడంతో వారిని చూపిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. నిజంగా సిఎంకు ఏమా త్రం సిగ్గున్నా ప్రభుత్వ అవినీతి, అక్రమాలను బయటపెట్టి కలకలం రేపిన రెడ్ డైరీ అంశంపై తక్షణమే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన సవాల్ చేశారు. ఎరుపు రంగు ఎక్కడ కనబడినా ప్రస్తుతం గెహ్లోట్‌సాబ్ గజగజా వణికిపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అయితే ఎరుపు రంగులో ఉన్న సదరు డైరీలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలు, నల్ల వ్యాపారాల లొసగులన్నీ అందులో నిక్షిప్తమై ఉన్నాయని కేంద్రమంత్రి అమిత్‌షా అన్నారు. 2020 జులైలో ఆదాయపు పన్ను అధికారులు కాంగ్రెస్‌నేత ధర్మేంద్ర రాథోడ్ నివాసంలో దాడులు నిర్వహించిన పుడు ఆ ఇంట్లో దాచి పెట్టిన రెడ్ డైరీ బయటపడిందని మంత్రివర్గం నుంచి తప్పించిన రాజేంద్ర గుడా పేర్కొన్నారు. ఆ డైరీలోనే ముఖ్యమంత్రి గెహ్లోట్ అక్రమ ఆర్థిక వ్యవ హారాలన్నీ నిక్షిప్తమై ఉన్నాయని మాజీ మంత్రి రాజేంద్ర గుడా పేర్కొన్న సం గతి విదితమే. ఈ యేడాది చివరలో రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. కిసాన్ సమ్మే ళన్‌లో కేంద్రమంత్రి అమిత్‌షా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో ప్రయో జనాలు చేకూర్చిందని, అలాగే వారి కోసం వివిధ పథకాలు కూడా ప్రారంభించిందన్నారు. ఇదివరకే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగానికి బడ్జెట్ రూ. 22,000 కోట్లు కేటాయించగా, నరేంద్రమోడీ ప్రభుత్వం దాన్ని తొమ్మిదేళ్ల కాలంలో ఆరింతలుగా అంటే రూ. 1,25,000 కోట్లకు పెంచిందని ఆయన అన్నారు. అంతేకాకుండా చాలాకాలంగా పెం డింగ్‌లో ఉన్న రైతులు డిమాండ్‌లను నెరవేర్చిందని, అందులో భాగంగానే రైతులు మేలు చేకూరేలా సహకార సొసైటీలకు ప్రత్యేకంగా ఓ మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసిందని కేంద్ర మంత్రి అమిత్‌షా గుర్తుచేశారు.



## మడగాస్కర్ స్టేడియంలో తొక్కిసలాట.. 13 మంది మృతి, 107 మందికి గాయాలు

**అంటానానారివో, ఆగస్టు 26:** మడగాస్కర్ రాజధాని అంటనానారివోలోని స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 13 మంది మరణించగా, 107 మంది గాయపడ్డారు. చనిపోయిన వారిలో ఏడుగురు పిల్లలు కూడా ఉన్నారని రెడ్‌క్రాస్ తెలిపింది. రెడ్‌క్రాస్ తెలిపిన వివరాల ప్రకారం, ఇండియన్ ఓషన్ ఐలాండ్ గేమ్స్ ప్రారంభోత్సవం సందర్భంగా కనీసం 50వేల మంది బారే స్టేడియానికి తరలిరాగా ఎంట్రన్స్ వద్దే ఈ తొక్కిసలాట జరిగింది. ఒకేసారి జనం ఎంట్రన్స్ వద్దకు దూసుకురావడం వల్లనే ఈ తొక్కిసలాట జరిగిందని రెడ్‌క్రాస్ ప్రతినిధి ఒకరు తెలిపారు.ఆ సమయంలో ప్రారంభోత్సవాలకు హాజరై అక్కడే ఉన్న మడగాస్కర్ అధ్యక్షుడు ఆండ్రీ రజోఎలినా అక్కడే మౌనం పాటించాలని కోరారు. సంఘటన తర్వాత స్టేటియంలో ఎక్కవ చూసినా జనం తన వారి కోసం తమ వస్తువుల కోసం వెతుకులాడుతున్న దృశ్యాలే దర్శనమిచ్చాయి. ఈ దారుణానికి కారణంగా ఏమిటన్నది ఇంకా తెలియరాలేదు. కానీ మృతుల సంఖ్యమరింత పెరిగే అవకాశముందని రెడ్‌క్రాస్ తెలిపింది. 40 యేళ్లుగా జరుగుతున్న ఈ ఇండియన్ ఓషన్ ఐలాండ్ గేమ్స్ ప్రతి నాలుగేళ్లకు హిందూ మహాసముద్రం పరిసర ద్వీపాల్లో ఒక్కోసారి ఒక్కో ద్వీపంలో నిర్వహిస్తూ ఉన్నారు. గతపర్యాయం ఈ గేమ్స్ మారిషస్‌లో జరగ్గా ఈసారి వీటిని మడగాస్కర్‌లో నిర్వహించ తలపెట్టారు నిర్వాహకులు. మడగాస్కర్ స్టేడియానికి విషాదాలు కొత్తేమీ కాదు. 2019లో ఇదే స్టేడియంలో జాతీయ సెలవు రోజున ఇలాంటి సంఘటనే చోటుచేసుకుంది. ఆ రోజు జరిగిన తొక్కిసలాటలో 16 మంది మృతి చెందారు. అందులో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు. అంతకుముందు 2016లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జరిగిన బాండు దాడిలో ముగ్గురు చనిపోయారు.

## 11 యేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న వ్యక్తి అండమాన్‌లో అరెస్టు



**పోర్ట్‌బ్లెయిర్, ఆగస్టు 26:** భార్య హత్యకేసులో 11 ఏళ్లుగా తప్పించుకున్న ఓ వ్యక్తి ఎట్టకేలకు అండమాన్ నికోబార్‌లోని ఓ మారుమూల దీవిలో చిక్కాడు. పోలీసుల వివరాల ప్రకారం ఎపి సెల్వన్ (54) అనే వ్యక్తి తన భార్యతో కలిసి హర్యానాలోని అంబాలాలో నివసించేవాడు. 2007లో ఆమె అనుమానాస్పదస్థితిలో మృతదేహమైతేలారు. ఈ క్రమంలోనే కేసు నమోదు చేసిన పోలీసులు సెల్వన్‌ను అరెస్టు చేశారు. అయితే అతడిపై సాక్షాలు లేకపోవడంతో బెయిల్‌పై విడుదలయ్యాడు. అనంతరం కేసు దర్యాప్తు క్రమంలో ఆమె హత్యలో సెల్వన్ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఏమేరకు సేకరించిన సాక్ష్యాలను అంబాలా కోర్టు ముందు ఉంచడంతో అతడిని మరోసారి అరెస్టు చేయాలంటూ 2012లో కోర్టు వారెంట్ జారీ చేసింది. అప్పటి నుంచి నిందితుడు పరారీలో ఉన్నాడు. దాదాపు 11 ఏళ్ల తర్వాత ఇటీవల అండమాన్ నికోబార్ దీవుల్లోని క్యాంప్‌బెల్ బేలో అతడి ఆచూకీ లభ్యమైంది. దేశ దక్షిణ చివరి ప్రాంతంగా గుర్తింపు ఉన్న ఇందిరా పాయింట్ ఇక్కడే ఉంటుంది. ఈ క్రమంలోనే క్యాంప్‌బెల్ బేకు చేరుకున్న హర్యానా పోలీసు బృందం స్థానిక పోలీసులు సమన్వయంతో అతడిని అరెస్టు చేసింది. అండమాన్ నికోబార్ డిజిపి ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతానికి అతడిని పోర్ట్‌బ్లెయిర్‌లోని జైల్లో ఉంచారు. ఆదివారం ఢిల్లీకి, అటునుంచి హర్యానాకు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. భారత ప్రధాన భూభాగానికి చెందిన పోలీసులు అండమాన్‌లోని ఒక మారుమూల ప్రాంతంలో నిందితుడిని అరెస్టు చేయడం బహుశా ఇదే మొదటిసారని ఓ వార్తా సంస్థ తెలిపింది.

## చంద్రయాన్-3 విజయాన్ని ప్రశంసించిన పాక్



**ఇస్లామాబాద్, ఆగస్టు 26:** చంద్రయాన్-3తో భారత్ సాధించిన విజయంపై ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఇస్రో సాధించిన ఘనతను పలు దేశాలు కొనియాడగా, దాయాది పాకిస్థాన్ కూడా అభినందించింది. ఇప్పటికే పాక్ మాజీ మంత్రి పవాద్ ఛౌదరీ చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్‌పై ప్రశంసలు కురిపించిన విష యం విదితమే. తాజాగా పాక్ విదేశీ వ్యవహారాల కార్యాలయ అధికారి ముంతాజ్ జహ్రా బలోచ్ చంద్రయాన్-3 చారిత్రక విజయంపై స్పందించారు.'భారత్ సాంకేతిక పరంగా ఎంతో అభివృద్ధి చెందింది. ఇది గొప్ప విజయం. ఈ విజయానికి ఇస్రో శాస్త్రవేత్తలు అర్హులు. వారికి అభినందనలు' అని కొనియా డారు. అనంతరం ముంతాజ్ జహ్రా మీడియాతో మాట్లాడుతూ, 'బ్రిక్స్ కూటమిలో చేరేందుకు పాకిస్థాన్ అధికారికంగా ఎలాంటి అభ్యర్థన చేయలేదు. బ్రిక్స్‌లో జరిగిన తాజా పరిస్థితులను పాక్ పరిశీలిస్తోంది. దీనిలో భాగస్వామ్యం గురించి భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటాం. బ్రిక్స్ విస్తరణలో పలు దేశాలను ఆహ్వానించడం మేం అంగీకరిస్తున్నాం. భాగస్వామ్య దేశాల పరస్పర సహకారంతో ముందుకు వెళ్లడాన్ని స్వాగతిస్తాం. గతంలో కూడా చాలా సార్లు మా మద్దతు తెలిపాం' అని ఆమె పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఐదు దేశాల కూటమిగా ఉన్న 'బ్రిక్స్' మరింత విస్తరించనుంది. కొత్తగా ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, అర్జెంటీనా, యుఎఇ, సౌదీ అరేబియాలు ఈ కూటమిలో శాశ్వత సభ్యులుగా చేరతాయని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోస ప్రకటించారు. భారత ప్రధాని మోడీతో పాటు ఇతర సభ్యదేశాధినేతల సమక్షంలో సిరిల్ ఈ ప్రకటన చేశారు. వచ్చే జనవరి 1 నుంచి ఆ దేశాల సభ్యత్వం అమల్లోకి వస్తుందన్నారు. ప్రస్తుతం 'బ్రిక్స్'లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలు సభ్యదేశాలుగా ఉన్న విషయం విదితమే.

## టూరిస్ట్ రైలులో అగ్ని ప్రమాదం 10 మంది మృతి, 20మందికి పైగా గాయాలు



**చెన్నై, ఆగస్టు 26:** తమిళనాడు రాష్ట్రంలో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. చెన్నై సమీపంలో మధురై రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న టూరిస్ట్ రైలులో భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది మృతి చెందారు. దాదాపు 20 మందికిపైగా గాయపడ్డారు. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న రైల్వే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. పునలూర్-మధురై ఎక్స్‌ప్రెస్‌లో శనివారం ఉదయం 5:15 గంటలకు మధురై యార్డ్‌లో మంటలు చెలరేగాయని దక్షిణ రైల్వే అధికారి తెలిపారు. ఇతర కోచ్‌లకు ఎలాంటి నష్టం జరగలేదు. అగ్నిప్రమాదానికి గత కారణాన్ని వివరిస్తూ, ప్రయాణికులు గ్యాస్ సిలిండర్‌ను అక్రమంగా తరలించారని, ఇది మంటలకు దారితీసిందని రైల్వే అధికారి తెలిపారు. ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నుంచి రామేశ్వరానికి ఆధ్యాత్మిక యాత్ర కోసం వచ్చిన టూరిస్ట్ రైలు చెన్నై సమీపంలోని మధురై రైల్వే స్టేషన్‌లో ఆగింది. ఈ క్రమంలో ఈ ప్రైవేట్ పార్టీ కోచ్‌లోని ప్రయాణికులు అక్రమంగా తరలిస్తున్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో మంటలు చెలరేగాయని దక్షిణ రైల్వే తెలిపింది. ఆ మంటలు వెంటనే రైలులోని రెండు కోచ్‌లకు వ్యాపించాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 10 మంది మరణించారు. మరో 20 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న రైల్వే, అగ్నిమాపక, రెస్క్యూ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. పర్యాటకులను రక్షించేందుకు, మంటలను అదుపులోకి తీసుకురావడానికి ముమ్మరంగా ప్రయత్నించాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మధురై కలెక్టర్ సంగీత ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

## ఎక్కాలు నేర్చుకోలేదని బాలుడిని గంటపాటు కొట్టించిన టీచర్



**లక్నో, ఆగస్టు 26:** ఓ బాలుడిని తరగతిలోని తోటి విద్యార్థులతో కొట్టించారో ఉపాధ్యాయురాలు. ఎక్కాలు నేర్చుకోలేదని ఆ శిక్ష విధించారు. ఆ విద్యార్థిని శిక్షించిన వీడియో వైరల్ కావడంతో ఆ టీచర్‌పై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటన రాజకీయంగాను దుమారం రేపింది. ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతోన్న దృశ్యాల ప్రకారం ఒకటో తరగతి చదువుతోన్న బాలుడు చెప్పిన హోం వర్క్ చేయలేదని టీచర్ తోటి విద్యార్థులతో కొట్టించారు. మధ్యలో సెలవు వచ్చినా ఎక్కాటు నేర్చుకుని రాలేదని కోపగించుకుంటూ అతడిని గట్టిగా కొట్టాలని ఇతర విద్యార్థులకు చెప్పారు. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడారు. మా అబ్బాయికి ఏడు సంవత్సరాలు. మా కుమారుడిని టీచర్ పదేపదే కొట్టించారు. ఏదో పనిమీద పాఠశాలకు వచ్చిన మా బంధువు ఆ వీడియో తీశాడు. నా కుమారుడిని గంటపైగా వేధించారు అని వెల్లడించారు. ఈ వీడియో వైరల్ కావడంతో రాజకీయంగా తీవ్ర విమర్శలు వ్యక్తం అయ్యాయి. దీనిపై పోలీసులు స్పందిస్తూ ఈ ఘటనపై ప్రిన్సి పల్‌తో మాట్లాడామని, ఆ టీచర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ఆ టీచర్ మీడియాతో మాట్లాడుతూ చదువు విషయంలో పిల్లాడితో కఠినంగా ఉండమని అతడి తల్లిదండ్రులే ఒత్తిడి చేసేవారు. నేను దివ్యాంగురాలిని కావడంతో ఇతర విద్యార్థులకు చెప్పి దెబ్బలు వేయించాను. ఆ చిన్నారి బంధువు తీసిన వీడియోను వక్రీకరించారు అని తన చర్యను సమర్థిం చుకున్నారు. ఇదిఆ ఉంటే ఆ విద్యార్థి తల్లిదండ్రులు మొదట కేసు పెట్టడానికి నిరాకరించారని, కానీ ఈ రోజు ఉదయం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ అరవింద్ బంగారీ వెల్లడించారు. ఆ పిల్లాడి గుర్తింపు వెల్లడయ్యేలా ఉన్న ఆ వీడియోను షేర్ చేయొద్దంటూ జాతీయ బాలల హక్కుల పరరక్షణ కమిషన్ ప్రజల్ని కోరింది.

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే మరికొన్ని ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కూడా ప్రయాణికుల సౌకర్యార్థం సెప్టెంబర్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సాయినగర్ షిర్డికు బయల్దేరే నెంబర్ 07637 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును సెప్టెంబర్ 24 వరకు పొడిగించగా, ప్రతి సోమవారం సాయినగర్ షిర్డి నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07638 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 25 వరకు, ప్రతి బుధవారం ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్ 07195 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 27 వరకు, ప్రతి గురువారం దాదర్ నుంచి ఖాజీపేటకు బయల్దేరే నెంబర్ 07196 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 28 వరకు, ప్రతి శనివారం ఖాజీపేట నుంచి దాదర్‌కు బయల్దేరే మరో రైలు సర్వీసు నెంబర్ 07197 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు, ప్రతి ఆదివారం దాదర్ నుంచి ఖాజీ పేటకు బయల్దేరే నెంబర్ 07198 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు పొడిగించారు. ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి రాక్జువల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07052 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 03 వరకు, ప్రతి శనివారం సికింద్రాబాద్ నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07419 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు, ప్రతి సోమవారం దానాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07420 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు పొడిగించారు. ప్రతి బుధవారం సికింద్రాబాద్ నుంచి రాక్జువల్‌కు బయల్దేరే నెంబర్ 07007 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 27 వరకు, ప్రతి శుక్రవారం రాక్జువల్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07008 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి శుక్రవారం హైదరాబాద్ నుంచి జూపూర్‌కు బయల్దేరే నెంబర్ 07115 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి ఆదివారం జైపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07116 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు, ప్రతి శనివారం కాచిగూడ నుంచి బికనీర్‌కు బయల్దేరే నెంబర్ 07053 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు, ప్రతి మంగళవారం బికనీర్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07054 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 03 వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదులకు ఐదేళ్ల జైలు శిక్ష విధించిన ఎన్ఐఎ కోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ సహా దేశంలోని పలు ప్రాంతాలలో పేలుళ్లకు కుట్ర పన్నిన కేసులో అరెస్టయిన హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు ఇస్లామిక్ స్టేట్స్(ఐసిస్) ఉగ్రవాదులకు ఢిల్లీ ఎన్ఐఎ కోర్టు శనివారం నాడు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. హైదరాబాద్‌కు చెందిన అబ్దుల్ బాసిత్, అబ్దుల్ ఖాదీర్‌లు 2017లో ఏడాది వ్యవధిలో ఐసిఎస్‌లో చేరారు. మొదట బాసిత్ చేరగా ఆతరువాత ఇతని ప్రేరణతో ఖాదీర్ చేరాడు. వాస్తవానికి బాసిత్ తన ప్రసంగాల ద్వారా చాలా మం ది యువతను ఐసిస్ వైపు మళ్లించాడు. అయితే ఖాదీర్ బాసిత్‌కు అనుచరుడుగా మారాడు. కాగా బాసిత్ గల్ఫ్ దేశాలకు పారిపోయి అబూదబిలో స్థిరపడి అక్కడి నుంచి భారత్‌లో పేలుళ్లకు కుట్రలు పన్నాడు. ఇందుకు ఖాదీర్ సహకరించాడు.కాగా వీరిని 2018లో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అరెస్టు చేసి అబూదబి మాడ్యూల్ కుట్రను ఛేధించింది. అనంతరం వీరిని తీహార్ జైలుకు తరలించారు. వీరు ప్రస్తుతం అక్కడే వున్నారు. వీరిపై 2019లో ఛార్జిషీట్ దాఖలు చేయగా ఈ కేసుపై ఇంత కాలం విచారణసాగింది. చివరగా శనివారం దీనిపై ఎన్ఐఎ కోర్టు తీర్పును వెలువరిస్తూ బాసిత్, ఖాదీర్ లకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది.

## దేశంలో కరోనా తాజా కేసులు-60 మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు26:** భారత్ లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 60 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,96,919కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,488మంది కోలుకోగా 1503 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,928కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,70,578కి చేరగా, 80,21,857 మంది వరకు కోలుకున్నారు.1,48,557మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,07,193కి చేరింది. అందులో 68,34,244మంది కోలుకున్నారు. 71,948 మంది మరణించారు.

## నైజీన్ సరస్సులో సోనియా గాంధీ ప్రయాణం

**సిమ్లా, ఆగస్టు 26:** జమ్ముకాశ్మీర్‌లో పర్యటిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియాగాంధీ తాజాగా శ్రీనగర్‌లోని నైజీన్ సరస్సులో బోటు షికారు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అయితే ఇది కేవలం కుటుంబ పర్యటన మాత్రమేనని, ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ కూడా ప్రస్తుతం శ్రీనగర్‌లోనే ఉన్నారు. ఇటీవల లద్దాఖ్‌లో పర్య టించిన ఆయన కార్గిల్‌లో బహిరంగ ర్యాలీని పూర్తి చేసుకుని శ్రీనగర్‌కు చేరుకున్నారు. మరోవైపు ఆయన సోదరి ప్రియాంకగాంధీ, తన భర్త రాబర్ట్ వాద్రాతో కలిసి శ్రీనగర్‌కు చేరుకోనున్నారు. వీరంతా రెండు రోజుల పాటు శ్రీనగర్‌లో గడిపి అక్కడి నుంచి గుల్మార్గ్‌కు వెళతారు. గత కొన్నేళ్లుగా శ్రీనగర్‌లోని రైన్‌వారి ప్రాంతంలోని ఓ హోటల్‌లో రెండు రాత్రులు నిద్ర చేయడం ఈ కుటుంబానికి సెంటిమెంట్‌గా వస్తోంది. అయితే ఈ సారి రాహుల్ గాంధీ నైజీన్‌సరస్సులోని బోటు హౌస్‌లో ఉంటారని సమాచారం. మిగతా కుటుంబ సభ్యులు మాత్రం వారిసెంటిమెంట్ మేరకు పాత హోటల్ లోనే బస చేయనున్నారు.



## సున్నిత సమాచారం చేరవేత.. పాకిస్థాన్ గూఢచారి అరెస్టు!



**కోల్‌కతా, ఆగస్టు 26:** దేశ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తోన్న ఓ వ్యక్తిని పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, బీహార్‌కు చెందిన ఓ వ్యక్తి బెంగాల్‌లోని హౌవ్‌డాలో నివాసం ఉంటున్నాడు. అతడిని పాకిస్థాన్ గూఢచారిగా అనుమానిస్తోన్న పోలీసులు పక్కా సమాచారంతో అతడి ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే దేశ భద్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాల్లో అతడి ప్రత్యక్ష పాత్ర ఉన్నట్లు గుర్తించామని ఓ పోలీసు అధికారి తెలిపారు. సుదీర్ఘ విచారణ అనంతరం అతడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. 'ఫోటోలు, విడియోలు, చాట్‌ల రూపంలో అతడి ఫోన్‌లో సున్నిత సమాచారం లభ్యమైంది. వీటిని అతడు పాకిస్థాన్‌కు చెందిన ఇంటెలిజెన్స్ వర్గాలకు పంపినట్లు తెలుస్తోంది' అని అధికారి తెలిపారు. కోల్‌కతాలోని కొరి యర్ సర్వీస్‌లో పనిచేస్తున్న నిందితుడు గతంలో ఢిల్లీలో ఉన్నాడని వెల్లడిం చారు.

# తెలుగుభాషను మరిస్తే.. కన్నతల్లిని మరచినట్లే..

## 29న తెలుగుభాషాదినోత్సవం





**తొట్లంబేడు, ఆగస్టు 26 ప్రభాతవార్త:** సమాజానికి, దేశానికి, జాతికి, సాహిత్యానికి గొప్పమేలు చేసినప్పుడే ఒక వ్యక్తిని మహాపురుషుడని, మహాత్ముడని, మహనీయుడని ప్రజల భావిస్తారు. అంతకు పూర్వం లేని కొత్త విషయాన్ని, పరిణా మాన్ని, సమాజహితాన్ని ఆవ్యక్తి సాధించినప్పుడు ఆజాతిజనులకు ఆయన చిరస్మరణీయుడౌతాడు. ఆధునిక భాషా సాహిత్య చరిత్రలో 'గిడుగురామ మూర్తి' అటువంటి వారిలో ప్రముఖులు. ప్రవచనాన్ని చూసి నేర్చుకోండి అని తెలుగు వారికి ప్రబోధించిన గిడుగు తెలుగును ఆధునీకరించడానికి చేసిన సేవ లను గుర్తించుకోవాల్సిందే. గిడుగు రామమూర్తి పంతులు 1863 ఆగస్టు 29న వెంకమ్మ, వీర్రాజు దంపతులకు శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేట గ్రామంలో జన్మించిన 'గిడుగు' అక్షరాభ్యాసం వాళ్ళ గున్నయ్య అనే పంతులు ఇంటికి వచ్చి తెలుగు, సంస్కృతం, గణితం నేర్చేవాడు. అలా ప్రారంభమైన విద్య 8సంవత్సరాలకే 'శబ్దమంజరిని నేర్చుకుని తర్వాత మహారాజు కళాశాలలో గిడుగు, గురజాడ సహాధ్యాయులుగా, 1880లో పర్లాకిమిడి రాజావారి పాఠశాలలో ఉపాధ్యాయుడుగా ఉద్యోగంలో చేరి పైచదువులు చదువుతూనే చుట్టుపక్కల నివసించే 'సవరజాతి' ప్రజలతో పరిచయం పెంచుకుని సవర భాషలో వాచకాలు, నిఘంటువులు తయారుచేశాడు. ఏభాషలోనైనా రచనలు వ్యవహారిక భాషలో ఉండడం సహజం, కాని తెలుగులో రచనలన్నీ, వాచకాలుకూడా అనాటికి వ్యవహారిక భాషలో లేవని, గ్రాంధిక భాషలో ఉన్నాయని గ్రాంధిక భాషలో విద్యాబోధన జరగడం వల్ల చాలా మంది చదువుకు దూరంగా ఉండడమే కాకుండా వాళ్లలో ఎంత సృజనాత్మక శక్తి ఉన్నా వ్యాకరణ పాశాలు బయపడి కలం పట్టేవాళ్లు కాదు. ఈదుస్థితిని తొలగించడానికి వ్యవహారిక భాషావాదాన్ని లేవదీసి గ్రాంధిక భాషను మూడు సంవత్సరాలపాటు రోజుకు 16గంటలు చొప్పున తెలుగుభాషలోని కావ్యాలను, ప్రబంధాలను క్షుణ్ణంగా చదివి, వ్యాకరణాలను అధ్యయనం చేసి ప్రజలకు ఉపయోగపడే వ్యవహారిక భాషలో రచనలు రావడం మొదలు పెట్టి, 'తెలుగు' అనే పత్రికను పూర్తి వ్యవ హారిక భాషలో నడపడంతో ఆబాటను ఆదర్శంగా తీసుకుని 'ప్రబుద్ధాంధ్ర' ప్రతిభ, వీణ, సాహితి పత్రికలు ' ఆంధ్రపత్రిక' నాటి నుంచి వ్యవహారిక భాషలో రాయ డం మొదలైంది. ఆవిధంగా అవిరళ కృషిచేసిన తెలుగుభాషను పరిపుష్టం చేసిన గిడుగు రామమూర్తి పంతులు 1940 జనవరి 22న పరమపదించారు. ఈనెల 29న ఆయన జయంతిని జరుపుకోవడం విశేషం. తెలుగుభాషను మరిస్తే, కన్నతల్లిని మరచినట్లే అని పలువురు పేర్కొంటున్నారు.



# ఆదిత్య ' వేద 2కె23' పోస్టర్ విడుదల

**గండేపల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల ప్రాంగణంలో ఆదిత్య ' వేద-2కె23'పేరిట నిర్వహించే జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ సెప్టెంబర్ 15 శుక్రవారం భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ప్రారంభం అవుతాయని దానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం విడుదల చేసినట్లు ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్ డైరెక్టర్ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఇంజనీర్స్‌డే (మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం ) పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం ఆదిత్యలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ 'వేద -2కె23' ద్వారా భావి ఇంజనీర్స్ యొక్క సృజనను వెలికితీసేందుకు తద్వారా విద్యార్థుల నూతన ఆవిష్కరణలు విజ్ఞాన ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా 'ఆదిత్య -వేద' విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం కూడా సెప్టెంబర్ 15 ఇంజనీర్స్ డే నాడు వేద నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలు కరోనా దృష్ట్యా డిజిటల్ వేద ఆన్‌లైన్ ద్వారా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఏడాది పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున యదావిధిగా ఆఫ్‌లైన్‌లోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ బ్రాంచ్‌లలో పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ప్రజంటేషన్ వంటి కాంపిటిషన్‌లతో పాటు క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు నగదు, జ్ఞాపిక ప్రశంసాపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం లింక్ హెచ్‌టిటిపిఎస్‌://ఎఈసి. ఈడియు. ఇన్//వేద2023 సైట్‌ను చూడవచ్చునని తమ వివరాలను ఈమెయిల్ ః వేద2023ఎట్‌దరేట్ ఆఫ్ ఎఈసి. ఈడియు.ఇన్‌కు పంపించవచ్చునని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ఇంజనీరింగ్ కళాశాలలకు సైతం ఈ వేదాలో పాల్గొనవల్సిందిగా మెయిల్ ద్వారా సోషల్ మీడియా ద్వారా ఆన్‌లైన్ల ద్వారా ఆహ్వానాలు పంపించడం జరిగిందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ డోలా సంజయ్, ప్రొ.ఎం.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నూతన విశ్రాంతి భవనం నిర్మాణానికి భూమిపూజ

**తిరుమల,ఆగస్టు26 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు వసతి కల్పించడంలో భాగంగా దాతల సహకారంతో నూతన విశ్రాంతి భవనం నిర్మాణానికి శనివారం ఉదయం ఎంబిసి ప్రాంతంలో భూమిపూజ జరిగింది. దాత సహకారంలో 12 గదులున్న విశ్రాంతి గృహం నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడాదిలోపు భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు.

# బెయిల్ పక్షులకు బోర్డు సభ్యత్వమా?

## టిటిడి పాలకమండలిలో సభ్యుల నియామకంపై ఆరోపణలు

**తిరుపతి,ఆగస్టు26 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలతిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలిలో సేవాభావం, భక్తితత్త్వం ఉన్న వారిని సభ్యులుగా నియమించాల్సిన ప్రభుత్వం బెయిల్ పక్షులకు సభ్యులుగా అవకాశం ఇవ్వడం దారుణమని కాంగ్రెస్‌సీనియర్‌నాయకుడు, రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు.దేవుని వద్ద భక్తులకు సేవచేసేందుకు టిటిడి బోర్డులో సభ్యత్వం పూర్వజన్మసుకృతంగా భావిస్తారని, అలాంటిది నేరస్తులకు నిలయంగా టిటిడి బోర్డును మార్చేశారని ఆరోపించారు. టిటిడిలో చిన్నస్థాయి ఉద్యోగినుంచి పై స్థాయి అధికారి వరకు పొరబాటున ఏదేని తప్పుచేస్తే వారిపై వెంటనే టిటిడి ఉన్నతాధికారులు పోలీసు, విజిలెన్స్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతారన్నారు. బెయిల్‌పై విడుదలైన ఆ ఉద్యోగి తిరిగి




విధుల్లోకి తీసుకోరని, అలాంటిది ఆర్థిక నేరాలలో కూరుకుపోయి బెయిల్‌పై ఉన్న వ్యక్తులను టిటిడి పాలకమండలిలో ఎలా సభ్యులుగా తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. టిటిడి పాలకమండలిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సేవానిరతి, భక్తిభావం ఉన్న వ్యక్తులనే నియమించేలా దేవాదాయశాఖ చట్టంలోమార్పు తీసుకురావాలన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం, పార్టీ నాయకులు వారి ప్రయోజనాల కోసం దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి టిటిడి బోర్డులో సభ్యత్వం కల్పించడం విడ్డూరమ న్నారు.కేరళ శబరి మలై అయ్యప్ప ఆలయ ట్రస్ట్‌బోర్డు లోగానీ, షిర్డీ ఆలయం ట్రస్ట్‌బోర్డు లోగానీ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిని నియ మించడంలేదని అలాంటిది టిటిడి బోర్డులో ఇతర రాష్ట్రాలకు ఎలా ప్రాతినిథ్యం కల్పిస్తారని నవీన్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు.

# మంచినీటి సమస్య పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు



మంచినీటి సమస్య పరిష్కారిస్తూ క్షేత్రస్థాయిలో పనులు పరిశీలిస్తున్నమున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు.

**జగ్గయ్యపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త :** మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్య ఉన్న ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 29వ వార్డు అయ్యప్పస్వామి దేవాలయ పరిసర ప్రాంత నివాశితులకు మంచినీరు సరిగా సరఫరా కాక ఇబ్బందులు పడుతున్నసమాచారం తెలుసుకుని వెంటనే ఇంజనీరింగ్ సిబ్బందితో సమస్య పరిష్కరించే పనులను శనివారం వెంటనే చేపట్టారు. వాల్వ్ ఏర్పాటు చేయటం ద్వారా నీటి సరఫరా వేగం పెరుగుతుందని, మంచినీరు అందరికి సరఫరా అవుతుందని అధికారులు తెలుపటంతో వెంటనే పనులు చేపట్టారు. స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆలోచనలకు అనుగుణంగా పట్టణంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి మంచినీటి పైప్‌లైన్లను విస్తరిస్తున్నామని, అలాగే డ్రైనేజి వ్యవస్థతోపాటు రోడ్ల నిర్మాణాలకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఛైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్-ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, నాయకులు, కౌన్సిలర్లు కంచేటి గీతారాణి, వట్టెం మనోహర్ తదితర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**జగ్గయ్యపేటలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు:** జగ్గయ్యపేట పట్టణంలో శనివారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్‌ఆర్‌సిపి ఆధ్వర్యంలో పట్టణంలోని ఆల్ సెంటెన్స్ ఆసుపత్రి వద్ద వైఎస్‌ఆర్‌సిపి నాయకులు మదర్ థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. థెరిస్సా విగ్రహానికి పూలమాలలు అంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్-ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, నాయకులు, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్, వైసిపి నాయకులు ఆకుల బాజీ, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, కాశీ కిషోర్, కె శ్యామ్యూల్, చెరుకుమల్లి రాంబాబు, చిరంజీవి, పాటి సాంబ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

**వాగ్దేవి నర్సింగ్ విద్యార్థినుల సేవలు:** మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా శనివారంపట్టణంలోని వాగ్దేవి మహిళా కళాశాల నర్సింగ్ విద్యార్థినులు సెయింట్ ఆన్స్ హాస్పటల్‌లోని రోగులకు పండ్లు పంపిణీచేసి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఉచితంగా బిపి పరీక్షలు నిర్వహించారు. ఈసేవా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుస్సా సురేష్, కరస్పాండెంట్ బుస్సా సరిత కూడా పాల్గొన్నారు.

# మనోధైర్యంతో ఉండండి.. అండగా మేమున్నాం..

## శాంతారాం కుటుంబానికి డిఆర్ఎం మనీష్ అగర్వాల్ భరోసా..

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త:** మీ కుటుంబానికి వాటిల్లిన అపారమైన నష్టం మమ్ములను చాలా బాధిస్తోందని, అధైర్యపడవద్దని మనోధైర్యంతో, ఆత్మ విశ్వాసంతో ఉండాలని, మీ కుటుంబానికి అన్నింటా తాము అండగా ఉంటామని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్‌రైల్వే మేనేజర్ మనీష్ అగర్వాల్, విధి నిర్వహణలో మృతి చెందిన డీజిల్ షెడ్ కార్మికుడు శాంతారాం కుటుంబానికి పూర్తి భరోసా ఇచ్చారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్లుఓ గత ఆదివారం ( ఈనెల 20న ) పూర్తి మానవ వైఫల్యం కారణంగా చోటు చేసుకున్న ప్రమాదంలో దుర్మరణం చెందిన షెడ్‌కార్మికుడు శాంతారం మృతిచెందిన సమయంలో తాను సెలవుపై ఉత్తరాధిలో ఉండటంచే సకాలంలో రాలేకపోయానన్నారు. శోకసంద్రంలో ఉన్న తమ కార్మికుడి కుటుంబాన్ని వ్యక్తి గతంగా,స్వయంగా కలిసి పరామర్శించాలనే ఉద్దేశ్యంతో ఆయన శనివారం సాయంత్రం అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్‌లతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన శాంతారాం, సతీమణి కల్పనా బాయితో



విధి నిర్వహణలో మృతి చెందిన రైల్వే డీజిల్ షెడ్డుకార్మికుడు శాతారం కుటుంబాన్ని పరామర్శిస్తున్న డీఆర్ఎం మనీష్ అగర్వాల్

పాటు కుటుంబ సభ్యులకు తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. ఇంటిపెద్దను కోల్పోయిన మీరు బాధలో ఉన్నారు. మనోధైర్యం కోల్పోవద్దని, ఆత్మవిశ్వాసంతో ఉండాలని మీ కుటుంబానికి అన్ని వేళలా , అన్నింటా తాము అండగా ఉంటామని పూర్తి అభయం ఇచ్చారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు.

# ఇసుకదందా అవినీతి రోజుకు రూ.3 కోట్లు

## ముసునూరు రచ్చబండలో లోకేష్ ఆరోపణలు

## అధికారంలోకి రాగానే చింతలపూడి ఎత్తిపోతల పనులు



**నూజివీడు ఆగస్టు 26 ప్రభాతవార్త :** నూజివీడు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర శనివారం రెండోరోజుకు చేరింది. 2600 కి.మీ. మైలురాయిని అధిగమించారు. 195వ రోజు పాదయాత్ర సందర్భంగా లోకేష్ ముసునూరులో రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా ఇసుకను టిడిపి ప్రభుత్వం ఇస్తే జగన్ ప్రభుత్వం ఇసుకదందాపై రోజుకు రూ.3 కోట్లు ఆర్జిస్తోందని ఆరోపించారు. ఎవరైనా తప్పులను విమర్శిస్తే వారి నోళ్లను మూయించేందుకు కేసులు పెడుతున్నారన్నారు. అంతమాత్రాన భయపడేదెవరూలేరని ఎన్ని కేసులు పెట్టినా అందుకే వెనకడుగువేయలేదన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రమంతా ఎంతో స్వేచ్ఛగా తిరిగి పాదయాత్రచేసారని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలాంటి అడ్డంకులుపెట్టలేదని జగన్ ఇందుకు పూర్తి విరుద్ధంగాచేస్తున్నారన్నారు. అందుకే సైకో పోవాలి - సైకిల్ రావాలి అన్నప్పుడు వైకాపా నాయకులు తట్టుకోలేక వ్యక్తిగత విమర్శలకు అసభ్య పదజాలానికి దిగజారుతున్నారన్నారు. వారు దూషిస్తే చూస్తూ ఊరుకోవాలని ప్రశ్నించారు.

నూజివీడు ఎమ్మెల్యే కుమారుడు ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, భూమాఫియాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇటువంటి అక్రమార్కులకు వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెప్పి టిడిపి ఇన్‌చార్జ్ ఎం.వెంకటేశ్వరరావుకు మద్దత్తుగా నిలవాలని కోరారు. గ్రామ సర్పంచ్ కొండేటి విజయలక్ష్మి మాట్లాడుతూ పంచాయితీ వ్యవస్థను జగన్ పూర్తిగా నాశనం చేసారన్నారు. గ్రామంలో ఇళ్ల పట్టాలిచ్చారు తప్ప స్తలాలు చూపించలేదని విజయ కుమార్ అనే యువకుడు ఆరోపించారు. జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. లోకేష్‌కు మహిళలు అడుగడుగునా హారతులు పట్టారు.

# తెలుగుభాష, సంస్కృతి సర్వతోముఖాభివృద్ధికి సిఎం జగన్ కృషి

## అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు

**గుంటూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగు భాష, సంస్కృతి సర్వతోముఖాభివృద్ధికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అంకితభావంతో కృషిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు అన్నారు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు 160వ జయంతి వారోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అధికాం భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి సాధికార సంస్థ మరియు గుంటూరుజిల్లా పరిపాలన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాష వికాస వారోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా పి.విజయబాబు మాట్లాడారు.. శరవేగంగా ప్రపంచీకరణ జరుగు తున్న నేపథ్యంలో ప్రతి భాష ఆటుపోట్లను ఎదుర్కొంటున్నదని అన్నారు.దీనికి సంబంధించిన దిద్దుబాటు చర్యల్లో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా మాతృభాషాభివృద్ధికి కార్యక్రమాలు పండుగవాతావరణంలో నిర్వహిస్తున్నామని అన్నారు. తెలుగు జాతి సమోన్నత స్థితికి తెలుగు వారినందరినీ విశ్వజనీయంగా ఆహా అన్పించేలా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. భవిష్యత్ తరాల అవసరాల కోసం ఆంగ్లమాధ్యమంలో బోధన, పాలన వ్యవహారాలు, మనదైన సంస్కృతి మనుగడ కోసం తెలుగు భాషను రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళితే ప్రపంచంలోనే తెలుగువారి జెండాను



గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించిన తెలుగుభాష వికాస వారోత్సవాల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

ఎగురవేయటం సాధ్యమవుతుందన్నారు. గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,ఎమ్మెల్సీ కెఎస్‌లక్ష్మణరావు, అధికారభాషా సంఘం సభ్యుడు జి. రామ చంద్రారెడ్డి, కత్తి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు సతీమణి రచయిత్రి శృంగేరి శారద, జెసిరాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, టూరిజం అధికారి నాయుడమ్మ, పలువురుకవులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.



# విశాలప్రాంగణంలో భక్తులకు అందుబాటులోకి టిటిడి ఛైర్మన్ నూతన కార్యాలయం

**తిరుమల,ఆగస్టు26 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో పద్మావతి విశ్రాంతి గృహం సమీపంలో నిర్మితమైన అధునాతన భవనంలో టిటిడి ఛైర్మన్ నూతన కార్యాలయం ఏర్పాటైంది. ఈ భవనాన్ని శనివారం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్ర మంతో టిటిడి ఛైర్మన్ భూమనకరుణాకర్‌రెడ్డిప్రారంభించారు .అనంతరం టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,సివిఎస్ఒ నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వామివారి ఆశీస్సులు అందరిపై కలగాలి

## జాతీయమీడియా రాష్ట్ర సలహాదారుడు అమర్

**తిరుమల,ఆగస్టు26 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు జాతీయమీడియా రాష్ట్ర సలహాదారుడు దేవులపల్లి అమర్ తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి శనివారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోపల ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో దేవదేవుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# వెంకన్న పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

**తిరుమల,ఆగస్టు26 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో పవిత్రోత్సవాలకు శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణం జరిగింది. ఈ వేదోక్తకార్యక్రమానికి ముందు శనివారం సాయంత్రం సేనాధిపతి ఆలయం నుంచి వెలుపలకు తీసుకువచ్చి ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపుగా వసంతమండపానికి వేంచేపు చేశారు. అక్కడ మృత్సంగ్రహణం,ఆస్థాన నిర్వహించారు. ఆ తరువాత ఆలయంలోని పవిత్ర మండపంలో అంకురార్పణ వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఆదివారం నుండి మంగళవారం వరకు ఆలయంలో పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఆలయంలో జరిగిన కొన్ని దోషాల వల్ల విముక్తికి పవిత్రోత్సవాలు నిర్వహించడంపరిపాటి. ఈ అంకురార్పణలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ ,అర్చకులు పాల్గొన్నారు.



# దేవుని ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురవాలి

## టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి

**తిరుమల,ఆగస్టు26 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రపంచ మానవాళి సంక్షేమం కోసం కారీరిష్టి వరుణ జపం,పర్జన్యశాంతి హోమం నిర్వహించామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు.ధర్మగిరి వేదపాఠశాలలో ఐదు రోజులపాటు జరిగిన యాగాలు శనివారం ఉదయం మహాపూర్ణాహుతితో ముగిశాయి. వరుణదేవుని ఆశీస్సులు కోరుతూ 32 మంది ఋత్వికులు ధర్మగిరిలో ఎంతో నిష్టగా యాగాలు నిర్వహించారని ఛైర్మన్ తెలిపారు. అనంతరం ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపల్ కెఎస్ ఎస్ అవధాని మంత్రాలను పఠించి అందరితో పలికించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు,వైఖానస ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు,ఆరోగ్య అధికారిణి డాక్టర్ శ్రీదేవి, విజిఒలు బాలిరెడ్డి, గిరిధర్, ధర్మగిరి వేద పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే జోన్ పరిధిలో విద్యుత్ విభాగంలో పదోన్నతులు.. తాజా పోస్టింగులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త:** .దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్లలో విద్యుత్ విభాగంలో పని చేస్తున్న సిబ ందికి తాజాగా గ్రూప్-బి పదోన్నతులు కల్పించడంతోపాటు, ఖాళీగా ప్రాతిపాదికన ఆయా ప్రాంతాల్లో పోస్టింగులు కల్పించి బదిలీలను చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు టిఆర్‌డి వింగ్‌లో డిఇఇగా పని చేస్తున్న ఆర్.నాగేశ్వరరావును, గుంతకల్లు విద్యుత్ లోకో షెడ్డు డిఇఇగా నియమించారు. గుంతకల్లు విద్యుత్ నిర్వహణ విభాగం ఎండిఇఇగా పని చేస్తున్న దేవరబాబును, టిఆర్‌డి వింగ్ ఎడిఇఇగాను, విజయవాడ డివిజన్ పరిధిలోని బాపట్ల టిఆర్‌డిలో ఎడిఇఇగా పని చేస్తున్న వి.శ్రీనివాసులును, గుంతకల్లు విద్యుత్ నిర్వమణ విభాగం ఎడిఇఇగా బదిలీ చేశారు. గుంతకల్లు డీజిల్ షెడ్‌లో ఎడిఇఇగా పని చేస్తున్న సుకుమార్‌ను నిర్మాణాల విభాగంలో ఎడిఇఇ-3గా బదిలీ చేశారు. తిరుపతిలోని సిఆర్ఎస్‌లో ఎడిఇఇగా పని చేస్తున్న మురళీధరన్‌ను సికింద్రాబాద్‌లోని లాలాగూడ వర్క్‌షాప్ ఎడిఇఇగాను, విజయవాడ డివిజన్ విద్యుత్ నిర్వహణ విభాగం డ్రాయింగ్ సెక్షన్‌లో యస్‌యస్‌ఇగా పని చేస్తున్న యస్.అప్పలరాజును గ్రూప్-బి పదోన్నతి కల్పించి సిఆర్ఎస్ విద్యుత్ నిర్వహణ విభాగం ఎడిఇ సర్దుబాటు చేశారు. వీరితోపాటు మరికొందరికి పదోన్నతులు, పోస్టింగులు, బదిలీలు కల్పించారు.

# జగ్గయ్యపేటలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలి

**జగ్గయ్యపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలు ఏర్పాటుచెయ్యాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్‌చేశారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు గోపి నాయక్ మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలంలో పాలిటెక్నిక్ కళాశాల కూడా అత్యావశ్యమన్నారు. అమ్మఒడి బటన్ నొక్కి దాదాపు నెల అవుతున్నా ఇంత వరకు విద్యార్థుల తల్లుల అకౌంట్‌లో అమ్మఒడి నిధులు జమకాలేదన్నారు. జిఓ నెం.77ను రద్దుచేసి పిజి విద్యార్థులకు ఉపకార వేతనం, ఫీజు రియంబర్స్‌మెంట్ ఇవ్వాలని, పెండింగ్‌లోవున్న నాడు నేడు పనులు పూర్తి చెయ్యాలని, 3, 4, 5 తరగతులను విలీనంచేసే పనులు ఆపాలని, మధ్యాహ్న భోజనాలకు సన్నబియ్యం సరఫరా చెయ్యాలని, ఖాళీగావున్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీచెయ్యాలని, పెండింగ్ లోగల సంక్షేమ హాస్టల్స్ మెస్‌ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు వెంటనే ప్రభుత్వం విడుదల చెయ్యాలని డిమాండ్‌చేశారు. సమా వేశంలో ఎస్ఎఫ్ఐ జగ్గయ్యపేట మండల కార్యదర్శి భరత్, అధ్యక్షులు అజయ్, మండల కమిటి సభ్యులు కమల్, శివ, తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

# సినీహీరో అల్లు అర్జున్‌కు సిఎం కెసిఆర్ అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 26:** ఉత్తమ ప్రతిభ కనబరిచిన దేశీయ చలన చిత్రాలకు ప్రతీయేటా కేంద్ర ప్రభుత్వం ప్రకటించే జాతీయ అవార్డుల్లో భాగంగా ఇటీవల ప్రకటించిన 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల్లో.. తెలుగు చలన చిత్రాలకు పలు విభాగాల్లో జాతీయ అవార్డుల దక్కడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. విలక్షణమైన రీతిలో తన అత్యుత్తమ నటన ద్వారా ఉత్తమ జాతీయ నటుడిగా అవార్డు దక్కించుకున్న ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్‌కు ముఖ్యమంత్రి కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభినందించారు. 69 ఏండ్ల కాలంలో మొదటిసారి తెలుగు హీరోకి ఉత్తమ నటుడిగా అవార్డు దక్కడం గొప్ప విషయమన్నారు. కథానాయకుడిగా, పలు సినిమాల్లో వైవిధ్యభరితమైన పాత్రల ద్వారా తెలుగు సహా జాతీయ అంతర్జాతీయ ప్రేక్షకులను అలరించిన అల్లు అర్జున్, తన నటనా ప్రతిభతో మొట్టమొదటి జాతీయ అవార్డు పొందిన తొలి తెలుగు చలన చిత్ర నటుడు కావడం, తెలుగు చలన చిత్ర రంగానికి గర్వకారణమన్నారు. నాటి తర గొప్పనటుడు అల్లు రామలింగయ్య వారసుడిగా, విలక్షణ నటులైన చిరంజీవి వంటి వారి స్ఫూర్తితో నేటితరం నటుడిగా స్వశక్తితో ఎదిగిన అల్లు అర్జున్ కృషి గొప్పదని సిఎం అన్నారు. అదే సందర్భంలో తన సృజనాత్మక రచనతో సినీ పాటల సాహిత్యానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్‌కు ఉత్తమ సినీ సాహిత్యానికి గాను జాతీయ అవార్డు దక్కడం పట్ల సిఎం కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ చంద్రబోస్‌కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఉత్తమ సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్, ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్ కాళభైరవ, ఉత్తమ ఫిల్మ్ క్రిటిక్ పురుషోత్తమాచార్యులుతో పాటు ఆయా విభాగాల్లో జాతీయ అవార్డులు పొందిన పలు సినిమాలకు చెందిన నిర్మాతలు, దర్శకులు, నటులు, సాంకేతిక సిబ్బందికి సిఎం కెసిఆర్ అభినందనలు తెలిపారు. తెలుగు చలనచిత్ర రంగం నేడు హైదరాబాద్ కేంద్రంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుతుండటం గొప్ప విషయమని సిఎం అన్నారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షాదరణ పొందుతూ ఫిల్మ్ ప్రొడక్షన్‌లో తెలుగు సినిమా దేశానికి ఆదర్శంగా నిలవడం మనందరికీ గర్వకారణమని సిఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో హైదరాబాద్ కేంద్రంగా తెలుగు సినిమా భారతీయ సినిమాతో పోటీ పడుతుండటం పట్ల సిఎం హర్షం వ్యక్తం చేశారు. తెలుగు చిత్ర రంగాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వంతు కృషి కొనసాగిస్తూనే ఉంటుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. విభిన్న సంస్కృతుల మేళవింపుతో భవిష్యత్తులో తెలుగు సినిమా విశ్వవ్యాప్తంగా మరింతగా విస్తరించాలని సిఎం అకాక్షించారు.

# ఒయు మాజీ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.నవనీతరావు కన్నుమూత

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 26, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో సుదీర్ఘంగా వైస్ చాన్స్‌లర్‌గా పనిచేసి పదవీవిరమణ పొందిన ప్రొ. టి.నవనీత రావు అనారోగ్యంతో మృతి చెందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఖ్యాతిని పతాక స్థాయికి చేర్చిన ఆయన శనివారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మృతి చెందారు. ప్రొపెసర్ నవనీత రావు 1985 నుంచి 91వ సంవత్సరం వరకు ఓ.యూ వైస్ చాన్స్‌లర్‌గా పనిచేశారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న ఓ.యూ ఉప కులపతి ఆచార్య దండెబోయిన రవీందర్ యాదవ్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణతో పాటు అధ్యాపకులు జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ప్రొ.నవనిత రావు పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొ. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఓ.యూ ఖ్యాతిని పతాక స్థాయికి నవనీతరావు చేర్చారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రొ.నవనీతరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఓ.యూకు ప్రొ.నవనీత రావు అందించిన సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని 1988, ఆ తరవాత విద్యా సంవత్సరాన్ని కాపాడారని గుర్తు చేశారు. భవిష్యత్ తరాలకు ఆయన ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన వీసీగా, రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించి మంచి పేరుతెచ్చుకున్నారని పేర్కొన్నారు.



మాజీ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.నవనీతరావు (ఫైల్)

# శంషాబాద్‌లో మల్లికార్జునఖర్గేకు ఘనస్వాగతం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు శనివారం సాయంత్రం ఐదు గంటల సమయానికి శంషాబాద్ విమానశ్రయానికి మల్లికార్జున ఖర్గే చేరుకోగా ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. విమానశ్రయంలో పార్టీ అధినేతకు ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే , టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ శాసనసభ పక్షనేత మల్లు భట్టీ విక్రమార్క, మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, స్వాగతం పలికారు. చేవెళ్ళ ప్రజాగర్జనలో ఆయన పాల్గొంటారు. విమానశ్రయం నుంచి నేరుగా హోటల్‌కువచ్చారు అక్కడ తెలంగాణ కాంగ్రెస్ నేతలను కలుసుకొని చర్చించారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అకునూరి మురళి, డాక్టర్ పృథ్వీరాజ్ తదితరులు

# అవినీతి నిర్మూలనకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

### సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ అకునూరి మురళి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అవినీతి నిర్మూలను రాజ్యాంగ బద్ధసంస్థ అవినీతి నిరోధక కమిషన్ ఏర్పాటు చేయాలని సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్ మాజీ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కోకన్వీనర్ డాక్టర్ పృథ్వీరాజ్ అధ్యక్షతన జరిగిన సమూవేశంలో తెలంగాణలో అవినీతిని ఎట్లా నిర్మూలించాలి..? ఉద్యోగ భర్తీ, ఉపాధి కల్పన ఎట్లా చేయాలి ? కులగణన చెందుక చెయాలని ?అనే పుస్తకాలను ఆవిషనకరించి ఆయా అంశాలపై రౌండ్‌టేబుల్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా అకునూరి మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి తగ్గాలంటే రాష్ట్ర ప్రభుత్వం చట్టరూపంలో లోకాయుక్త స్థానంలో అవినీతి నిరోధక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. దీనికి 7గురు సభ్యులను సిఎం హైకోర్టు ఛీఫ్ జస్టిస్, ప్రతిపక్ష నాయకుడితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఎంపిక చేసి గవర్నర్ ఆమోదం తీసుకోవాలన్నారు. ఈకమిషన్‌కు ప్రతిఏడాది 0.2శాతానికి తక్కువ కాకుండా బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఏసిబి, విజిలెన్స్ వంటి సంస్థలను ఈకమిషన్ పరిధిలోకి తేవాలన్నారు. అలాగే ప్రతి అవినీతి కేసును ఒక సంవత్సరంలోపు ఎంక్వైరీ పూర్తి చేయాలని అందుకు ప్రభుత్వం తగినన్ని అవినీతి నిరోధక కోర్టులు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వంలోని ఏఏ శాఖల్లో అవినీతి అధికంగా జరుగుతుందో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్ అధికారులు సైతం అవినీతికి పాల్పడుతూ వందలకోట్లు వెనకేసుకుంటున్నారని ఆరోపించారు. కావున ప్రత్యేక కమిషన్ వేయడం ద్వారా అవినీతిని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈసమూవేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపీట

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- మూడు లక్షల ఉచిత చేపపిల్లల పంపిణీ
- రూ.2 కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన



చేపల మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** మత్స్యకారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ చేపట్టిన ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో శనివారం మంత్రి శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు కలిసి లాంచనంగా ప్రారంభించారు.

మండల పరిధిలోని శేరిగూడ సమీపంలో రూ.2 కోట్లతో నూతనంగా నిర్మించనున్న చేపల మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, సీతారాంపేటలో నిర్మించిన గోదాంను ప్రారంభించారు. హరితాహారం కార్యక్రమంలో మొక్కలు నాటారు. మత్స్యకారులకు గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం పెద్దచెరువు వద్ద మత్స్యకారులతో ఏర్పటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.. ముఖ్యమంత్రి కేసిఆర్ కుల వృత్తిదారులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించి ఉన్నతంగా జీవిం చాలనేదే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. మత్స్యకారులకు అదనపు ఆదాయ వరనరుగా మారాలనే ఉద్దేశంతో ఉచిత చేపపిల్లలు, రొయ్య పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ముదిరాజులు, గంగపుత్రులు అన్నదమ్ముల్లా ఉండాలని సూచించారు. పెద్ద ఎత్తున నీటి వరనరులు ఉండడంతో మత్స్యసంపద గణనీయంగా పెరిగిందని ,చెప్పారు. చెరువులోని మత్స్యసంపదపై పూర్తి హక్కులు మత్స్యకారులకే కల్పించబడ్డాయని చెప్పారు. వచ్చే నెలలో 60శాతం సబ్సీడితో సంచార వాహనాలు అందజేస్తున్నట్లు, అవసరమైన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మత్స్యసంపద పెద్ద ఎత్తున పెరిగి మత్స్యకారుల కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు. నూతనంగా నిర్మించే చేపల మార్కెట్‌తో 74సొసైటీలకు లబ్ధిచేకూరు తుందన్నారు.

ఎన్నో సంవత్సరాల నుండి మత్స్యకార సొసైటీల మధ్య ఉన్న సమస్యలు పరిష్కరించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని విదంగా రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా, పంట రుణమాఫీ వంటి అనేక పథకాలు తీసుకవచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని కొనియాడారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు చొరవతో రూ.15 కోట్లతో మీర్‌ఖాన్‌పేట్ నుండి ఇబ్రహీంపట్నం వరకు 36కిలోమీటర్ల మేర పెద్ద చెరువుకు నీరు వచ్చే ప్రధాన కాలువను అభివృద్ధి చేసినట్లు వివరించారు. రూ.8కోట్లతో పెద్ద చెరువుకట్టపై హెచ్‌ఎండిఎ నిధులతో సుందరీకరకణ పనులు చేపట్టినట్లు మరో 20రోజుల్లో పూర్తి కావస్తాయని వివరించారు. హరితాహారంలో మొక్కలు పెంచి పచ్చదనంతో పెరిగి సంవృద్ధిగా వర్షాలు కురువడంతో దీనికి తోడు మిషన్ కాకతీయలో భాగంగా చెరువులు పూడిక తీయడంతో ఇంత పెద్దఎత్తున చెరువుల్లో నీరు ఉందన్నారు.

త్వరలో శివన్నగూడ నుండి ఇబ్రహీంపట్నంకు సాగునీరు అదండంతో ఈ ప్రాంతం సశ్యశ్యామలం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భుక్యా, జెడి రాథోడ్ శంకర్, జిల్లా అధికారిణీ సుకీర్తణ, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, డిసిసిబి వైస్ చైర్మెన్ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య, ఎంపిపి కృపేష్, మున్సిపల్ చైర్‌పర్సెన్ స్రవంతి, వైస్ చైర్మెన్ ఆకుల యాదగిరి, ఉప్పరిగూడ సర్పంచ్ బూడిద రాంరెడ్డి, ఉప్పరిగూడ పిఏసిఎస్ చైర్మెన్ సుదార్శన్ రెడ్డి, వైస్ చైర్మెన్ క్యామ శంకర్, కౌన్సిలర్లు నరాల విశాల, కొంద్రు శ్రీలత, ఇబ్రహీంపట్నం గంగపుత్ర సంఘం అధ్యక్షకార్యదర్శులు దీవిటి రాములు, గుంటి భీంరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో పెద్దఎత్తున అక్రమాలు

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** రాష్ట్రంలో డబుల్‌బెడ్ రూం ఇళ్లు, సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, దీనిపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దళితబంధు, బిసి, మైనార్టీలకు లక్ష రూపాయల సాయం, డబుల్‌బెడ్ రూం ఇంళ్లు, ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత లేదన్నారు. లబ్దిదారుల పేర్లను బహిరంగంగా ప్రకటించలేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత లేదన్నారు. లబ్దిదారుల పేర్లను బహిరంగంగా ప్రకటించడం లేదన్నారు. వివిధ సంక్షేమ పతకాలకు లబ్దిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్న దృష్ట్యా, బంధుప్రీతి, అవినీతి, రాజకీయాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై విచారణ జరిపేందుకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించాలని, ఒక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. లబ్దిదారుల ఎంపికపై ప్రభావం వివిధ పథకాల కోసం బలవంతంగా డబ్బులు తీసుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్న అధికార బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన పేర్లను మాత్రమే పరిశీలిస్తున్నామని ఆరోపించారు.

బిఆర్‌ఎసన ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జిఓ ప్రకారం ఒక్కో నియోజకవర్గంలో 500 ఇళ్లు మాత్రమే కేటాయిస్తూ బయటకు వ్యక్తులకు బ్యాలెన్స్ ఇస్తారని, సిఎం కెసిఆర్ నిత్యం టోల్ వాగ్దానాలు చేసి ఎన్నికల తరువాత మరిచిపోతారన్నారు. అవసరమైన డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడంలో సిఎం కెసిఆర్ అసమర్థతను అంగీకరించాలని ఆ పార్టీ ధైర్యం చేసిందన్నారు. తాను ఇచ్చిన మాటలను నిలబెట్టుకోనందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఎంఐఎం అధ్యక్షులు అసుద్దిన్ ఓవైసిన ప్రధాని నరేంద్రమోడికి తమ్ముడంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ వామపక్షాలను ఐక్యం చేసేందుకు గత అసెంబ్లీ ఎన్నికల్ల పెద్దన్నయ్య పాత్ర పోషించి అసదుద్దిన్ ఓవైసి అని దూయబట్టారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ ఎంపి ఓవైసి అధికార బిఆర్‌ఎస్, కాంగ్రెస్, వామపక్షాలకు మధ్య పెద్దన్నయ్యగా మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నారని అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ అవినీతి, కుటుంబ పాలనకు ప్రజలు పట్టం కట్టారని, ఎన్నిక ప్రయత్నాలు చేసినా తెలంగాణలో వచ్చేది బిజెపి అన్నారు.

# మళ్లీ బిఆర్‌ఎస్ సర్కారు ఖాయం

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అన్ని సీట్లు గెలుస్తాం
- రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా మారునున్న చెన్నూర్
- ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** తెలంగాణలో మళ్లీ బిఆర్‌ఎస్ సర్కారు రావడం ఖాయమని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు. చెన్నూర్ బిఆర్‌ఎస్ అభ్యర్థిగా సీఎం కేసిఆర్ ప్రకటించిన తర్వాత తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన బాల్క సుమన్‌కు మంగళహారతులు, దప్పుచప్పుళ్లు, బతుకమ్మలతో బిఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు స్వాగతం పలికారు. చెన్నూర్ అంబేద్కర్ చౌక్ లోని అంబేద్కర్ విగ్రహాలనికి పూలమాల వేసిన అనంతరం నిర్వహించిన సభలో ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో 82శాతం ప్రజలు బిఆర్‌ఎస్‌కే ఓటేస్తారని సర్వేలు చెబుతున్నాయని, చెన్నూర్ బిఆర్‌ఎస్ కంచుకోట అని అన్నారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్‌ఎస్ అన్నారు. చెన్నూర్ రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా మారుతుందన్నారు. నాలుగు కోట్లతో నాలుగు ఎకరాల్లో చెన్నూరు బస్సు డిపోను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి రవాణా వ్యవస్థను మెరుగు పరుస్తామన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్‌ఎస్ హఠావో.. తెలంగాణ బచావో

## యువతను మోసం చేసిన బిఆర్‌ఎస్‌ను ఓడించాలి

### ఎఐవైఎఫ్ విస్తృతస్థాయి సమావేశంలో తీర్మానం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** రాష్ట్రంలో యువతను మోసం చేస్తున్న భారత్ రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్)ను ఓడించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ యువతకు పిలుపునిచ్చింది. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఓడించి బుద్ధి చెప్పా లని సంఘం రాష్ట్ర అధ్యఓఉలు వలీ ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధరేంద్ర ఉద్ఘాటించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సంఘం విస్తృతస్థాయి సమావేశంలో బీఆర్‌ఎస్‌కు హఠావో– తెలంగాణ బచావో పేరుతో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని వలీ ఉల్లా, ధర్మేంద్ర విమర్శించారు. పేపర్ లీకేజీ ప్రభుత్వాన్ని, లిక్కర్ మాఫియా ప్రభుత్వాన్ని, మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాన్ని, మత్తు పదార్థాలను కట్టడి చేయలేని ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని యు వతకు పిలుపు నిచ్చా రు. రాష్ట్రంలో విద్యార్థులకు ఇవ్వాల్సిన రూ. 6753 కోట్ల బోధనా రుసుం, ఉపకారవేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నెలకు రూ. 3,116 ఇస్తామని చెప్పిన కేసీఆర్ రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నా ఇవ్వలేని సీఎం కేసీఆర్‌ను గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు.

# ట్రాఫిక్ పోలీసు అధికారులతో కొత్వాల్ విడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** నగర ట్రాఫిక్ పోలీసు విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు, తద్వారా ట్రాఫిక్ వ్యవస్థకు కాయ కల్ప చికిత్స అందించేందుకు సి టీ కొత్వాల్ ఆనంద్ శనివారం ట్రాఫిక్ పోలీసు అధికారులతో నేరుగా విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ నుంచి ఆయన ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ తరహా విడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ సమావేశంలో కొత్వాల్ రోడ్ ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆక్రమణలను తొలగించడంపై ట్రాఫిక్ పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్ పోలీసుల విధుల నిర్వహణ చూసేందుకు సాదాసీదాగా కనిపించనున్నా వాస్తవంలో భిన్నమైన పరిస్థితుల్లో వుంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వ హించాల్సి వుంటుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో పాఠశాలల యాజమాన్యాలతో సమన్వయం చేసుకుని విద్యార్థుల రాకపోకల స మయంలో ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత కూడా ట్రాఫిక్ పోలీసులపై వుంటుందని ఆనంద్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ ఇక్కట్లు తొలగేలా నిరంతరం చర్యలు తీ సుకోవాలని ఆయన సూచించారు. రోడ్ల ఆక్రమణలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ నిరంతరంగా జరగాలని, ఈ విషయంలో వున్న రోప్ పథకం మరింత పటిష్టంగా అమ లు చేయాలని ఆయన ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు విధి నిర్వహణలో మరింతగా రాణించేందుకు ఎప్పటికప్పుడు శిక్షణ తీసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు కూడా పాల్గొన్నారు.



ట్రాఫిక్ పోలీసు అధికారులతో జరిగిన విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కొత్వాల్‌ఆనంద్. చిత్రంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు తదితరులున్నారు



డిఐజిలు, ఎస్‌పిలు, కమిషనర్లతో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులున్నారు

# డిఐజిలు, ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి విడియో కాన్ఫరెన్స్

### నేరాల నివారణ, పెండింగ్ కేసులపై కీలక ఆదేశాలు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** డిజిపి అంజనీకుమార్ శనివారం నాడు అన్ని రేంజిల డిఐజిలు, జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. డిజిపి కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నెలవారి కేసుల పరిశీలన, తీవ్రమైన కేసులకు సంబంధించిన పురోగతి, నేరాల నివారణ, పె ండింగ్ కేసులు, శిక్షల శాతం పెరుగుదలకు సంబంధించిన పురోగతి గురించి ఈ సందర్భంగా డిజిపి డిఐజిలు, ఎస్‌పిలు, కమిషనర్లతో మాట్లాడి వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ కేసులన్నీ ఒక నిర్ణీత కాలపరమితిలోపు విచారణ చేయాలని, ఇదే సమయంలో నేరగాళ్లకు శిక్షలు పెంచడంపై మరింత తీవ్రంగా దృష్టి సారించాలని, ముఖ్యంగా తీవ్రమైన కేసుల్లో నేరగాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో అయినా శిక్షలు పడేలా చూడాలని ఆయన ఆదేశించారు. నేరాల నివారణ, సైబర్ నేరాల నివారణపై అ ందరు దృష్టి సారించాలని, నేరగాళ్ల అరెస్టును వేగిరం చేయాలని డిజిపి ఆదేశించారు. 21 వర్టికల్స్ అమ లులో రాచకొండ కమిషనరేట్ 11 అంశాలలో, సైబరాబాద్ పది అంశాలలో అగ్రభాగాన నిలిచిందని డిజిపి తెలిపారు. ఇదే సమయంలో ఇతర అంశాలలో ఇతర పోలీసు విభాగాలు సాధించిన పురోగతిని కూడా డిజిపి కొనియాడా రు. ఈ సమావేశంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్, మల్టీ జోన్ ఐజిలు షా నవాజ్ ఖాసీం, చంద్ర శేఖర్ రెడ్డి, సైబర్ క్రైం ఎస్‌పి విశ్వజిత్ కంపాటి, ఎస్‌సిఆర్‌బి డైరక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 1,523 స్పెషల్ టీచర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి

### ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 6,612 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అందులో 5,089 పోస్టుల భర్తీకి అనుమతి ఇస్తూ ఆర్థిక శుక్రవారం ఉత్తర్వులిచ్చన సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వం ప్రకటించిన మరో 1523 స్పెషల్ టీచర్స్ పోస్టుల భర్తీకి అనుమతిస్తూ ఆర్థిక శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబందించిన జీవో ఎంఎస్ నంబర్ 97ను ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శనవారం ఉత్తర్వులు జారీ చేశారు. వాటిలో 796 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్‌న పోస్టులు ప్రైమరీ స్కూల్స్‌లో భర్తీ చేయనుండగా.. మరో 727 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను అప్పర్ ప్రైమరీ స్కూల్ స్థాయిలో భర్తీ చేయనున్నారు. మొత్తం 1523 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను కూడా సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులుగా భర్తీ చేయనున్నారు. ఈ 1523 ఎస్‌జీటీ పోస్టులను కూడా డీ ఎస్సీ ద్వారానే భర్తీ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్టుగా 6,612 టీచర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వడంతో టెట్ పరీక్ష సెప్టెంబర్ 15న ముగిసి.. 27న ఫలితాలు వెలువడిన అనంతరం ఉపాధ్యాయ నియామకాల కోసం డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు ప్రతి 15 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి ఈ పోస్టులను మంజూరు చేసినట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# రైతులకు బేడీలు వేసిన బిఆర్‌ఎస్‌ను నమ్మకండి

### జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవవార్త:** ఖమ్మంలో గిట్టుబాటు ధరను డిమాండ్ చేసిన రైతుకు బెడిలు వేశారని ఎన్నికలపుడు మాత్రమే రైతు పక్షపాతిగా కెసిఆర్ వ్యహరిస్తారని జాతీయ కిసాన్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. శనివారం విలేఖరులతో గాంధీభవన్‌లో మాట్లాడుతూ ఆర్‌ఆర్‌ఆర్ విషయంలో రైతులుప్రశ్నిస్తే కూడా బేడిలు వేసిన చరిత్ర కెసిఆర్‌దని ఆయన గుర్తుచేశారు. కిసాన్‌సెల్ రైతుల కోసం పనిచేస్తుందని రేపు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అధికారం రైతులకు అందేలా పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రకిసాన్ సెల్ చైర్మన్ అన్వేషన్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం కిసాన్ సెల్ సమావేశం ఉదయం 10 గంటలకు లకు జరుగుతుందని తెలిపారు. జిల్లా మండల్, కిసాన్ సెల్ కాంగ్రెస్ నేతలు రైతులు బాధితులుపాల్గొంటారనిఆయన తెలిపారు. ఈ సమావేశంకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాణిక్‌ఠాక్రే పాల్గొంటారు. దళితుల భూములు ధరణితో భూముల హక్కులు కోల్పోయిన పంటనష్టం పై చర్చ వుంటుందని ఆయన తెలిపారు.

# కోహ్లీ రికార్డును బద్దలు కొట్టిన చంద్రయాన్-3




**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి సంబంధించిన ఓ అరుదైన రికార్డునుచంద్రయాన్ 3 ప్రయోగం బ్రేక్ చేసింది. ఆగస్టు 23న భారత కృత్రిమ ఉపగ్రహం చంద్రయాన్ 3 చంద్రుడి ఉపరితలంపై సురక్షితంగా ల్యాండ్ అయింది. చంద్రుడి దక్షిణ ధృవంపై కాలుమోపిన తొలి దేశంగా భారత్ సరికొత్త చరిత్ర లిఖించింది. అయితే ఈ ప్రయోగం విజయవంతమైందని ఇస్రో చేసిన ట్వీట్ ఇప్పుడు సరికొత్త రికార్డు నమోదు చేసింది. చంద్రుడి ఉపరితలంపై చంద్రయాన్ 3 సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత ఇస్రో చంద్రయాన్ 3 మిషన్ భారత్ నేను నా లక్ష్యాన్ని చేరుకున్నాను. మీరుకూడా! చంద్రయాన్ 3 చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండ్ అయింది. కంగ్రాట్స్ ఇండియా అంటూ ట్వీట్ చేసింది. అయితే అతి తక్కువ సమయంలోనే ఈ ట్వీట్ అత్యధిక మిలియన్ల వ్యూస్‌తో పాటు అత్యధిక లైక్స్ సొంతం చేసుకుంది. భారత్‌లో అత్యధిక లైక్స్ అందుకున్న ట్వీట్‌గా చరిత్రకెక్కింది. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ట్వీట్ రికార్డును చంద్రయాన్ 3 అధిగమించింది. టీ20 ప్రపంచకప్ 2022లో పాకిస్థాన్‌పై అసాధారణ ఇన్నింగ్స్ ఆడిన విరాట్ కోహ్లీ భారత్‌కు చిరస్మరణీయ విజయాన్నందించాడు. 53 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 82 పరుగులతో అజేయంగా నిలిచిన కోహ్లీ క్రికెట్ చరిత్రలోనే కెరీర్ బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్ అనంతరం స్పెషల్ విన్. వేల సంఖ్యలో విచ్చేసిన అభిమానులకు థాంక్యూ అంటూ విరాట్ కోహ్లీ ట్వీట్ చేశాడు. ఈ ట్వీట్‌కు 796 వేల లైక్స్ వచ్చాయి. భారత్‌లో అత్యధిక లైక్స్ రాబట్టిన ట్వీట్‌గా ఇది నిలిచిపోయింది. అయితే తాజాగా చంద్రయాన్ 3 ఈ రికార్డును బ్రేక్‌చేసింది. ఇస్రో చేసిన ట్వీట్‌కు 839.9 వేల లైక్స్ వచ్చాయి. యూట్యూబ్‌లో కూడా చంద్రయాన్ 3 సరికొత్త రికార్డును లిఖించింది. చంద్రయాన్ 3 ల్యాండ్ అవడాన్ని యూట్యూబ్‌లో 68 లక్షల మందికి పైగా ప్రత్యక్షంగా వీక్షించారు. అంతకుముందు 2022 ఫిఫా వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌ను 61 లక్షల మంది వీక్షించగా, ఆ రికార్డును ఇస్రో చంద్రయాన్ 3 బ్రేక్ చేసేసింది.



## డైట్‌లో ఉన్నదెవరో చెప్పండి..

### ధోనీ విడియో వైరల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** కెప్టెన్ కూల్ మహేంద్రసింగ్ ధోనీకి సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు అభిమానులు ఆసక్తి ప్రదర్శిస్తారు. ఆయనకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ధోనీ నేతృత్వంలో చెన్నై సూపర్ కింగ్స్ అయిదో ఐపిఎల్ టైటిల్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మహీ జిమ్‌లో చేసుకున్న పార్టీకి సంబంధించిన వీడియో వైరలైంది. దీనిలో జిమ్ సభ్యులతో కలిసి ధోనీ కేక్ కట్ చేసుకున్నారు. ఉండండి నేను కేక్ పెడతా. అయితే మీలో ఎవరు డైట్‌లో ఉన్నారు? ఎవరు కేక్ తింటారో ముందు నాకు చెప్పండి అని ధోనీ మాటలు వినిపించాయి. ఆ వీడియో వైరల్‌గా మారడంతో అభిమానులు కామెంట్లతో స్పందించారు. ధోనీ సర్ రోలెక్స్‌లా కనిపిస్తున్నారు. మీ జట్టు ఇలాంటి ట్రోఫీలు ఎన్నో గెలవాలి. మీరు చాలా మంచి వ్యక్తి అంటూ కామెంట్లు గుప్పించారు.

## ఆటగాళ్ల ఫిట్‌నెస్‌పై సందేహాలుంటే ప్రపంచకప్‌కు ఎంపిక చేయొద్దు: కపిల్ దేవ్

**ముంబయి, ఆగస్టు 26:** ఆగస్టు 30 నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్‌కు టీమిండియా జట్టును ఇటీవల ప్రకటించారు. గాయాల కారణంగా కొన్ని నెలల నుంచి ఆటకు దూరంగా ఉన్న కెఎల్‌రాహుల్ శ్రేయస్ అయ్యర్‌లు ఆసియా కప్‌జట్టులో చోటు దక్కించుకున్నారు. అయ్యర్ పూర్తిస్థాయిలో కోలుకున్నప్పటికీ కెఎల్ రాహుల్ ఇంకా మోకాలి నొప్పితో బాధపడుతున్నాడని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పేర్కొన్నాడు. ఆసియా కప్‌లో అతడు మొదటి రెండు మ్యాచ్‌ల్లో ఆడే అవకాశాలు తక్కువేనని చెప్పాడు. ఈ అంశంపై భారత మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ మాట్లాడాడు. ఆసియా కప్‌కు శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహల్ ఎంపిక సరైందే అని, ప్రపంచకప్‌కు ముందు ప్రతి ఆటగాడి ఫిట్‌నెస్‌ను పరీక్షించాలన్నాడు. ప్లేయర్స్ ఫిట్‌నస్‌ను తెలుసుకోవడానికి ఆసియా కప్ సరైన వేదిక అని పేర్కొన్నాడు. ప్రతి ఆటగాడిని టెస్ట్ చేయాలి. మరికొన్ని రోజుల్లో ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఇప్పటికీ మీరు ఆటగాళ్లకు అవకాశం ఇవ్వరా? వారు ప్రపంచకప్‌కు వెళ్లి గాయపడితే జట్టు మొత్తం ఇబ్బంది పడుతుంది. ఆసియా కప్‌లో ఆటగాళ్లకు అవకాశం ఇస్తే కాస్త లయను అందుకుంటారు. దురదృష్టవశాత్తు ప్రపంచకప్ సమయంలో ఆటగాళ్లు మళ్లీ గాయపడితే జట్టులో చోటు దక్కని ఆటగాళ్లకు అన్యాయం జరుగుతుంది. గాయపడి తిరిగి జట్టులోకి వచ్చిన ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి. వారు ఫిట్‌గా ఉంటే ప్రపంచకప్‌లో ఆడొచ్చు. మనదేశంలో ప్రతిభకు కొదువలేదు. గాయపడిన ఆటగాళ్లు ఫిట్‌గా లేకుంటే ప్రపంచకప్ జట్టులో మార్పులు చేసే అవకాశం ఉంటుంది. ప్రపంచకప్ కోసం జట్టును రూపొందించడానికి ఆసియా కప్ రూపంలో అద్భుతమైన అవకాశం దొరికింది. తిరిగి జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు రాణించాలని కోరుకుంటున్నా. వారి ఫిట్‌నెస్‌పై ఏవైనా సందేహాలుంటే పక్కన పెట్టేయండి. ఆసియా కప్‌లో మీరు వారికి అవకాశం ఇవ్వకపోతే అది ఆటగాళ్లకే కాకుండా సెలెక్టర్లకు అన్యాయం చేసినట్లవుతుంది. ప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యమివ్వనుంది. మనం బెస్ట్, ఫిటెస్ట్ టీమ్ ఎంచుకోవాలి అని కపిల్ దేవ్ సూచించారు.

## '3 డీ' ప్లేయర్ ఎక్కడ?

### వరల్డ్‌కప్ జట్టు ప్రకటించిన మాజీ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్‌పై ట్రోలింగ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** భారత్ వేదికగా మరో 40 రోజుల్లో వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం ఆసియా కప్‌పై దృష్టిపెట్టిన టీమిండియా యాజమాన్యం వరల్డ్ కప్ కోసం జట్టును సెప్టెంబర్ 4 లోగా ప్రకటించే అవకాశం ఉంది. కొంతమంది భారత మాజీలు అలోగా తమ అంచనాలతో కూడిన జట్టును ప్రకటిస్తున్నారు. మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ, మాజీ కోచ్ సంజయ్ బంగర్ ఇప్పటికే తమ అంచనా జట్టును వెల్లడించారు. భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ప్రపంచ కప్ కోసం తన జట్టును ప్రకటించారు. అయితే ఎమ్మెస్కే ప్రసాద్‌పై నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. దీనికి కారణం'3 డీ' ప్లేయర్ ట్యాగ్. 2019 ప్రపంచకప్ సమయంలో ఎమ్మెస్కే ప్రసాద్ టీమిండియా చీఫ్ సెలెక్టర్‌గా ఉన్న విషయం తెలిసిందే. అప్పుడు ఆల్‌రౌండర్ విజయ్ శంకర్‌ని ఎమ్మెస్కే ప్రసాద్ 3 డీ ప్లేయర్‌గా అభివర్ణించి ప్రపంచకప్ జట్టులోకి తీసుకున్నారు. అంబటి రాయుడిని మాత్రం సెలెక్టర్లు జట్టుకు ఎంపిక చేయలేదు. దీంతో రాయుడు బహిరంగంగానే సెలెక్టర్లపై విమర్శలు గుప్పించాడు. ప్రస్తుతం ఎమ్మెస్కే ప్రసాద్ 2023 ప్రపంచకప్ కోసం జట్టు ప్రకటించడంతో నెటిజన్లు ఆయన్ని ట్రోల్ చేస్తున్నారు. మీ జట్టులో 3 డీ ప్లేయర్ ఎవరు? మీరు 3 డీ ప్లేయర్ని మరిచిపోయారు. విజయ్ శంకర్ ఎక్కడికి వెళ్లాడు? అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎమ్మెస్కే ప్రసాద్ తన జట్టులో తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు చోటు కల్పించలేదు. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే చాలాకాలంగా వన్డే క్రికెట్‌కు దూరంగా ఉన్న సీనియర్ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్‌ను తన జట్టులోకి తీసుకున్నారు. రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, కెఎల్ రాహుల్, రవీంద్రజడేజా, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్య, రవిచంద్రన్ అశ్విన్, ఇషాన్ కిషన్, కుల్‌దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, మహ్మద్ షమి, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

## వరల్డ్‌కప్ టికెట్లకు పోటెత్తిన ఫ్యాన్స్

### మొదటి రోజే మొరాయించిన యాప్, వెబ్‌సైట్




**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** భారత గడ్డపై 12 ఏళ్ల తరువాత వన్డే వరల్డ్‌కప్ జరుగబోతోంది. ఈ మెగా టోర్నీ కోసం ఫ్యాన్స్ వేయి కళ్లతో ఎదుర చూస్తున్నారు. దీనికి తోడు నిన్నటితో ప్రపంచకప్ టికెట్ల అమ్మకాలు మొదలవడంతో దేశమంతా సందడి నెలకొంది. టికెట్ల కోసం అభిమానులు మొదటిరోజే యాప్, వెబ్‌సైట్‌కు పోటెత్తారు. దాంతో సుమారు 35 నిమిషాల నుంచి 40 నిమిషాల పాటు యాప్, వెబ్‌సైట్ పనిచేయలేదు. మ్యాచ్ టికెట్లు దక్కుతాయో లేదో అనే ఆందోళన చెందారు. అయితే ఆ తర్వాత యధావిధిగా టికెట్ల అమ్మకాలు కొనసాగాయి. ఇప్పుడే ఇలా ఉంటే టీమిండియా మ్యాచ్ టికెట్ల అమ్మకం సమయంలో పరిస్థితి ఎలా ఉంటుందో అని కొందరు వాపోతున్నారు. నిన్నరాత్రి బుక్‌మైషో లో వరల్డ్ కప్ టికెట్లు అందుబాటులో ఉంచారు. దాంతో అభిమానులు వేల సంఖ్యలో టికెట్ల కోసం ప్రయత్నించారు. అమ్మకం ప్రారంభమైన 8 నిమిషాలకే యాప్ క్రాష్ అయింది. వెబ్‌సైట్, యాప్ క్రాష్ అవకుండా ఉండడం కోసం ప్రపంచకప్ టికెట్లను విడతల వారీగా అమ్మాలని ఐసిసి నిర్ణయించింది. అయినా మొదటరోజే ఇవిరెండూ కొన్ని నిమిషాల పాటు పని చేయలేదు. ఇక ఆగస్టు 31న భారత జట్టు మ్యాచ్ టికెట్ల అమ్మకాలు మొదలవనున్నాయి. ఇండియా, పాక్ హై ఓల్టేజ్ మ్యాచ్ టికెట్లు సెప్టెంబర్ 3న అందుబాటులో ఉంటాయి. అప్పుడు ఈ పరిస్థితి తలెత్తకుండా ఐసిసి, బిసిసి ఎలాంటి చర్యలు తీసుకుంటాయో మరి.

## చెల్లి పెళ్లిలో కన్నీరు పెట్టుకున్న స్టార్ క్రికెటర్..



**కొలంబో, ఆగస్టు 26:** చిన్నప్పటి నుంచి మనకళ్లముందే ఉన్న అక్కగాని, చెల్లిగాని పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళుతుంటే సోదరులు తీవ్ర భావోద్వేగానికి గురవుతారు. కన్నీరు పెట్టుకుంటూ మా సోదరిని కష్టపెట్టకుండా బాగా చూసుకోవాలని బావగారిని కోరతారు. సెలబ్రెటీల ఇళ్లలో ఇలా జరగడం చాలా అరుదు. కానీ, శ్రీలంక ఆల్‌రౌండర్, స్టార్ క్రికెటర్ వానిందు హసరంగ తన చెల్లి పెళ్లి అప్పగింతల సమయంలో చాలా ఎమోషనల్ అయ్యాడు.
చెల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్నాడు. హసరంగ చెల్లి కూడా భోరున విలపించింది. చెల్లిని జాగ్రత్తగా చూసుకోమని చెబుతూ హసరంగ తన బావపై పడి ఏడ్చాడు. ఇందుకు సంబంధించిన వీడియోప్రస్తుతం వైరల్‌గా మారింది. ఐపిఎల్‌లో హసరంగ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిథ్య వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 30 నుంచి శ్రీలంక, పాకిస్థాన్ వేదికగా జరిగే ఆసియా కప్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం అతడు తొడ కండరాల నొప్పితో బాధపడుతున్నాడు. దీంతో గ్రూప్ దశ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని శ్రీలంక జట్టు యాజమాన్యం భావిస్తోంది. ఒకవేళ హసరంగ కోలుకోకపోతే శ్రీలంకకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లే.

## ఉప్పుడు బియ్యం ఎగుమతిపై సుంకం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** దేశంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు పంటల ఉత్పత్తిపై తీవ్రంగా ప్రతికూలతలను చూపించింది. ఉప్పుడు బియ్యం ఎగు మతులపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయంగా వీటి ధరలను అదుపులో ఉంచడంతో పాటు, నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచడం కోసం ఎగుమతులపై 20శాతం సుంకం విధించింది. ఈ మేరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా ఓ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో గతంలో నాన్ బాస్మతీ బియ్యం ఎగుమ తులను పూర్తిగా నిషేధించిన భారత్, తాజాగా ఉప్పుడు బియ్యంపై తక్షణం అమల్లోకి వచ్చేలా 20శాతం సుంకాన్ని విధించింది. ప్రపంచంలోని అతిపెద్ద ఎగు మతిదారు భారత్ సరుకుల లభ్యతను మరింత తగ్గించగలదు. ఈ నిర్ణయం ఇప్పటికే 12యేళ్ల గరిష్టాల వద్ద ట్రేడవు తున్నా ప్రపంచ బియ్యం ధరలు మరింత పెరగడానికి కారణం అవుతోంది. యేడాది నూకలు (విరిగిన బియ్యం) బియ్యం ఎగుమతులపై నిషేధం విధించిన తర్వాత, గత నెలలో ప్రజలు విస్తృతంగా వినియోగించబడే బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతిపై నిషేధం విధించి భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా కొనుగోలుదారులను ఆశ్చర్యపరిచింది. దీంతో అనేక మంది తెల్ల బియ్యానికి బదులుగా ఉప్పుడు బియ్యం కొనుగోళ్లను పెంచారు. ఈ కారణంగా వాటి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయని గ్లోబల్ ట్రేడ్ హౌస్‌తో ముంబైకి చెందిన ఒక డీలర్ తెలిపారు. 'ఈ సుంకంతో థాయ్‌లాండ్, పాకిస్థాన్‌ల నుంచి వచ్చే సామగ్రితో పోలిస్తే, భారతీయ ఉప్పుడు బియ్యం ఖరీదైనదిగా మారిపోయింది. కొనుగోలుదారులకు ఇప్పుడు ఎటు వంటి ఎంపిక లేకుండా పోయింది' అని చెప్పారు. భారతదేశం 2022లో 7.4మిలియన్ టన్నుల బాయిల్డ్‌బియ్యాన్ని ఎగుమతిచేసింది. జులైలో ఐక్య రాజ్యసమితి ఆహార సంస్థ బియ్యం ధర సూచిక దాదాపు 12యేళ్ల అత్య ధిక స్థాయికి పెరిగింది. ఎందుకంటే ఎగుమ తులపై భారతదేశం ఆంక్షలు విధించిన తర్వాత కీలక ఎగుమతి దేశాల్లో ధరలు బలమైన డిమాండ్ కారణంగా అమాంతం పెరిగి పోయాయి. ఇలా భారత్‌దేశీయ అవసరాల కోసం అనేక రకాల ఉత్పత్తులపై సుంకాలను ఇటీవలికాలంలో పెంచు తోంది. దేశీయ రిటైల్ మార్కెట్లో యేడాది వ్యవధిలో బియ్యం ధరలు 11.5శాతంమేర పెరిగాయి. ఈ యేడాది ఏప్రిల్-జూన్ మధ్య 15.54 లక్షల టన్నుల బాస్మతీయే తర బియ్యం మన దేశం నుంచి ఎగుమతి అయింది.



అంతకుముందు యేడాది ఇదే కాలంలో ఈ ఎగుమతులు 11.55 లక్షల టన్నులుగా ఉన్నాయి. ఎగుమతులు విపరీతంగా పెరడం, దాని కారణంగా నిల్వలు తగ్గి దేశీయంగా ధరలు పెరగడంతో ఈ బియ్యం రకాలపై కేంద్రం నిషేధం విధిం చింది.

## వాణిజ్యం

## కొత్త టెక్నాలజీతో ఐటి శాఖ వెబ్‌సైట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** ఆదాయపు పన్ను శాఖ తన ప్రధాన పోర్టల్‌ను పునరుద్ధరించింది. యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్, అధునాతన ఫీచర్లలో దీన్ని తీసుకొచ్చింది. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) చైర్మన్ నితిన్ గుప్తా దీన్ని శనివారం ప్రారంభించారు. పన్ను చెల్లింపు దారులకు మెరుగైన అనుభవాన్ని అందించడంతో పాటు, కొత్త టెక్నాలజీతో ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్ (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యుడాట్‌ఇన్ కంటాక్స్ ఇండియాడాట్‌జిఒవి డాట్‌ఇన్)ను పునరుద్ధరించినట్లు సిబిడిటి ఓ ప్రకటనలో పేర్కొంది. పునరుద్ధరించిన వెబ్‌సైట్ మొబైల్ రెస్పాన్సివ్‌గా ఉంటుంది. కంటెంట్ కోసం మెగా మెనూను అందించారు. ఆదాయపు పన్నుకు సంబంధించి వేర్వేరు చట్టాలు, సెక్షన్లు, నియమాలు, పన్నుఒప్పందాలు వంటివి సులువైన నావిగేషన్ ద్వారా యూజర్లు పొందొచ్చు. రివర్స్ కౌంట్‌డౌన్‌తో కూడిన ముఖ్య మైన తేదీల అలర్ట్‌లు, టూల్‌టిప్స్, ఆదాయపు పన్ను శాఖకు చెందిన అనుబంధ పోర్టళ్ల లింక్స్ అందుబాటులో ఉంటాయి.




## అంబానీ కంపెనీతో 'మోతీలాల్' డీల్

**ముంబై, ఆగస్టు 26:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ కంపెనీలో పెట్టుబడి పెట్టాలని చాలా మంది ఇన్వెస్టర్లు ఆలోచిస్తుంటారు. ఈ క్రమంలో ఇటీవల డీమెర్జ్ అయి ప్రత్యేకంగా ఏర్పడిన జియో ఫైనాన్షియల్‌పై అందరి దృష్టి ప్రస్తుతం ఉంది. ఈ క్రమంలో వరుస నష్టాల తర్వాత ట్రేడింగ్ మొదలు పెట్టిన జియో ఫైనాన్షియల్ లిమిటెడ్ కంపెనీల షేర్ల కోసం కేవలం రిటైల్ ఇన్వెస్టర్లు మాత్రమే కాకుండా మ్యూచువల్ ఫండ్ కంపెనీలు కూడా ఎగబడుతున్నాయని వెల్లడయింది. తాజాగా దేశీయ మ్యూచువల్ ఫండ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ అంబానీకి చెందిన కొత్త కంపెనీలో 3.72 కోట్ల షేర్లను కొనుగోలు చేసింది. ఈ డీల్ ప్రకారం ఒక్కో షేరుకు రూ.202.80 వద్ద ఉంది. ఇందుకోసం రూ.754.41 కోట్లను వెచ్చించింది. ఇంత భారీ డీల్ జరిగిన తర్వాత ఇంట్రాడేలో జియో ఫైనాన్షియల్ స్టాక్ తిరిగి పుంజుకుంది. నష్టాల నుంచి తేరుకుని దాదాపు 3.82 శాతం పెరిగి చివరికి ఎన్‌ఎస్ఇలో ఈ స్టాక్ రూ.221.60 వద్ద ముగించింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఆగస్టు 21న స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ చేయబడింది. అయితే




ఆర్థిక సేవల సంస్థ మార్కెట్ కేపిటలైజేషన్ బిఎస్ఇలో 1.5 లక్షల కోట్ల రూపాయలకు చేరువైంది. సెన్సెక్స్, ఇతర బిఎస్ఇ సూచీల నుంచి జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ తొలగింపు మరో మూడు రోజుల పాటు వాయిదా పడింది. దీంతో తొలగింపు సెప్టెంబరు 1న జరగనుందని తెలుస్తోంది. దీనికి ముందు జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు నిఫ్టీ 50, సెన్సెక్స్‌నుంచి ఆగస్టు 24న తొలగించబడతాయని ముందుగా నిర్ణయించబడింది. స్టాక్ దిగువ సర్క్యూట్‌ను తాకడం వల్ల అది తొలుత ఆగస్టు 29కి వాయిదా వేయబడింది.

## ఉద్యోగులకు రూ.340 కోట్లు బోనస్..


**ముంబై, ఆగస్టు 26:** టాటా గ్రూప్‌కు చెందిన టైటాన్ ఇటీవల క్యారట్‌లేన్ అనే జ్యుయెల్లరీ స్టార్టప్‌లో మొత్తం వాటాలను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. దీని తర్వాత స్టార్టప్ కంపెనీ సంచలన నిర్ణయం తీసుకుంది. తన దగ్గర పనిచేస్తున్న స్టార్టప్ ఉద్యోగులకు స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ రూపంలో రూ.340 కోట్ల నుంచి రూ.380 కోట్ల వరకు అందుకోవచ్చని అంచనాలు చెబుతున్నాయి. ప్రస్తుతం క్యారెట్‌లేన్ కంపెనీ దాదాపు 15వేల మంది ఉద్యోగులను కలిగి ఉంది. తయారీ, రిటైల్ విభాగాలలో ఎక్కువ మంది పని చేస్తున్నారు. వీరు షేర్లకు బదులుగా బోనస్‌లు, ప్రమోషన్‌లను అందుకుంటారు. అందువల్ల కార్పొరేట్ బృందంలో ఉన్న దాదాపు 400 మంది ఉద్యోగులు ఉండగా, వీరిలో 75 మంది స్టార్టప్‌లో వాటాలు కలిగి ఉన్నారు.



ప్రస్తుతం వాటి విలువ రూ.340-380 కోట్ల మధ్య లేదా కంపెనీలో దాదాపు 1.72 శాతం. క్యారట్‌లేన్ ఉద్యోగుల వాటాలను టాటాలకు చెందిన టైటాన్ కొనుగోలు చేస్తుందని తెలుస్తోంది. ఇప్పటికే కంపెనీలో టైటాన్ తన వాటాలను పెంచుకుంటోంది. దీంతో ప్రస్తుతం క్యారట్ లేన్‌లో 71.09శాతం వాటాను కలిగి ఉంది. మిగిలిన 27.18 శాతం వాటాను కంపెనీ వ్యవస్థాపకుడు, సిఇఒ మిథున్ సంశెట్టి, ఆయన కుటుంబం నుంచి కొనుగోలుకు రూ.4,621 కోట్లను చెల్లించేందుకు సిద్ధంగా ఉంది. నియంత్రణ సంస్థల ఆమోదం పొందిన తర్వాత అక్టోబరు 31, 2023 నాటికి కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని భావిస్తున్నారు. ఈఎస్ఒపి కాంపోనెంట్ కూడా అక్టోబర్ చివరి నాటికి అదే సమ యంలో కొనుగోలు చేయబడుతుందని తెలుస్తోంది. టాటా గ్రూప్ సంస్థ టైటాన్ కో లిమిటెడ్ మొదట జులై 14, 2023న క్యారట్‌లేన్‌లో 62 శాతం వాటాను రూ.357.24 కోట్లకు కొనుగోలు చేసింది. ఆన్‌లైన్ జ్యుయెల్లరీ మార్కెట్ క్యారట్‌లేన్ ఒక ప్రసిద్ధ బ్రాండ్ కావడంతో టాటా గ్రూప్ దీనిని కొనుగోలు చేస్తోంది. ఇది విభిన్నమైన ఖాతాదారులకు సేవలందిస్తూ, డిజైన్, తయారీ, సాంకేతికత, ఇ-కామర్స్‌లో బలమైన అంతర్గత సామర్థ్యాలను కలిగి ఉంది.

## ఎన్‌బిఎఫ్‌సిలతో బంధన్ బ్యాంకు జత!

**ముంబై, ఆగస్టు 26:** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలను ఒక చోటికి చేర్చడానికి ఇటీవల రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టింది. కాగా బంధన్ బ్యాంకు కూడా ఎన్‌బిఎఫ్‌సిలతో జత కట్టడానికి సిద్ధమైంది. కొత్త వ్యాపారంలోకి ప్రవేశించను న్నట్లు బ్యాంకు ప్రకటించింది. కొత్తగా కో-లెండింగ్ బిజినెస్‌లోకి దిగుతున్నట్లు బంధన్ బ్యాంకు ఎండి అండ్ సిఇఒ చంద్రశేఖర్ ఘోష్ తెలిపారు. మొత్తం 2 ఎన్‌బిఎఫ్‌సిలతో కలవను న్నట్లు ప్రకటించారు. బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం సంద ర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో ఈ మేరకు వెల్లడించారు.




తద్వారా రుణాలిచ్చే అన్ని విభాగాలనూ ఈ వ్యాపారం కవర్ చేస్తుందని చెప్పారు. 'మేమే కొన్ని ఎన్‌బిఎఫ్‌సిలను ఎంచుకున్నాము. త్వరలో వాటితో టై అప్ అవుతాము' అని ఘోష్ ప్రకటించారు. 8యేళ్ల క్రితం ప్రారంభమైన బ్యాంకు, ప్రస్తుతం 35 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తం 6వేల 100 శాఖలతో సేవలందిస్తోందన్నారు. తాజాగా లేహ్‌లో ఓ బ్రాంచ్ లాంచ్ చేయగా, వచ్చే నెలలో కార్గిల్‌లో మరో శాఖను ప్రారంభిస్తామని తెలిపారు. బ్యాంకుకు 3 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారని, వ్యాపార సామర్థ్యం 2 లక్షల కోట్లకు పైమాటేనని వెల్లడించారు. మొత్తం బ్యాంకు లావాదేవీల్లో 94శాతం డిజిటల్ మోడల్‌లో జరుగుతున్నట్లు పేర్కొన్నారు. భౌగోళికంగా, పోర్ట్‌ఫోలియో వారీగా వైవిధ్యభరితంగా బిజినెస్ కొనసాగిస్తున్నామన్నారు.

## సెప్టెంబరులో బ్యాంకు హాలీడేస్ ఇవే..

**ముంబై, ఆగస్టు 26:** ప్రతి నెలా బ్యాంకులు రిజర్వ్ బ్యాంకు అందించే సెలవుల జాబితా ప్రకారం సెలవులు ఉంటాయి. తాజాగా బ్యాంకులు తమ సెప్టెంబరు సెలవుల జాబితాను విడుదల చేశాయి. ఇవి దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, సహకార బ్యాంకులకు అమలవుతాయి. అయితే రాష్ట్రం ప్రాంతానికి అనుగుణంగా వీటిలో మార్పులు ఉంటాయి. రాబోయే నెలలో ఈ లెక్కన బ్యాంకులు దేశవ్యాప్తంగా 16 రోజుల పాటు సెలవులో ఉండనున్నాయి. సెప్టెంబరు 3, 2023 ఆదివారం కారణంగా బ్యాంకులు మూసివేయబడతాయి. సెప్టెంబరు 6, శ్రీ కృష్ణ జన్మాష్టమికి భువనేశ్వర్, చెన్నై, హైదరాబాద్, పాట్నాలోని బ్యాకులు మూసివేయబడతాయి. సెప్టెంబర్ 7న శ్రీ కృష్ణ జన్మాష్టమి కారణంగా అహ్మదాబాద్, చండీగఢ్, డెహ్రాడూన్, గాంగ్‌టక్, తెలంగాణ, జైపూర్, జమ్ము, కాన్పూర్, లక్నో, రాయ్ పూర్, రాంచీ, షిల్లాంగ్, సిమ్లా, శ్రీనగర్ వంటి నగరాల్లో బ్యాంకులు మూసి వేయబడతాయి. సెప్టెంబరు 9 రెండవ శనివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. సెప్టెంబరు 10 ఆదివారం అన్ని బ్యాంకులకు సెలవు. సెప్టెంబరు 17 ఆదివారం దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. సెప్టెంబరు 18 వినాయక చతుర్థికి బెంగళూరు, తెలంగాణలో బ్యాంకులు మూసివేయ బడతాయి. సెప్టెంబరు 19గణేష్ చతుర్థి ఫలితంగా అహ్మదాబాద్, బేలాపూర్, భువనేశ్వర్, ముంబై, నాగ్‌పూర్, పనాజీలలో బ్యాంకులు మూసివేయ బడతాయి.




సెప్టెంబరు 20, 2023 గణేష్ చతుర్థి నుఖాయ్ కారణంగా కొచ్చి, భువనేశ్వర్ బ్యాంకు మూసివేసి ఉంటాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14